

# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

### నర్సాపురం, పాలకొల్లులో నేడు

చంద్రబాబు ప్రజాగళం సభలు నేడు నర్సాపురం, పాలకొల్లు సెగ్మెంట్లలో జరగనున్నాయి. మధ్యాహ్నం 3 నుంచి నర్సాపురంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద, సాయంత్రం 6 నుంచి పాలకొల్లులోని గాంధీవిగ్రహం సెంటర్‌లో జరిగే సభలలో చంద్రబాబు పాల్గొంటారు. రాత్రికి పాలకొల్లులో బస చేస్తారు.



# చంపింది జగనే!

- 32మంది వృద్ధుల మరణాలు ప్రభుత్వ హత్యలే
- పథకం ప్రకారమే జరిగిన కుట్ర
- జగన్‌వి దుర్మార్గ శవరాజకీయాలు
- అతనిపై కేసులుపెట్టి లోపల వేయాలి
- పేదల పక్షాన ప్రశ్నించే హక్కు నాది
- పాలకుడిగా జగన్ సమాధానం చెప్పాలి
- తెదేపా అధినేత చంద్రబాబు సంచలన వ్యాఖ్యలు
- పింఛన్ల సక్రమ పంపిణీ బాధ్యత సర్కారుదే
- చాతకాకుంటే తప్పుకోమన్న బాబు

2

## సోషల్ మీడియాలో వైసీపీ తప్పుడు పోస్టులు

- సీతఊటకు వర్ల రామయ్య ఫిర్యాదు

8

## రాజకీయ లబ్ధికోసం అవ్వాతాతలను రోడ్డుకీడ్చిన జగన్

- దేవినేని

8

## వైసీపీ అరాచకాలు ఇక సాగనివ్వొద్దు

- వాళ్ల తప్పులను చంద్రబాబుపై నెట్టేస్తున్నారు
- కార్యకర్తలు బలంగా పోరాడాలి
- పసుపు జెండా ఎగరేద్దాం
- కార్యకర్తలకు భువనమ్మ పిలుపు

5



విద్యార్థుల సంఖ్య తగ్గితే

## విద్యాకానుక ఖర్చు ఎందుకు పెరిగింది?

- నీలాయపాలెం

9

## పండుటాకుల పింఛన్లపైనా జగన్‌రెడ్డి శవ రాజకీయాలు

- మాణిక్యరావు

9

### చంద్రబాబు దెబ్బకు

# జగన్ పెన్షన్ల కుట్ర భగ్నం

- పెన్షన్ల పంపిణీని వీలైనంత పొడిగించాలని కుట్ర
- ఒత్తిడితో పంపిణీ వేగం పెంచిన ప్రభుత్వం
- రెండురోజుల్లో 88 శాతం పంపిణీ చేశామన్న ప్రభుత్వం
- జగన్ కుట్ర వెనుక వాస్తవాలను ప్రజలకు తెలియజేసిన చంద్రబాబు
- గతి లేక రూటు మార్చుకున్న ముఖ్యమంత్రి
- తన కుట్రలకు తానే బలైన జగన్‌రెడ్డి

అమరావతి, చైతన్యరథం: పెన్షన్ల పంపిణీలో రాజకీయలబ్ధి పొందాలని ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి చేసిన కుట్ర బూమరాంగ్ అయి తిరిగి అతని మెడకే చుట్టుకుంది. ఈసీ ఆదేశాల కారణంగా పెన్షన్ల పంపిణీ నుండి వాలంటీర్లను దూరంగా పెట్టారు. అయితే ఈ పరిస్థితిని తనకు అనుకూలంగా మలచుకొని పెన్షన్ల పంపిణీని అలస్యం చేసి ఆ నిందను టీడీపీపైన, ఆ పార్టీ అధినేత చంద్రబాబుపైన నెట్టేయాలని జగన్‌రెడ్డి కుట్ర చేశారు. పెన్షన్ల పంపిణీకి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని ఈసీ ఆదేశాలివ్వగా...అందుబాటులో ఉన్న రెవిన్యూ,సచివాలయ సిబ్బందితో రెండు రోజుల్లోనే ఇంటింటికి వెళ్లి పెన్షన్ ఇచ్చే అవకాశమున్నప్పటికీ సెర్ప్ మాత్రం సచివాలయాల వద్దే పెన్షన్ల పంపిణీ చేస్తామని ఆదేశాలిచ్చింది. ఈలోపు టీడీపీ అధినేత చంద్రబాబుపై వైసీపీ దుష్ప్రచారం ప్రారంభించింది.

- మిగతా 4లో...



చైతన్యరథం



# చంపింది జగనే!

- 32మంది వృద్ధుల మరణాలు ప్రభుత్వ హత్యలే
- పథకం ప్రకారమే జరిగిన కుట్ర
- జగన్‌వి దుర్మార్గ శవరాజకీయాలు
- అతనిపై కేసులుపెట్టి లోపల వేయాలి
- పేదల పక్షాన ప్రశ్నించే హక్కు నాది
- పాలకుడిగా జగన్ సమాధానం చెప్పాలి
- తెదేపా అధినేత చంద్రబాబు సంచలన వ్యాఖ్యలు
- పింఛన్ల సక్రమ పంపిణీ బాధ్యత సర్కారుదే
- చాతకాకుంటే తప్పుకోమన్న బాబు

గోపాలపురం, కొవ్వూరు (చైతన్య రథం): రాష్ట్రంలో పెన్షన్ పంపిణీ రాద్ధాంతంలో చోటుచేసుకున్న వృద్ధుల మరణాలన్నీ జగన్ చేసిన హత్యలుగా పరిగణించాలని, వృద్ధులను చంపింది జగనేనని తెలుగుదేశం జాతీయాధ్యక్షుడు చంద్రబాబు సంచలన వ్యాఖ్యలు చేశారు. 32మంది పెన్షన్‌దారులు చనిపోయినట్టు అధికార పక్షమే చెప్తోందని, అవన్నీ ప్రభుత్వ హత్యలేనన్నారు. 3వ తేదీన పెన్షన్ ఇస్తామంటూ గతనెల 28నే ప్రకటించడాన్ని చూస్తుంటే, వృద్ధులను చంపడానికి ముందుగానే పథకం వేసినట్టు అర్థమవుతుందని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికల తరుణంలో శవరాజకీయాలకు తెరలేపిన జగన్‌పై పోలీసులు కేసు నమోదు చేసి అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. పింఛను పంపిణీపై రాష్ట్రంలో చోటుచేసుకున్న పరిణామాల్ని ఉద్దేశించి మాట్లాడుతూ -'జగన్‌కు బుద్ధీ జ్ఞానం లేదు. ప్రభుత్వం జగన్‌దే. ముఖ్యమంత్రి జగనే. ఎలాంటి అవకతవకలు, అవాంతరాలు తలెత్తకుండా పెన్షన్లు పంచొచ్చు. 1.3లక్షల సచివాలయ ఉద్యోగులున్నారు. అయినా పింఛన్లు అందించలేకపోయారని, ముఖ్యమంత్రి తన అసమర్థతో వృద్ధుల ఉసురు తీశాడని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజాగళం ఎన్నికల ప్రచార సభల్లో భాగంగా గురువారం కొవ్వూరు, గోపాలపురం నియోజకవర్గాల్లో పెద్దఎత్తున నిర్వహించిన సభల్లో చంద్రబాబు మాట్లాడారు. 'రాష్ట్రంలో సమస్య తలెత్తినపుడు పేదల తరఫున ప్రశ్నించే హక్కు నాది. తప్పు చేస్తే ప్రజాసహకారంతో భూస్థాపితం చేస్తా' అంటూ ముఖ్యమంత్రి జగన్‌రెడ్డిపై విరుచుకుపడ్డారు. 'ఈ రోజు పెన్షన్లు పంపిణీ చేయకపోతే, ఈనెల నుంచే రూ.4000 ఇస్తానని చెప్పా. దీంతో జగన్ వెన్నులో వణుకు మొదలైంది. పింఛను పంపిణీ మొదలుపెట్టాడు. 86 శాతం డిస్ట్రిబ్యూషన్ పూర్తి చేశారు. ఈ బుద్ధి రెండు రోజుల ముందు ఏమైంది? అని చంద్రబాబు ప్రశ్నించారు. వైసీపీ డిఎన్‌ఏలోనే శవరాజకీయం ఉందని, జగన్ రెడ్డికి అదే అలవాటుగా మారిందని విమర్శించారు. మనుషుల ప్రాణాలు తీసి.. ఎదుటివారిపైకి నెట్టి.. సానుభూతితో ఓటడిగే దుర్మార్గుడు జగన్ అని దుయ్యబట్టారు. తెలుగుదేశం డిఎన్‌ఏలో సేవా రాజకీయం ఉందని అంటూ, శవరాజకీయాలకు, సేవా రాజకీయాలకు ఉన్న తేడాను ప్రజలు గుర్తించాలని విజ్ఞప్తి చేశారు. జగన్‌రెడ్డి చేసినదంతా చేసేసి నంగనాచిలా మాట్లాడుతున్నాడన్నారు. ఆయన ఒక్కో మీటింగ్‌కు 1500 బస్సులు పెడుతున్నారు. మద్యం పోసి ప్రజలను మీటింగులకు తరలిస్తున్నారు. పేదలకు పింఛన్ ఇవ్వమని బెదరిస్తున్నారు. పెన్షన్ ఏమన్నా వీళ్ల తాత సొత్తా. న్యాయానికి న్యాయం, ధర్మానికి ధర్మం, దెబ్బకు దెబ్బ తీయడానికి సిద్ధంగా ఉన్నాం. ధర్మాన్ని కాపాడితే ఆ ధర్మం మనల్ని కాపాడుతుంది అని చంద్రబాబు వ్యాఖ్యానించారు.

జగన్ అనుసరిస్తున్న శవరాజకీయాలను ప్రజలు ఆమోదించరని అంటూనే, అలాంటి నీచ రాజకీయాలకు దిగజారవద్దని హితవు పలికారు. రాష్ట్రాన్ని వల్లకాడు చేయడం ఎంతమాత్రం మంచి పద్ధతి కాదని హెచ్చరించారు. 'నేనే ముఖ్యమంత్రిని అయివుంటే మొదటిరోజే పింఛనుదారులు అందరికీ ఇంటి వద్దనే పింఛన్లు అందేలా చేసేవాడిని. అది నా సమర్థత' అని చంద్రబాబు స్పష్టంచేశారు. నిజానికి పింఛన్లు చెల్లించేందుకు ప్రభుత్వం దగ్గర డబ్బులు లేవని, అందువల్లే అపసవ్యమార్గాలను అనుసరిస్తోందని వ్యాఖ్యానించారు. వాలంటీర్ల వ్యవస్థను ప్రస్తావిస్తూ -'ప్రజా సేవకులుగా వాలంటీర్లు ఉన్నంత వరకూ ఇబ్బంది లేదు. పేదలు కట్టే పన్నులతో ప్రభుత్వ ధనంగా జీతాలు తీసుకుంటున్నారు. ప్రజలకు మంచి చేస్తే ఎవరూ ఏమీ అనరు. వైసీపీకి ఊడిగం చేస్తే సహించేది లేదని చాలాసార్లు చెప్పాను. ఎన్నికల సంఘం సైతం ఎన్నికల విధులకు వాళ్లను దూరం పెట్టింది. అందులో తప్పేమీ లేదు' అని వ్యాఖ్యానించారు. గతంలో 2 వందలున్న పింఛన్‌ను 2 వేలు చేశానని గుర్తు చేశారు. ఇంటికి పెద్ద కొడుకులా ఉంటానని ఆరోజే చెప్పాను. 2వేలు ఇస్తానని చెప్పి అమలు చేసిన వ్యక్తిని నేను. అన్నా క్యాంటీన్‌కు వెళ్లి మూడు పూటలా భోజనం చేసేవారు. మందులు కూడా ఫ్రీగా ఇచ్చేవాడిని. ఖర్చు లుపోను, మిగిలిన వెయ్యి రూపాయలు మనవళ్లకు, మనవరాళ్లకు ఆనందంగా ఖర్చుపెడితేవారు గారాబంగా చూసుకునేవారు. అలాంటి హక్కు నేనే కల్పించానని చంద్రబాబు చెప్పారు.

హెలికాప్టర్ ప్రమాదంలో తండ్రి చనిపోతే -రిలయన్స్‌పై నేరం మోపిన జగన్, అధికారంలోకి రాగానే ఆదే రిలయన్స్‌వారికి రాజ్యసభ సీటిచ్చి శవరాజకీయం చేశాడన్నారు. 2014లో తండ్రిలేని బిడ్డనని చెప్పుకుని ఓటడిగాడని, 2019లోనూ మళ్లీ శవరాజకీయానికి తెరలేపాడున్నారు. కోడికత్తి డ్రామా, బాబాయి బాత్రూం మర్డర్, ఆ నెపాన్ని నాపైకి నెట్టడం శవరాజకీయంలో భాగమేనన్నారు. 'బాబాయిని ఎవరు చంపారో, జగన్‌రెడ్డీ ఇప్పటికైనా సమాధానం చెప్పు. నీ చెల్లెలు సమాధానం అడుగుతుంది' అని అంటూ, ఇలాంటి శవ రాజకీయాలు చేసే వారు మనకు అవసరమా? అని చంద్రబాబు ప్రజలకు అడిగారు. అరాచకాలకు పాల్పడే నువ్వు పార్టీ గుర్తుగా గొడ్డలి పెట్టుకోమంటూ ఎద్దేవాచేశారు. ఫ్యాన్‌ని ముక్క లు చేసేందుకు ప్రజలు సిద్ధమయ్యారన్నారు. జగన్‌రెడ్డి పాలనలో రైతులు, మహిళలు, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలు ఏ వర్గమూ సంతోషంగా లేదని, ఏ వర్గానికీ ఎలాంటి ప్రయోజనం ఒనగూరలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్‌రెడ్డి లాంటి అరాచకాన్ని అంగీకరిస్తామా? అని నిలదీశారు.

## నాది విజన్.. జగన్‌ది పాయిజన్

విజన్ ఉండే వ్యక్తిని నేనైతే జగన్‌ది పాయిజన్. దూరదృష్టి ఉండే పార్టీ టీడీపీ. జగన్ మొత్తం దోచేసుకుని ప్రజల పట్ల విషం చిమ్మేపార్టీ అని దయ్యబట్టారు. పశుపతి అని తనను జగన్ కామెంట్ చేశాడని, శివుడు ఏవిధంగా విషాన్ని కంఠంలో పెట్టుకొని అమృతం కోసం పోయినట్లు నేను మంచి కోసం ముందుకు వెళు తున్నానని చంద్రబాబు అన్నారు. జగన్ ఏసీ బస్సుల్లో తిరుగుతుంటే, తాను రోడ్లపై తిరుగుతున్నానని, అతను జనాల్ని తోలుతుంటే, తాను స్వచ్ఛందంగా వచ్చే జనాలతో మాట్లాడుతున్నానని అన్నారు. జగన్ నీ నాటకాలిక సాగవు. తల్లికి వందనంలో మోసం చేశావు. కోతల రాయుడివి నువ్వు అని విమర్శించారు. ఒక బిడ్డ ఉంటే రూ.15వేలు, ఇద్దరుంటే 30వేలు, ముగ్గురుంటే 45 వేలు, నలుగురు పిల్లలుంటే 60 వేలు ఇచ్చే బాధ్యత తనదని, తాను పేదల మనిషినని అంటూ, జగన్‌రెడ్డి దేశంలోనే అత్యంత ధనవంతుడైన సీఎం, పెత్తందారు అన్నారు.

## జగన్.. పేదల మనిషా?

43 వేల కోట్లు దిగమింగి, సీబీఐ, ఈడీ ఛార్జిషీట్లు ఎదుర్కొంటున్న జగన్‌రెడ్డి పేదల మనిషా అని నిలదీశారు. నిజానికి ఇది పాత లెక్కని, ఈ ఐదేళ్లలో ఎన్ని లక్షల కోట్లు వెనకేశాడో అర్థంకాని పరిస్థితి అన్నారు. పేదలకు కడుపు నింపడం కోసం అన్న క్యాంటీన్ పెట్టిన మనిషి పెత్తందారుడా? రద్దుచేసి కడుపు కొట్టినోడు పెత్తందారుడా? పేద పిల్లలకు విదేశీ విద్యతో పేదలకు ప్రపంచ దేశాల్లో చదివించిన వారు పెత్తందారుడా? రద్దు చేసిన వారు పెత్తందారుడా? ఈయన కుమార్తెలు లండన్, అమెరికాలో చదువుకుంటారు. పేదల పిల్లలు మాత్రం విదేశాల్లో చదవకూడదా? తెలివైన వారిని ఎంతవరకైనా చదివించి, ఉన్నత ఉద్యోగాలు కల్పించే బాధ్యత నాది అని చంద్రబాబు హామీ ఇచ్చారు. అసమర్థ పాలనతో రాష్ట్రాన్ని విధ్వంసానికి గురి చేసి, అప్పులు మిగిల్చిన జగన్‌ను క్షమించేది లేదన్నారు. మాటలతో సంపద రాదు. అభివృద్ధి చేస్తేనే సంపద సృష్టి జరుగుతుందని చంద్రబాబు అన్నారు. 'రోడ్లు వేయడం, పరిశ్రమలు తీసుకురావడం, కాలేజీలు రావడంతో భూముల విలువ పెరుగుతుంది. తలసరి ఆదాయం పెరుగుతుంది. కొనుగోలు శక్తి పెరుగుతుంది. అంతేగానీ, అప్పులు చేసి సంక్షేమం చేయడం అభివృద్ధి కాదు. కాళ్లు కడుక్కోవడానికి కూడా నీళ్లు లేని పరిస్థితులు రాష్ట్రంలోని చాలా ప్రాంతాల్లో నెలకొంది. హామీ ఇస్తున్నా. సంపద సృష్టిస్తా. దాన్ని ప్రజలకు పంపిణీ చేస్తా. నాకు విజన్ ఉంది. నిర్దిష్టమైన ప్రణాళిక రూపొందించాను' అని చంద్రబాబు ధీమాగా ప్రకటించారు.

## రాష్ట్రానికి బెస్ట్ డ్రైవర్‌ను

రాష్ట్రాభివృద్ధికి తాను బెస్ట్ డ్రైవర్‌నని చంద్రబాబు అభివర్ణించుకున్నారు. పెరిగిన ధరలు తగ్గిస్తానని, ఆడబిడ్డలకు మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇంటికి పంపిస్తానని హామీ ఇచ్చారు. ఆడబిడ్డలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తానని, ఆడబిడ్డలు బస్సులు ఎక్కి సూపర్ సిక్స్ చంద్రన్న ఇచ్చిన వరం అని గట్టిగా చెప్పండి. మీరెవ్వరూ అడ్డుపడలేరని గట్టిగా చెప్పండి అని చంద్రబాబు ఉత్సాహంగా ప్రకటించారు.





# జగన్ చేసిన పాపం..
# పోలవరం విధ్వంసం

- ప్రాజెక్టును చూస్తుంటే బాధేస్తోంది..
- ఎప్పటికి పూర్తవుతుందో తెలీని పరిస్థితి
- బహుళార్థక ప్రాజెక్టుతోనే ప్రగతి పరుగు
- సర్వనాశనం చేసిన జగన్‌ను క్షమించొద్దు
- దళితులపై దాష్టీకాలను ఉపేక్షించలేం..
- దళిత యువతే తరిమి తరిమి కొట్టాలి
- పథకాలు రద్దుచేసిన వ్యక్తి పేదల మనిషా
- కూటమి గెలుపుతోనే రాష్ట్రానికి బాగు
- గోపాలపురం ప్రజాగళంలో చంద్రబాబు ఉవాచ



గోపాలపురం (చైతన్యరథం): ఆంధ్ర రాష్ట్ర జీవనాడి పోలవరాన్ని తుత్తునియలు చేసింది జగన్‌రెడ్డేనని తెలుగుదేశం జాతీయాధ్యక్షుడు చంద్రబాబు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలుగుదేశం హయాంలో అష్టకష్టాలుపడి బహుళార్థక ప్రాజెక్టును ఒక రూపానికి తెస్తే, అసమర్థ ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి దాన్ని విధ్వంసానికి గురిచేసి.. రాష్ట్ర ప్రగతిమీద బలమైన దెబ్బకొట్టాడని నిప్పులు చెరిగారు. గద్దెనెక్కగానే -పోలవరాన్ని 2021కి పూర్తి చేస్తానన్నాడని, ఇప్పటి పోలవరం రూపాన్ని చూస్తే ఎప్పటికి పూర్తవుతుందో అంచనా వేయలేని పరిస్థితి ఉందని చంద్రబాబు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజాగళం ఎన్నికల ప్రచార సభల్లో భాగంగా గురువారం గోపాలపురం నియోజవర్గంలో నిర్వహించిన సభలో తెలుగుదేశం జాతీయాధ్యక్షుడు చంద్రబాబు ఉద్వేగంగా మాట్లాడారు. పోలవరం ప్రాజెక్టును జగన్‌రెడ్డి ఏవిధంగా దెబ్బతీశాడో వివరిస్తూ -'డయాఫ్రం వాల్ కొట్టుకుపోయేలా చేశాడు. కాఫర్ డ్యాంను నాశనం చేశాడు. గైడ్‌బండ్‌ను పూర్తిగా నిర్వీర్యం చేశాడు. సైకో ముఖ్యమంత్రి రాష్ట్ర ప్రయోజనాలను ఏవిధంగా తాకట్టు పెడుతాడో ఆలోచించండి. రాజకీయ కక్షతో ఆకాశంపై ఉమ్మితే అది జగన్ ముఖంపైనే పడుద్ది. అదే జరిగింది నేడు. పోలవరాన్ని గోదావరిలో ముంచిన జగన్‌రెడ్డికి ఓటు అడిగే హక్కుందా? అని చంద్రబాబు తీవ్రస్వరంతో ప్రశ్నించారు. పోలవరం నిర్మాణనానికి పడిన కష్టాన్ని గుర్తు చేసుకుంటూ -రాష్ట్ర విభజన జరిగినపుడు ప్రాజెక్టుకు సంబంధించిన 7 ముంపు మండలాలను తెలంగాణ నుంచి ఆంధ్రప్రదేశ్‌లో కలిపితేనే ప్రమాణ స్వీకారం చేస్తానని చెప్పాను. దూరదృష్టితో పార్లమెంటు సమావేశాలకు ముందే ఆర్డినెన్స్ తీసుకొచ్చి 7 మండలాలను రాష్ట్రంలో కలపడానికి కృషి చేసిన వ్యక్తిని నేను. ఆ ఏడు మండలాలు రాష్ట్రంలో కలపకుంటే నేడు పోలవరమే లేదు. ఆంధ్రప్రదేశ్ కలను సాకారం చేసిన వ్యక్తిని. 28సార్లు ప్రాజెక్టును సందర్శించాను. 82సార్లు వర్చువల్ సమావేశాలు జరిపాను. 414 రోజుల్లో డయాఫ్రాం వాల్ నిర్మించాం. 72 శాతం పనులు పూర్తి చేశాం. రూ.11,600 కోట్లు ఖర్చు చేసిన ఘనత తెలుగుదేశానిది. అటువంటి ఉదాత్తమైన ప్రాజెక్టును జగన్‌రెడ్డి సర్వనాశనం చేశాడు అని చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేశారు. గోపాలపురంలో గట్టిగా కేకవేస్తే పోలవరానికి వినపడుతుంది. పోలవరం ప్రాజెక్టు ఏపీకి వరం. దేశంలోనే ఇది అతిపెద్ద ప్రాజెక్టు. పోలవరానికి 50 లక్షల క్యూసెక్కుల నీరు వస్తుంది. ఈ ప్రాజెక్టు ప్రమాదంలో పడితే ఉభయగోదావరి జిల్లాలు ప్రమాదంలో పడతాయి. పోలవరం ద్వారా 2 వేల టీఎంసీ నీళ్లు వాడుకుంటే రాష్ట్రంలో కరువు ఉండదని ప్రాజెక్టు ప్రాధాన్యతను ప్రజలకు వివరించారు.

## జగన్‌ను తరిమికొట్టండి

ఎస్సీ నియోజకవర్గమైన గోపాలపురంలో ఎస్సీలకు న్యాయం జరిగిందా? అని చంద్రబాబు ప్రశ్నించారు. మాట్లాడితే నా ఎస్సీలు అనే జగన్‌రెడ్డి ఆ ఎస్సీలనే గొంతు కోసిన దుర్మార్గుడని దుయ్యబట్టారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ప్రకారం ఎస్సీలకు సబ్‌ప్లాన్‌ను అమలు చేయాలి. జగన్‌రెడ్డి సబ్‌ప్లాన్ నిధులలో రూపాయికూడా ఎస్సీలకు ఖర్చు చేయలేదు. వాటిని దారిమళ్లించాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. తాను 27 సంక్షేమ పథకాలు ఎస్సీల కోసం తీసుకొస్తే వాటినీ రద్దు చేశాడన్నారు. 'తెలుగుదేశం ప్రభుత్వ హయంలో ఎస్సీల కోసం రూ.28 వేల కోట్లు ఖర్చు చేశాం. జగన్ రెడ్డికి దమ్ముంటే ఎస్సీల కోసం ఎంత ఖర్చు చేశాడో చెప్పాలి. దళితులు ఆత్మగౌరవంతో బ్రతకాలని నేను దళితులకు ఒక్కో ఎకరం రూ.6 లక్షలు పెట్టి భూమి కొని పంపిణీ చేశా. జగన్ రెడ్డి ఐదేళ్లలో ఒక్క ఎకరమైన కొని పంచాడా? అని అడుగుతున్నా' అన్నారు. 'కులాంతర వివాహాలకు ఆర్థిక సహాయం చేశా. బెస్ట్ అవైలబుల్ స్కూళ్ల ద్వారా దళిత పిల్లలను చదివిస్తే బ్రహ్మాండంగా ఎదుగుతారని ఆ పథకాన్ని చిత్తశుద్ధితో అమలు చేశాం. వాటిని జగన్ రెడ్డి రద్దు చేశాడు. అంబేద్కర్ విదేశీ విద్య ద్వారా సామాన్య దళిత కుటుంబాల్లోని పిల్లలను ప్రపంచంలోనే అత్యున్నతమైన విశ్వవిద్యాలయాల్లో చదివించాలని ఒక్కొక్కరి రూ.15 లక్షలు ఆర్థిక సహాయం చేశాం. ఆ పథకం ఉపయోగించుకుని కొన్ని వేలమంది దళిత పిల్లలు ఉన్నత విద్యా అభ్యసించారు. అటువంటి పథకాన్ని ఎందుకు తొలగించావు సైకో జగన్ రెడ్డి అని అడుగుతున్నా' అంటూ నిలదీశారు. అంబేద్కర్ విదేశీ విద్య పేరు తొలగించి జగన్‌రెడ్డి పేరు పెట్టుకున్న అహంభావి సైకో జగన్‌రెడ్డి. ఇటువంటి పెత్తందారుడికి దళితులు ఓట్లు వేస్తారా అని అడుతున్నా. కేంద్రం ఎస్సీల సంక్షేమం కోసం ఇచ్చే సబ్సిడీ పథకాలన్నీ రద్దు చేశాడు. రాష్ట్రంలో ఎస్సీ ఫైనాన్స్ కార్పొరేషన్‌ను నాశనం చేశాడు. ఎస్సీ పిల్లలు కార్ డ్రైవర్లుగా మిగిలిపోకూడదని వారు ఆ కార్లకు ఓనర్లు కావాలని ఇన్నోవా కార్లు కొనిచ్చాను. జగన్ రెడ్డి ఐదేళ్లలో ఒక్క ఇన్నోవా కారు కొని ఇవ్వలేదు. ఎస్సీలకు ప్రత్యేకంగా ఒక్క కార్యక్రమం కూడా అమలు చేయని దుర్మార్గుడు జగన్ రెడ్డి అని దుయ్యబట్టారు. జగన్ రెడ్డి నాలుగున్నరేళ్లలో దళితులపై 6 వేల కేసులు పెట్టాడు. ఎస్సీలపైనే ఎస్సీ అట్రాసిటీ కేసు పెట్టిన పెద్దమనిషి జగన్‌రెడ్డి. 188 మంది దళితులను దారుణంగా హత్య చేశారు. దళిత డ్రైవర్ సుబ్రమణ్యంను వైసీపీ ఎమ్మెల్సీ అనంతబాబు చంపి డోర్ డెలివరీ చేశాడు. ఎస్సీ కుర్రవాడిని చంపిన ఎమ్మెల్సీని ప్రక్కన పెట్టుకుని ఏం మాట్లాడుతావ్ జగన్‌రెడ్డి. నిన్న పోలవరంలో అంబేద్కర్ విగ్రహానికి దండ వేయదానికి వెళ్లిన అనంతబాబును ఎస్సీ యువకులు తరిమి, తరిమి కొట్టారు. నిజానికి తరిమి కొట్టాల్సింది జగన్ రెడ్డిని, పాతిపెట్టాల్సింది వైసీపీని అని చంద్రబాబు ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. జగన్‌రెడ్డి పాతిపెట్టినా దెయ్యమై తిరిగిరాకుండా కాంక్రీటు వేసి, సీసం వేసి పాతిపెట్టాలని నా తమ్ముళ్లకు పిలుపునిస్తున్నా అన్నారు. విశాఖపట్నంలో డాక్టర్ సుధాకర్ మాస్క్ అడిగిన పాపానికి ఆయన్ను పిచ్చివాడిని చేసే చంపేశారు. సీతానగరంలో ఇసుక దోపిడీని ప్రశ్నించిన దళిత యువకుడు వరప్రసాద్‌కు శిరోముండం చేసి అవమానించారు. నా ఎస్సీలంటూ అనేనిత్యం జపం చేసే జగన్‌రెడ్డి దళిత యువకుడి శిరోముండనాన్ని ఏరోజైనా ఖండించాడా? అని ప్రశ్నించారు. అక్కడ ఎన్డీయే అభ్యర్థిని పరిచయం చేస్తూ -వెంకటరాజు బాగా చదువుకున్న అభ్యర్థి. కంప్యూటర్ విద్య అభ్యసించిన వ్యక్తి. ఒక సాధారణ కుటుంబంలోపుట్టి నేడు రాజకీయాల్లోకి వచ్చాడు. ఆయనకు మీ సంపూర్ణ మద్దతు ఇవ్వాలని కోరుతున్నా అని చంద్రబాబు విజ్ఞప్తి చేశారు.

## రాష్ట్రాన్ని కాపాడుకోవడానికే పొత్తు

నాకు ఆవేశం ఉంది. కోపం ఉంది. తెలుగు జాతిని కాపాడుకోవాలనే తపన ఉంది. మరలా ఈ జాతిని గాడిన పెట్టి ప్రపంచంలోనే నెం.1 జాతిగా చేయాలనేది నా లక్ష్యం. పేదరికం లేని రాష్ట్రంగా చేయాలనేది నా సంకల్పం. ఈ నా సంకల్పానికి నాతో నడిచేందుకు మీరు సిద్ధమా? అని పిలుపునిచ్చారు. మేం పెట్టుకున్న పొత్తు రాష్ట్రాన్ని కాపాడుకోవాలనే. కేంద్రంలో, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వాలు వస్తే రాష్ట్రాన్ని బాగుచేయడం సులువు అవుతుంది. అందుకే పొత్తు. అందరూ పొత్తును అర్థం చేసుకుని కూటమిని గెలిపించాలని అభ్యర్థిస్తున్నాను అన్నారు. వాస్తవాలు తెలుసుకుని నేను చెప్పే విషయాలపై చర్చించండి. కుటుంబాల్లో, రచ్చబండ వద్ద, బస్సుల్లో ఎక్కడుంటే అక్కడ చర్చచేయండి. నేను చెప్పే విషయాలు వాస్తవాలైతే నాతో కలిసిరండి. తెలుగుజాతిని కాపాడుకుందాం అని పిలుపునిచ్చారు. బాపిరాజు గురించి మీకు చెప్పాలి అంటూ, బాపిరాజు పార్టీకి ఎంతో సేవ చేశారు. తాడేపల్లిగూడెంలో ఎమ్మెల్యేగా పెట్టాం. జిల్లా పరిషత్ చైర్మన్ ఇచ్చాం. రేపు ఆయనతో మాట్లాడుతా. వెంకటరాజు గెలుపుకోసం అందరూ కలిసిపనిచేయాలని కోరుతున్నా. వెంకరాజు సైతం అందరినీ కలుపుకుని వెళ్లాలని కోరుతున్నాం. జెండాలు మూడు. అజెండా ఒక్కటే. ఆశయం ఒక్కటే" అన్నారు. మే13న వెంకటరాజు, ఎంపీ అభ్యర్థి పురందేశ్వరిల గెలుపు కోసం రెండు బటన్లు నొక్కండి. మీ భవిష్యత్తుకు భరోసా నాది అని చంద్రబాబు హామీ ఇచ్చారు.

## గోపాలపురంలో చెత్త కొవ్వూరులో బంగారం అవుతుందా

గోపాలపురం వైకాపా ఎమ్మెల్యే బదిలీపై కొవ్వూరుకు వెళ్లాడు. ప్రశాంతమైన గోపాలపురంలో ఆయన హత్య రాజకీయాలను ప్రోత్సహించాడు. నల్లజెర్ల, ద్వారకాతిరుమలలో అక్రమంగా మట్టి, ఇసుక తరలించాడు. చెరువుల్లో మట్టి త్రవ్వి అమ్ముకున్నాడు. సెంటు పట్టాలలో రూ.10 కోట్లు కొట్టేశాడు. ఆయన అక్రమాలు, అరాచకాలను మాఫీ చేయడానికి జగన్ రెడ్డి ఎమ్మెల్యేల ట్రాన్స్‌ఫర్లు అంటూ కొత్త టెక్నాలజీ తీసుకొచ్చాడు. గోపాలపురంలో చెత్త కొవ్వూరులో బంగారం అవుతుందా తమ్ముళ్లు? హోంమంత్రిగా ఉండే మహిళ అక్కడ గెలవలేదా? జగన్‌రెడ్డి మీ చెవుల్లో పూలు పెట్టడానికే ఎమ్మెల్యేల బదిలీలు చేస్తున్నాడు. ఇప్పుడు మీరే తలా ఒక పువ్వు తీసుకెళ్లి జగన్ రెడ్డి చెవులో పెట్టాలి అని చంద్రబాబు పిలుపునిచ్చారు.

ఎర్రచెందనం స్మగ్లర్ భాస్కర్ రెడ్డి. ఆయన కొడుక్కి ఎమ్మెల్యే. ఆయనకు ప్రమోషన్‌లో ఒంగోలు ఎంపీ. పెద్దిరెడ్డి రాష్ట్రాన్ని దోచేసిన వ్యక్తి. కొడుకు, తమ్ముడు, ముగ్గురికీ మూడు సీట్లు. దళితులకు మాత్రం అలా కుదరదు. ఏంటి ఈ అన్యాయం అని మీరు ప్రశ్నించాలి. దళితులంటే చులకన. జగన్‌రెడ్డి మనుషులకు మాత్రం రాష్ట్రాన్ని దోచుకోవడానికి టికెట్లు ఇస్తాడు అని దుయ్యబట్టారు.

# డౌట్ లేదు, మనదే గెలుపు

- వైసీపీ అభ్యర్థుల దుర్మార్గాలకు చెక్ పెడదాం
- ఎన్డీయే గెలుపుతోనే రాష్ట్రానికి ప్రగతి
- మీ భవిష్యత్‌కు నాది గ్యారెంటీ
- రైతు కూలీలు, కౌలు రైతులకు కార్పొరేషన్
- ప్రజాగళం సభలో చంద్రబాబు ఉద్ఘాటన



కొవ్వూరు (చైతన్య రథం): మన గెలుపు ఖాయమని ప్రజాగళం సభలకు పోటెత్తుతున్న జనాన్ని చూసి చెప్పొచ్చని చంద్రబాబు ఉత్సాహంగా ప్రకటించారు. జగన్‌రెడ్డి సభలకు 1500వందల బస్సులు పెట్టి డబ్బులిచ్చి జనాల్ని తరలిస్తున్నా.. సభ ప్రారంభానికి ముందే జనం పారిపోతున్నారని ఎద్దేవా చేశారు. కానీ, ఇక్కడ మీ ఉత్సాహం చూస్తుంటే మే 13 ఎప్పుడు వస్తుందా? జగన్‌రెడ్డిని, అతని పార్టీని బంగాళాఖాతం లో ఎప్పుడు కలిపేస్తామా? అని ఆకలితో ఎదురు చూస్తున్నట్టుందన్నారు. కొవ్వూరు తెలుగుదేశంపార్టీకి అడ్డా. కొవ్వూరులో నాటి తెలుగుదేశం పార్టీ ఊపు, కసి, సైకిల్‌ను గెలిపించాలనే సంకల్పం కనిపిస్తోంది. దారిలో ఆడబిడ్డల అభిమానం, చిన్నారుల ఉత్సాహం చూశాను. తెలుగుదేశం పార్టీ కండువా మెడలో వేసుకుని తల్లి భుజాలపై ఎక్కి తమ భవిష్యత్తు కోసం తెలుగుదేశంపార్టీ రావాలని ఆకాంక్షిస్తున్నారు అని చంద్రబాబు ఉద్వేగంగా ప్రకటించారు. రాష్ట్రంలో రాజకీయ గాలి తెలుగుదేశం వైపు వీస్తోంది. జనంలో ట్రెండు మారింది. జగన్‌రెడ్డి బెండు తీయడం ఖాయం. తెలుగుదేశాన్ని గెలిపించుకోవాలనే ప్రజా నిర్ణయం ఫిక్స్ అయిపోయిందన్నారు. జగన్‌రెడ్డీ.. మనిషికి అహంకారం పనికిరాదు. అహంకారంతో విధ్వంస పాలకుడుగా మారి రాష్ట్రాన్ని సర్వనాశనం చేశావు. ప్రజల భవిష్యత్ అంధకారం చేశావు. మళ్లీ అధికారంలోకి వస్తే రాష్ట్రం ఎడారవుతుందని ప్రజానీకం భయపడుతుంది. అందుకే -నీ మెడలు వంచడానికి కూటమిగా వస్తున్నాం అంటూ చంద్రబాబు హెచ్చరించారు. జన సైనికులు హుషారుగా ఉండాలన్నారు. ప్రజల కోసం వచ్చిన వ్యక్తి పవన్ కల్యాణ్. రాష్ట్రాన్ని కాపాడుకోవాలని, ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలకూడదనే జతకట్టారు. ఆయన సంకల్పాన్ని కొవ్వూరు సభా వేదిక నుంచి అభినందిస్తున్నా. రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకోవడం, ప్రజల్ని గెలిపించడం కోసం బీజేపీ తెలుగుదేశం జనసేన కలిసి వస్తున్నాయి. పార్లమెంటు బీజేపీ అభ్యర్థిగా పురందేశ్వరి పోటీ చేస్తున్నారు. ఇద్దరు జనసేన అభ్యర్థులూ ఈ పార్లమెంట్‌లో పోటీ చేస్తున్నారు. ఇక్కడ ఎన్డీయే కూటమి అఖండ విజయం సాధించాలని చంద్రబాబు పిలుపునిచ్చారు.

కొవ్వూరు ఎమ్మెల్యే, డిప్యూటీ సీఎం, హోంమంత్రి చేస్తున్న ఇసుక దోపిడీకి పేదలు బలైపోయారని చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. తాళ్లపూడి నుండి విజ్జేశ్వరం వరకు డ్రెడ్జింగ్‌ద్వారా ఇసుక తోడేశారు. గామన్ బ్రిడ్జి కుంగిపోయింది. హోంమంత్రిగా అధికారాలు లేకపోయినా.. దోపిడీకి అడ్డూ అదుపూ లేదు. అత్యాచారాలు ప్రశ్నిస్తే..ఇలాంటివి సాధారణమేనని మాట్లాడే మహానుభావురాలు ఆమె. మట్టి, ఎర్రమట్టి దోచుకున్నారు. సెంటు పట్టా కోసం అరకొర చెల్లించి సేకరించిన భూముల్ని ఎకరా రూ.75లక్షలకు అమ్ముకున్నారు. దొమ్మేరు గ్రామానికి చెందిన ఎస్సీ యువకుడిపై తప్పుడు కేసు పెట్టి ఆత్మహత్య చేసుకునే పరిస్థితి కల్పించారు. ప్రజలంతా తిరుగుబాటు చేస్తే.. ఇక్కడి నుండి పారిపోయి గోపాలపురంలో వాలింది. ఇక్కడ చెత్త అక్కడ బంగారమవుతుందా? దోపిడీలన్నీ తెలిసిపోవడంతో ఓటమి తథ్యమని ట్రాన్స్‌ఫర్ చేశారంటూ చంద్రబాబు దుమ్మెత్తిపోశారు.

కొవ్వూరు నియోజకవర్గం నుండి పోటీలో ఉన్న వెంకటేశ్వరరావు సౌమ్యుడని, నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండే వ్యక్తి అన్నారు. నియోజకవర్గానికి ఏంకావాలన్నా అందిస్తాను. బీజేపీ పార్లమెంట్ అభ్యర్థిగా పురందేశ్వరి నిలబడుతున్నారు. ఒక ఓటు సైకిల్ గుర్తుపై.. మరో ఓటు కమలం గుర్తుపై నొక్కి రాష్ట్రాభివృద్ధికి పునాదులు వేసుకోవాలని పిలుపునిచ్చారు. అరాచక శక్తిని ఓడించి రాష్ట్రాన్ని కాపాడుకుందాం. ఇంటికొకరు తెలుగుదేశం జనసేన బీజేపీ జెండాలు పట్టుకుని ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

## మీ భవిష్యత్‌కు నాది గ్యారెంటీ

జాబు కావాలంటే బాబు రావాలనేది నా బ్రాండ్. గంజాయి రావాలంటే జగన్ రావాలనేదది వారి బ్రాండ్. అధికారంలోకి వచ్చిన 100 రోజుల తర్వాత గంజాయి, డ్రగ్స్, జే బ్రాండ్ మద్యం, ఇసుక కొరత లేకుండా చేస్తా. కరెంటుఛార్జీల పెంపు లేకుండా చేస్తా. ఆడబిడ్డ నిధిగా ప్రతి మహిళకు నెలకు రూ.1500 చొప్పున ఎంతమంది ఉంటే అందరికీ అందిస్తా. ఆ డబ్బును పెట్టుబడిగా పెట్టి మరింత సంపాదించుకు నేలా మార్గాలు చూపిస్తానని చంద్రబాబు హామీనిచ్చా రు. తల్లికి వందనం పథకంతో చదువుకునే ప్రతి బిడ్డ కూ రూ.15 వేల చొప్పున అందిస్తా. ప్రతి మహిళకూ ఏటా మూడు గ్యాస్‌సిలిండర్లు ఉచితంగా ఇస్తా. రాష్ట్రం లో ఎక్కడైనా ఉచితంగా ఆర్టీసీలో ప్రయాణించేలా చేసే బాధ్యత నాది. చంద్రన్నే మీ డ్రైవర్. సేఫ్ డ్రైవ్‌తో ప్రతి ఆడ బిడ్డనూ అభివృద్ధి పథంలో నడిపించే బాధ్యత నాది. బిడ్డల ఎదుగుదలే తల్లిదండ్రులకు సంతోషాన్నిస్తుంది. అందుకే వారిని పైకి తీసుకొచ్చే లక్ష్యంతో యువగళం పేరుతో నిరుద్యోగ భృతి ఇస్తా. ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తా. మెగా డీఎస్సీతో ఉపాధ్యాయ భర్తీ చేస్తా. ప్రభుత్వంలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలన్నీ భర్తీ చేస్తానని చంద్రబాబు హామీలిచ్చారు.

## రైతు కూలీలు, కౌలు రైతులకు కార్పొరేషన్

ప్రపంచవ్యాప్తంగా ఉండే కంపెనీలు ఏపీకి తీసుకొస్తా. వర్క్ ఫ్రం హోం సదుపాయాలు కల్పిస్తా. అవసరమైతే మండల కేంద్రాల్లో కామన్ వర్క్ స్టేషన్స్ ఏర్పాటు చేస్తా. వరదల్లో నష్టపోయినా ప్రభుత్వం ఆదుకున్న పరిస్థితి లేదు. గోనె సంచులు కూడా ఇవ్వకుండా వేధించాడు. గిట్టుబాటు ధరలు లేకపోగా ఎదురు డబ్బులు ఇచ్చి పంట అమ్ముకునే పరిస్థితి కల్పించాడు. ప్రతి రైతుకు ఏటా రూ.20 వేలు ఇస్తా. జగన్ రెడ్డి రద్దు చేసిన ప్రతి సబ్సిడీని పునరుద్ధరించి రైతును రాజుగా చేసి చూపిస్తాను. రైతు కూలీలు, కౌలు రైతుల కోసం ప్రత్యేకమైన కార్పొరేషన్ ఏర్పాటు చేసి అండగా నిలుస్తానన్నారు. ప్రతి ఇంటికీ తాగునీరు అందిస్తా. పేదల్ని ఆర్థికంగా స్థిరపడేలా చేసే బాధ్యత నేను తీసుకుంటా. జగన్ రెడ్డి అప్పు చేసి రూ.10 ఇస్తే.. నేను సంపద సృష్టించి రూ.15 ఇస్తా. దాన్ని రెట్టింపు చేసుకకునే మార్గాలు చూపిస్తాను. అధికారంలోకి రాగానే ప్రతి ఒక్కరికీ 2 సెంట్లు భూమి ఇచ్చి ఇళు కట్టిస్తా. ఇప్పుడున్న స్థలాల్లో ఇళ్లు కట్టించి తీరుతా. టిడ్కో ఇళ్లు అందరికీ పంచుతా. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, ఈబీసీలందరికీ అండగా నిలుస్తానని చంద్రబాబు హామీలిచ్చారు.



### న్యాయవాదులకు నా మద్దతు

రైతు వ్యతిరేక, ప్రజా వ్యతిరేక చట్టమైన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ కోసం పోరాడుతున్న న్యాయవాదులకు మనస్ఫూర్తిగా మద్దతిస్తున్నా. అధికారంలోకి రాగానే ల్యాండ్ టైటిలింగ్ చట్టాన్ని రద్దుచేస్తానని చంద్రబాబు హామీ ఇచ్చారు. 39 రోజులు రాష్ట్రం కోసం పని చేయండి. ఐదేళ్ల లో జరిగిన నష్టాన్ని భర్తీ చేసే బాధ్యత తీసుకుంటాను. ప్రజలంతా ముందుకు వచ్చి రాష్ట్రాన్ని కాపాడుకుందాం. ప్రజలంతా తలచుకుంటే జగన్‌రెడ్డి లాంటి దుర్మార్గుల్ని తరిమికొట్టడం అసాధ్యమేమీ కాదుఅని చంద్రబాబు పిలుపునిచ్చారు.



# చంద్రబాబు దెబ్బకు జగన్ పెన్షన్ల కుట్ర భగ్నం

మొదటి పేజీ తరువాయి

చంద్రబాబు వల్లే వాలంటీర్లను దూరంగా పెట్టారని, ఆయన వల్లే వృద్ధులు, వికలాంగులు, రోగస్థులు పెన్షన్ల తీసుకునేందుకు మండుటెండల్లో పడికాపులు కాయాల్సి వస్తుందంటూ వైసీపీ మంత్రులు, ఎమ్మెల్యేలు, నేతలు పెద్ద ఎత్తున ప్రచారం ప్రారంభించారు. దీనిక తగ్గట్లు తన కనుసన్నల్లో నడిచే అధికార యంత్రాన్ని ఉపయోగించుకొని పెన్షన్ల పంపిణీ వీలైనన్ని ఎక్కువ రోజులు సాగదీయాలని జగన్‌రెడ్డి కుట్ర చేశాడు. అయితే జగన్ రెడ్డి దుర్బుద్ధిని గమనించిన టీడీపీ అధినేత చంద్రబాబు వెనువెంటనే పెన్షన్ల పంపిణీకి తగినఏర్పాట్లు చేయాలని, అందుబాటులో ఉండే రెవిన్యూ, సచివాలయాల సిబ్బందితో పెన్షన్ల పంపిణీ చేపట్టాలని, పెన్షన్ల పంపిణీకి అవసరమైన నిధులను అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి లేఖ రాశారు. ఆ లేఖను రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారికి కూడా పంపారు. దీంతోపాటు జగన్‌రెడ్డి కుట్రను అన్ని బహిరంగ సభల్లో ఎండగట్టారు. ఎన్నికల కోడ్ వచ్చాక కూడా పెన్షన్ల పంపిణీకి డబ్బులు ఉంచకుండా తనకు కావాల్సిన కాంట్రాక్టర్లకు 13 వేల కోట్ల రూపాయల బిల్లులు చెల్లింపులు చేశాడని చంద్రబాబు వివరించారు. ఏప్రిల్ ఒకటో తేదీనే పెన్షన్ల పంపిణీ ప్రారంభించాల్సి ఉండగా..అందుకు అవసరమైన నిధులను మాత్రం జగన్‌రెడ్డి అందుబాటులో ఉంచలేదని ప్రజలకు తెలియజెప్పారు. శవ రాజకీయాలకు అలవాటుపడిన జగన్‌రెడ్డి పెన్షన్ల పంపిణీలో సమస్యలు సృష్టించి మండుటెండల్లో అవ్వాతాతలను తిప్పి వారి శవాలపై రాజకీయ లబ్ధి పొందాలని చూస్తున్నాడని చంద్రబాబు కౌంటర్ అటాక్ చేశారు. టీడీపీ శ్రేణులు కూడా జగన్‌రెడ్డి దుర్బుద్ధిని రాష్ట్ర వ్యాప్తంగా ప్రజల్లోకి తీసుకెళ్లారు. టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు వర్ల రామయ్య నేతృత్వంలోని టీడీపీ బృందం రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారిని కలిసి ఇంటింటికెళ్లి పెన్షన్లు అందజేయాలని కోరారు. టీడీపీ బృందం వినతి మేరకు ప్రధాన ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్లతో మాట్లాడగా వారిలో అత్యధిక మంది ఇంటింటికీ వెళ్లి పెన్షన్ల పంపిణీ చేయవచ్చుని తెలిపారు. దీంతో ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం వికలాంగులు, నడవలేనిస్థితిలో ఉన్న వృద్ధులు, అనారోగ్యంతో ఉన్నవారికి ఇంటివద్దకు వెళ్లి పెన్షన్లు అందజేయాలని రెండో ఉత్తర్వులు ఇచ్చింది. ఇదే సమయంలో జగన్‌రెడ్డి పన్నిన కుట్రను రాష్ట్ర ప్రజలకు అర్థమయ్యేట్లు చెప్పడంలో చంద్రబాబు, టీడీపీ శ్రేణులు విజయవంతమయ్యారు. జగన్‌రెడ్డి రాజకీయ స్వార్థంతో పెన్షన్ల పంపిణీలో సమస్యలు సృష్టించాడని, ఎండలకు తాళలేక వృద్ధులు చనిపోయే పరిస్థితి వచ్చిందని రాష్ట్ర ప్రజలు అర్థం చేసుకున్నారు. దీంతో అసలకే మోసం వస్తుందని జగన్‌రెడ్డికి అర్థమైపోయింది. తన కుట్రలో భాగంగా ఇంకా పెన్షన్లను ఆపితే అవ్వాతాతల ఉసురు పూర్తిస్థాయిలో తన మెడకు చుట్టుకుంటుందని అర్థమై పెన్షన్ల పంపిణీని అడ్డుకోవడం మానేశాడు. దీంతో పెన్షన్ల పంపిణీలో వేగం పెరిగింది. మొదటి రోజు 25 లక్షల మందికి పంపిణీ చేయగా రెండోరోజు మరో 32 లక్షల మందికి కలిపి మొత్తంగా 88 శాతం మందికి రెండు రోజుల్లోనే పంపిణీ పూర్తయింది. కానీ జగన్‌రెడ్డి తన రాజకీయ స్వార్థం కోసం పన్నిన కుట్రలో పదుల సంఖ్యలో వృద్ధులు మరణించారు. వారి శవాలను అడ్డం పెట్టుకొని రాజకీయం చేయాలనే కుట్ర బెడిసికొట్టినప్పటికీ... పోయిన ప్రాణాలకు మాత్రం జగన్‌రెడ్డి సమాధానం చెప్పక తప్పదు. మొత్తంగా చూస్తే పెన్షన్ల పంపిణీలో భారీ కుట్రకు ప్లాన్ చేసి మండుటెండల్లో వృద్ధులను, దివ్యాంగులను తిప్పివారి శవాలపై రాజకీయం చేసి దాన్నంతా చంద్రబాబుపై నెట్టేసి రాజకీయ లబ్ధి పొందాలని చూసిన జగన్‌రెడ్డి.. చివరకు తన కుట్రకు తానే బలైపోయాడు.

## రెండో రోజూ అవే కష్టాలు

అయితే రెండోరోజు కూడా వృద్ధులు పెన్షన్ల కోసం పాట్లు పడాల్సి వచ్చింది. అనారోగ్యంతో ఉన్నవారు, దివ్యాంగులకు ఇళ్ల వద్దే పెన్షన్ ఇవ్వాలన్న సీఎస్ ఆదేశాలు ఎక్కడా అమలు కాని పరిస్థితి. బుధవారం సాయంత్రం నుంచి పెన్షన్ల పంపిణీ ప్రారంభం అవగా.. గురువారం ఉదయం పది గంటలకే నగదు అయిపోయిందని సిబ్బంది చెప్పారు. మళ్లీ బ్యాంకుల్లో తేవాలని చెబుతూ సచివాలయ సిబ్బంది.. వృద్ధులను వెనక్కి పంపారు. మండుటెండల్లో పదే పదే సచివాలయం చుట్టూ తిరగలేక పింఛన్‌దారులు ఇబ్బందులు పడ్డారు.దూర ప్రాంతాల నుండి వచ్చిన వారు సాయంత్రం వరకు అన్న,పానీయాలు లేకుండా సచివాలయాల వద్దే పడిగాపులు కాసారు. నడవలేని వారి ఇళ్లకు వెళ్లి పెన్షన్ పంపిణీ చేయాలని ఆదేశించినా అధికారులు పట్టించుకోకపోవడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. చివరకు సహాయకుల ద్వారా కష్ట పడి వస్తే పెన్షన్ ఇవ్వకుండా వెనక్కి పంపుతున్నారంటూ పెన్షన్‌దారులు ఆవేదన వ్యక్తం చేశారు.

## ఎన్నికల సంఘం ఆరా

ఏపీలో పెన్షన్ల పంపిణీ ప్రక్రియపై కేంద్ర ఎన్నికల సంఘం ఆరా తీస్తోంది. పెన్షన్ల పంపిణీపై ఆయా జిల్లాల కలెక్టర్లతో సీఈసీ నేరుగా సమాచారం సేకరిస్తోంది. పలు జిల్లాలలో పెన్షన్ల పంపిణీపై ఎన్నికల సంఘం వివరాలు తీసుకుంది. కేంద్ర ఎన్నికల అబ్జర్వర్ల ద్వారా పెన్షన్ల పంపిణీ జరుగుతున్న తీరుపై ఈసీ వివరాలను సేకరిస్తోంది. జిల్లాల వారీగా సమాచారాన్ని కేంద్ర ఎన్నికల సంఘానికి అబ్జర్వర్లు పంపిస్తున్నారు. పెన్షన్లపై నెలకొన్న వివాదం, ఫిర్యాదుల నేపథ్యంలో కేంద్ర ఎన్నికల సంఘం సమాచారాన్ని సేకరిస్తున్నట్లు తెలుస్తోంది.

# వైసీపీ అరాచకాలు ఇక సాగనివ్వొద్దు

- వాళ్ల తప్పులను చంద్రబాబుపై నెట్టేస్తున్నారు
- కార్యకర్తలు బలంగా పోరాడాలి
- పసుపు జెండా ఎగరేద్దాం
- కార్యకర్తలకు భువనమ్మ పిలుపు

కడప, ప్రొద్దుటూరు (చైతన్యరథం): రాష్ట్రంలో వైసీపీ రాక్షస పాలన సాగిస్తోందని, టీడీపీ కార్యకర్తలను హింసించడం, చంపడం, ఇబ్బందులకు గురిచేయడం నిత్యకృత్యంగా మారిందని టీడీపీ అధినేత చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి మండిపడ్డారు. ఇలాంటి అరాచక పాలనలోనూ ధైర్యంగా నిజం గెలవాలి పర్యటనకు వచ్చానంటే, కార్యకర్తలు అండగా ఉన్నారన్న నమ్మకమే కారణం అని స్పష్టం చేశారు. వైసీపీ పాలనలో ఇలా తిరగడం మంచిది కాదని నాకు నా సన్నిహితులు సలహాలు ఇస్తే... నన్ను కాపాడు కోవడానికి నా పార్టీ బిడ్డలు ఉన్నారనే ధైర్యంతో నేను మీ మధ్యకు వచ్చాను. చంద్రబాబు, లోకేష్ తిరుగుతున్నారు కదా... నేనెందుకు తిరగలేను అనేధైర్యం నాలోవచ్చింది. నిజం గెలవాలి పర్యటనలో భాగంగా గురువారం తొలుత కడపలో, తరువాత ప్రొద్దుటూరు నియోజకవర్గం పెద్దశెట్టిపల్లి గ్రామంలో కార్యకర్తల కుటుంబాలను పరామర్శించిన అనంతరం కార్యకర్తలనుద్దేశించి భువనేశ్వరి మాట్లాడుతూ మండుటెండను సైతం లెక్కచేయని మీ అభిమానానికి నమస్కారాలు అన్నారు. రానున్న ఎన్నికలను కురు క్షేత్ర సంగ్రామంగా అభివర్ణించారు. టీడీపీ కార్యకర్తలు ఈయుద్ధంలో సై అంటే సై అనేలా ముందుకు ఉరికి నిజాన్ని గెలిపించాలని అని పేర్కొన్నారు.



మళ్లీ టీడీపీ జెండా ఎగరాలి... చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలి...అందుకోసం మనమందరం ఐక్యంగా పోరాడుదాం అని భువనేశ్వరి పిలుపునిచ్చారు.

## వైసీపీ పాలనలో సర్వనాశనం

ఏపీ అభివృద్ధి కోసం చంద్రబాబు ఎంతో కష్టపడ్డారని, ఈ ఐదేళ్లు కూడా ఆయనే ముఖ్యమంత్రిగా ఉండుంటే రాష్ట్రం ఎలా అభివృద్ధి చెందేదో అందరికీ తెలుసని వ్యాఖ్యానించారు. వైసీపీ ప్రభుత్వం వచ్చాక రాష్ట్రం పరిస్థితి పతనమైనందని, ఏపీలో ఒక్క పరిశ్రమ ఏర్పాటు కాలేదని, ఉన్న పరిశ్రమలు ఇతర రాష్ట్రాలకు వెళ్లిపోయే పరిస్థితి వచ్చిందని పేర్కొన్నారు. ముఖ్యంగా, యువత భవిష్యత్తు అగమ్యగోచరంగా మారిందని, యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు చూపించే వారే లేరని భువనేశ్వరి అన్నారు.

## పింఛన్లపై కుట్రలు

వైసీపీ రాక్షస పాలనలో టీడీపీ కార్యకర్తలను చంపడం, హింసించడం, ఇబ్బందులు పెట్టడం అలవాటుగా మారింది. గంజాయి,ఇసుక మాఫియా,భూకబ్జాలు, కల్తీ మద్యంలో వైసీపీ ప్రభుత్వం ఏపీని దేశంలో ముందు వరుసలో నిలబెట్టింది. వైసీపీ చేసే ప్రతి తప్పును చంద్రబాబుపై నెట్టేసి చేతులు దులుపుకుంటున్నారు. నేడు కొత్తగా పింఛన్ల విషయాన్ని కుట్రపూరి తంగా చంద్రబాబుకు ఆపాదిస్తున్నారు. వృద్ధులను మంచాలపై ఎండలో తీసుకెళ్లి వాళ్ల ప్రాణాలను వైసీపీ నాయకులు, కార్యకర్తలు బలి తీసుకుంటున్నారు. రాష్ట్ర ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం తపించిన చంద్రబాబు పేదవాళ్లకు పింఛన్లను అడ్డుకుంటారా అనేది రాష్ట్ర ప్రజలు అర్థం చేసుకోవాలి. టీడీపీ అధికారంలోకి వస్తేనే రాష్ట్రం సస్యశ్యామలంగా ఉంటుందని భువనేశ్వరి చెప్పారు.

## ఇంకెంతో కాలం సాగవు

చంద్రబాబు ఎప్పుడూ కార్యకర్తలు,ప్రజలసంక్షేమం, అభివృద్ధి గురించే ఆలోచిస్తారు. కుటుంబాన్ని కూడా చంద్రబాబు ఇంతలా పట్టించుకోరు. టీడీపీకి కార్యకర్తలే బలం... ఎంత మంది నాయకులు పార్టీని వీడినా.. కార్యకర్తలు కదలకుండానిలబడ్డారు.నందం సుబ్బయ్య, తోట చంద్రయ్య వంటి అనేక మంది కార్యకర్తలు పార్టీ కోసం ప్రాణాలు పణంగాపెట్టారు. వైసీపీ వాళ్లు మెడ మీద కత్తిపెట్టి జై వైసీపీ.. జై జగన్ అని చెప్పాలని బలవంతంచేసినా...ఎక్కడా రాజీపడకుండా జైటీడీపీ... జై చంద్రబాబు అని చెప్పి ప్రాణాలు అర్పిం చిన గొప్ప వ్యక్తులు నందం సుబ్బయ్య, తోట చంద్రయ్య. చిత్తూరు జిల్లా పూతలపట్టు నియో జకవర్గంలో హంసవేణి అనే మహిళ మంచినీళ్లు రావ డంలేదని ఫిర్యాదు చేసిందనే కోపంతో ఆమె కళ్లు పీకేసిన రాక్షసులు వైసీపీ నాయకులు. టీడీపీ కార్యకర్తలు, నాయకులపై వైసీపీ వాళ్ల అరాచకాలు ఇంకెంతకాలమో సాగవు. వైసీపీ ఉన్మాదులకు భార్య, బిడ్డలు ఉంటే ఇలా ప్రతిపక్షపార్టీ కార్యకర్తలు, ప్రజలపై ఈ విధంగా కర్కశంగా దాడులు చేయరని భువనేశ్వరి అన్నారు.

## పసుపు జెండాను ఎగరేయాలి

చంద్రబాబు ప్రజాధనాన్ని దోచుకున్నారని ఆరోపించి, అక్రమంగా జైలుకు పంపారు..కానీ నేటికీ ఆధారాలు చూపలేకపోతున్నారు.చంద్రబాబుకు ప్రజలడబ్బులు అవసరం లేదు. తెలుగువారి ఆత్మగౌరవాన్ని నిలబెట్టడానికి ఎన్టీఆర్ కసిగా పెట్టిన పార్టీలో ప్రతి కార్యకర్త ఎన్టీఆర్‌ను స్ఫూర్తిగా తీసుకుని రానున్న ఎన్నికల్లో బలంగా పోరాడాలి... ఎక్కడా వెనకడుగు వేయకూడదు. టీడీపీని ముందుకు నడిపేది లక్షలాది కార్యకర్తలే.టీడీపీ కార్యకర్తలు సైకిల్ స్పీడు పెంచాలి... అడ్డొచ్చిన దుర్మార్గులను తొక్కుకుంటూ ముందుకెళ్లాలి... రానున్న ఎన్నికల్లో పసుపు జెండాను ఎగరేయాలి... నిజాన్ని గెలిపించాలి. రాష్ట్రం ముందుకు వెళ్లాలంటే టీడీపీ విజయం సాధించడం చాలా ముఖ్యమని భువనేశ్వరి అన్నారు.



## పద్మశాలీలకు న్యాయం చేసేది చంద్రబాబే: పంచుమర్తి

టీడీపీ ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ మాట్లాడుతూ టీడీపీలో 19ఓట్లు మాత్రమే ఉన్నప్పటికీ నన్ను చంద్ర బాబు ఎమ్మెల్సీగా పోటీ చేయించి గెలిపించారు. పద్మశాలి సామాజిక వర్గానికి చెందిన మహిళను అయిన నా గెలుపును ఛాలెంజ్‌గా తీసుకుని చంద్రబాబు గెలిపించారు. పద్మశాలీలకు న్యాయం చేసేది చంద్రబాబు, తెలుగుదేశం పార్టీనే. వివేకానందరెడ్డిని చంపిన పార్టీ వైసీపీ. సొంత బాబాయ్‌ని ఎంపీ సీటుకోసం చంపినవ్యక్తులు నేడు రోడ్డుమీదకు వచ్చి నీతిసూక్తులు మాట్లాడుతున్నారు. వైసీపీ అరాచక పాలనలో చంద్రబాబును అనేక రకాలుగా ఇబ్బందులు పెట్టాలని ప్రయత్నం చేశారు. ఇందులో భాగంగానే చంద్రబాబును అక్రమంగా అరెస్టుచేశారని అనురాధ అన్నారు.

## జీవితాంతం రుణపడి ఉంటాం

**- నందం సుబ్బయ్య తల్లి**



ప్రొద్దుటూరులో జరిగిన కార్యక్రమంలో నందం సుబ్బయ్య తల్లి లక్ష్మీదేవి మాట్లాడుతూ... నా కొడుకును ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి అనుచరులు ఇంటి నుండి తీసుకెళ్లి దారుణంగా చంపేశారు. నా కొడుకు ను చంపి శవాన్ని ఆటోలో తీసుకొచ్చి అప్పుజెప్పారు. ఆ సమయంలో టీడీపీ యువనేత నారా లోకేష్ మా కుటుంబాన్ని పరామర్శించేందుకు వచ్చి, నిరసన తెలి యజేసి,రూ.25లక్షలు ఆర్థికసాయం చేయడమే కాకుండా నా మనువళ్లను ఎన్టీఆర్ మోడల్‌స్కూల్‌లో ఉచితంగా చదివిస్తున్నారు. చంద్రబాబు కుటుంబానికి మేం జీవితాంతం రుణపడి ఉంటామని కృతజ్ఞతలు తెలిపారు.

## చంద్రబాబును ముఖ్యమంత్రిని చేయాలి

**- నందం సుబ్బయ్య భార్య**



నందం సుబ్బయ్య భార్య అపరాజిత మాట్లాడు తూ... నా భర్తను మూడేళ్ల క్రితం దారుణంగా చంపా రు. మేం బీసీ సామాజికవర్గం, పద్మశాలీలం. నా భర్తను ఎవరు చంపారో అందరికీ తెలుసు. నా భర్త వైసీపీని నిలదీస్తున్నారనే కోపంతో దారుణంగా చంపే శారు. నా భర్త మరణం తర్వాత మేం ఈరోజు ఇలా ఉన్నామంటే చంద్రబాబు కుటుంబం చలువే. నా భర్త ను చంపినప్పుడు మేం కేసుపెడితే పోలీసులు కనీసం పట్టించుకోలేదు. మాకు ఏ కష్టం వచ్చినా మధ్యవర్తులు ఎవరూ లేకుండా లోకేష్‌తో చెప్పుకునే అవకాశాన్ని ఇచ్చారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్రం బాగుంటుంది. నా పిల్లలు 6, 11 సంవత్సరాల వయ స్సులో నా భర్తను వైసీపీ నాయకులు చంపేశారు. మాకు జరిగినట్లు ఎవరికీ జరగకూడదంటే చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలి. వైసీపీ చేసే తప్పులను నిలదీ యడమే నా భర్త చేసిన తప్పా? అధికారం ఉంటే ఏ తప్పయినా చేయొచ్చా? రాష్ట్ర ప్రజలకు నా విజ్ఞప్తి... అందరూ టీడీపీకే ఓటు వేయండి... చంద్రబాబును ముఖ్యమంత్రిని చేయాలని అపరాజిత కోరారు.





# అంతా విధ్వంసమే.. అభివృద్ధి శూన్యం

## వైసీపీ పాలనపై మండిపడ్డ భువనేశ్వరి



- మూడు రాజధానులంటూ రాజధాని లేని రాష్ట్రం చేశారు
- మహిళలకు భద్రత కరువు
- రాష్ట్రం కోసం నిరంతరం తపనపడిన చంద్రబాబు
- నేటి పాలకుల తీరుతో ఆయన కష్టం బుగ్గిపాలు
- వచ్చే ఎన్నికల్లో ప్రజలు ఆలోచించి ఓటెయ్యాలి
- రాష్ట్ర భవిష్యత్ కోసం టీడీపీని గెలిపించాలి

డోన్(చైతన్యరథం): వైసీపీ ఐదేళ్ల పాలనలో విధ్వంసం తప్ప అభివృద్ధి శూన్యమని టీడీపీ అధినేత చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి అన్నారు. నంద్యాల జిల్లా డోన్ నియోజకవర్గం బేతంచర్ల మండలం హెచ్. కొట్టాల, గొరుమానుకొండ గ్రామాల్లో గురువారం పార్టీ కార్యకర్తల కుటుంబాలను పరామర్శించిన అనంతరం తనకు సంఘీభావం తెలిపేందుకు పెద్దసంఖ్యలో వచ్చిన మహిళలు, కార్యకర్తలనుద్దేశించి భువనేశ్వరి మాట్లాడుతూ మన దేశంలో రాజధాని లేని ఏకైక రాష్ట్రం ఏపీ ఒక్కటే... రాష్ట్ర ప్రజలంతా సిగ్గుతో తలదించుకునే పరిస్థితిని వైసీపీ ప్రభుత్వం తీసుకొచ్చిందని దుయ్యబట్టారు. మూడు రాజధానులు నిర్మిస్తానని చెప్పిన వాళ్లు కనీసం ఒక్క రాజధానిని కూడా కట్టకుండా రాష్ట్ర పరువును మంటగలిపారన్నారు. వైసీపీ నాయకులు ప్రభుత్వ,ప్రైవేటు భూములను యథేచ్ఛగా కబ్జాలు చేస్తున్నారన్నారు. ఓటర్ల జాబితాలో విచ్చలవిడిగా అక్రమాలకు పాల్పడుతున్నారన్నారు. రాష్ట్ర ప్రజలంతా ప్రతి రోజు మీ ఓటు ఉందో, లేదో పరిశీలించు కోవడంతో పాటు మీ భూములు ఉన్నాయో, లేదో కూడా పరిశీలించుకోవాలని సూచించారు.

### వైసీపీ ప్రభుత్వం దుష్ప్రచారం

మద్య నిషేధం చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం మాట తప్పి, రాష్ట్ర ప్రజలకు కల్తీ మద్యం అమ్ముతూ వారి జేబులు ఖాళీ చేయటంతో పాటు, ఆరోగ్యాలను కూడా దెబ్బతీస్తోంది. దీనివల్ల అమాయక ప్రజలు చిన్నవయస్సులోనే ప్రాణాలు కోల్పోతున్నారు. రాష్ట్ర ప్రజలకు సంక్షేమాన్ని అందించడంలో పక్కనున్న రాష్ట్రాలతో పోటీపడిన చంద్రబాబు... వేదు పెన్షన్లు ఇవ్వకుండా అడ్డుకుంటున్నారని వైసీపీ ప్రభుత్వం దుష్ప్రచారం చేస్తోంది. వైసీపీ చేయలేని ప్రతి పనిని చంద్రబాబు అడ్డుకుంటున్నా రంటూ ఆరోపణలు చేసి చేతులు దులుపుకుంటు న్నారు. ఎలక్షన్ కమిషన్ వలంటీర్ల సేవలను నిలిపేస్తే...దాన్ని కూడా వక్రీకరించి చంద్రబాబే వలంటీర్ల సేవలను ఆపేశారని దుష్ప్రచారం చేస్తున్నారు. వైసీపీ ప్రభుత్వం పింఛన్ల పంపిణీకి సకాలంలో డబ్బులు ఇవ్వలేక.. ఆ వైఫల్యాన్ని చంద్రబాబుకు అంటగడుతోందని భువనేశ్వరి తప్పుబట్టారు.

### పోరాడిన మహిళలు

డోన్ నియోజకవర్గ మహిళలకు, కార్యకర్తలకు నా నమస్కారాలు. మండుటెండను సైతం లెక్కచేయకుండా నాకోసం వచ్చిన ప్రతి ఒక్కరికీ నా ధన్యవాదాలు. 53 రోజులు చంద్రబాబును అక్రమంగా జైల్లో నిర్బంధించిన సమయంలో కార్యకర్తలు తట్టుకోలేక విలవిల్లాడారు.. కొంతమంది మృతిచెందారు. చంద్రబాబు అక్రమ అరెస్టు సమయంలో ఏనాడూ రోడ్డు మీదకు రాని మహిళలు కూడా రోడ్డు మీదకు వచ్చి పోరాడారు.. చంద్రబాబుకు పెద్దఎత్తున మహిళలను మద్దతుగా నిలిచారు. చంద్రబాబుపై పెట్టిన అక్రమకేసుల్లో ఒక్క ఆధారాన్ని కూడా వైసీపీ ప్రభుత్వం నిరూపించలేకపోయింది. అమరావతి ఉద్యమంలో పాల్గొన్న మహిళలను వైసీపీ పాలనలో పోలీసులు చాలా వేధించారు.. అయినా వాళ్లు పట్టు విడువకుండా 1,600రోజులుగా పోరాటం కొనసాగిస్తూనే ఉన్నారని భువనేశ్వరి అన్నారు.

### పరిశ్రమలను తరిమేశారు

ఉమ్మడి ఏపీలో సైబరాబాద్ నిర్మాణం చేసే సమయంలో చంద్రబాబును అనేక మంది విమర్శించారు. కానీ అక్కడ వచ్చిన ఐటీ పరిశ్రమలే నేడు తెలంగాణ రాష్ట్రాన్ని నిలబెడుతున్నాయి. ఏపీని కూడా తెలంగాణ మాదిరి అభివృద్ధి చేయాలని చంద్రబాబు ప్రయత్నించారు. దురదృష్టవశాత్తు 2019లో వైసీపీ గెలిచింది. ఏపీ కోసం చంద్రబాబు పడిన కష్టాన్ని దగ్గరుండి నేను చూశాను. కొన్నిసార్లు రోజుకు కేవలం 3గంటలు మాత్రమే నిద్రపోయేవారు. ఏపీకి పెట్టుబడులు, పరిశ్రమలు తీసుకురావాలనే ఉద్దేశంతో రాత్రింబవళ్లు చంద్రబాబు కష్టపడ్డారు. చంద్రబాబు తెచ్చిన ఒక్కో పరిశ్రమను వైసీపీ ప్రభుత్వ పెద్దలు కమీషన్ల కోసం వేధించి పక్కనున్న రాష్ట్రాలకు తరిమేశారు. అమర్ రాజా బ్యాటరీస్ కంపెనీ తెలంగాణ వెళ్లి అక్కడ వేలాది మంది యువతకు ఉద్యోగావకాశాలు కల్పిస్తోంది. అన్నదాతలను దృష్టిలో పెట్టుకుని పోలవరాన్ని చంద్రబాబు 72శాతం పనులు వేగంగా పూర్తిచేస్తే... వైసీపీ వచ్చాక దాన్ని పట్టించుకోకుండా వదిలేసింది. నదుల అనుసంధానంతో రాయలసీమకు కూడా గోదావరి నీళ్లు తెచ్చిన ఘనత చంద్రబాబుది. ఏ వర్గానికి ఏం చేస్తే వారు బాగుంటారు.. ఆర్థికంగా స్థిరపడతారు.. అని ఆలోచించి చంద్రబాబు అనేక కార్యక్రమాలు ప్రారంభించి అమలు చేశారని భువనేశ్వరి తెలిపారు.

### గంజాయి, డ్రగ్స్, కల్తీ మద్యం వచ్చాయి

గత 5ఏళ్లలో ఏపీకి గంజాయి, డ్రగ్స్, కల్తీ మద్యం వచ్చాయే తప్ప ఒక్క పరిశ్రమ కూడా రాలేదు. తాజాగా విశాఖపట్నంలో 25వేల కేజీల డ్రగ్స్‌ను వైసీపీ నాయకులు తీసుకొచ్చారు. రాష్ట్ర యువత గంజాయి, డ్రగ్స్‌కు బానిసలై మహిళలపై అత్యాచారాలకు పాల్పడుతున్నారు. మహిళలకు కూడా గంజాయి అలవాటు చేసి, ఆమత్తులో ఉన్న మహిళలపై అత్యాచారాలకు పాల్పడుతున్నారు. చంద్రబాబు సీఎంగా ఉన్నప్పుడు మహిళలకు రక్షణ ఉండేది... ఏదైనా అవాంఛనీయ ఘటన జరిగితే నిందితులను కఠినంగా శిక్షించేవారు. వైసీపీ పాలనలో మహిళల ప్రాణాలకు రక్షణ లేకుండా పోయింది. మహిళలు అధిక సంఖ్యలో కనిపించకుండా పోతున్నారు. నేడు మహిళలపై జరుగుతున్న నేరాల్లో ఏపీ ముందు వరుసలో నిలబడిందని భువనేశ్వరి విమర్శించారు.

### సూపర్ సిక్స్‌తో అందరికీ మేలు

టీడీపీ అధికారంలోకి వస్తే చంద్రబాబు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తారు. నిరుద్యోగ యువతకు 20లక్షల ఉద్యోగాలు కల్పిస్తారు. ఉద్యోగం వచ్చేవరకు ప్రతి నిరుద్యోగికి నెలకు రూ.3వేలు నిరుద్యోగ భృతి అందిస్తారు. రైతులకు పెట్టుబడి సాయం కింద ప్రతిఏటా రూ.20వేలు ఇస్తారు. 18 ఏళ్లు నిండిన ప్రతి మహిళకు ప్రతినెల రూ.1,500 ఆర్థికసాయం చేస్తారు. చదువుకునే ప్రతి పిల్లవాడికి.. ఇంట్లో ఎందరు పిల్లలున్నా అందరికీ సంవత్సరానికి రూ.15,000 అందిస్తారు. పేదవాళ్లకు సంవత్సరానికి 3ఉచితగ్యాస్ సిలిండర్లు అందిస్తారు. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణసౌకర్యం కల్పిస్తారని భువనేశ్వరి తెలిపారు.

### చంద్రబాబుకు సహకరించాలి

రాష్ట్ర ప్రజలకు ఏం చేయాలో చంద్రబాబు ముందు చూపుతో సిద్ధంగా ఉన్నారు. రానున్న ఎన్నికల్లో ఎవరిని ఎన్నుకోవాలో రాష్ట్ర ప్రజలే నిర్ణయించుకోవాలి. ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాను. బ్రిటీషు వారి నుండి దేశానికి స్వాతంత్ర్యం సాధించడానికి గాంధీజీతో దేశ ప్రజలు ఎలా చేయి చేయి కలిపి సహకరించారో... వైసీపీ చెర నుండి ఏపీని విడిపించు కోవడానికి ప్రతి ఒక్కరు చంద్రబాబుతో చేయి చేయి కలిపి సహకరించాలి. రాష్ట్ర ప్రజలంతా తమ హక్కులు కాపాడుకోవడానికి చంద్రబాబును ముఖ్యమంత్రిని చేసుకోవాలి. రానున్న ఎన్నికల కురుక్షేత్రంలో రాష్ట్ర ప్రజలు దేనికీ భయపడకుండా చంద్రబాబుతో నిలబడి పోరాడాలి. రానున్న ఎన్నికల కురుక్షేత్రంలో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి అభ్యర్థులను గెలిపించుకోవాలని భువనేశ్వరి పిలుపు ఇచ్చారు.







## డోన్‌లో భువనేశ్వరికి బ్రహ్మరథం



డోన్ (చైతన్యరథం): టీడీపీ అధినేత నారా భువనేశ్వరి నిజం గెలవాలి కార్యక్రమానికి డోన్ నియోజకవర్గంలో ప్రజలు, మహిళలు పోటెత్తారు. భువనేశ్వరి పర్యటనకు మంచి స్పందన వచ్చింది. భువనేశ్వరికి మహిళలు అడుగడుగునా బ్రహ్మరథం పట్టారు. బేతంచర్ల, హెచ్.కొట్టాల, గొరుమానుకొండ గ్రామాల్లో భువనేశ్వరికి మహిళలు, కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. తనకు సంఘీభావం తెలిపేందుకు వచ్చిన మహిళలతో ఆప్యాయంగా మాట్లాడుతూ భువనేశ్వరి ముందుకు సాగారు. తమ అధినాయకుడి భార్యను చూసి, సంఘీభావం తెలిపేందుకు మహిళలు, కార్యకర్తలు, పార్టీ అభిమానులు పోటీలు పడ్డారు. మీతో మేమున్నాం అమ్మా... ధైర్యంగా ముందుకెళ్లండి అంటూ భువనేశ్వరికి మహిళలు, కార్యకర్తలు ధైర్యం చెప్పారు. కార్యకర్తలే నా బలం, నా ధైర్యం అని చెబుతూ కార్యకర్తల్లో ఉత్సాహం నింపుతూ భువనేశ్వరి ప్రసంగించారు.

# కన్నీరు తుడిచి.. అండగా ఉంటాం



- కార్యకర్తల కుటుంబాలకు భువనమ్మ పరామర్శ
- కడప, డోన్, పాణ్యం నియోజకవర్గాల్లో నిజం గెలవాలి
- ఐదు కుటుంబాలకు పరామర్శ

కడప, డోన్, పాణ్యం(చైతన్యరథం): పార్టీ కష్టకాలంలో కార్యకర్తలే ప్రాణాలొడ్డి నిలబడి కాపాడుకున్నారని టీడీపీ అధినేత చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి అన్నారు. ఎలాంటి స్వార్థం లేకుండా పార్టీ మీద అభిమానంతో అధికార వైసీపీ నేతల దాడులు, దౌర్జన్యాలు తట్టుకుని పార్టీని నిలబెట్టారన్నారు. అలాంటి కార్యకర్తల కుటుంబాలు ఇబ్బందుల్లో ఉంటే ఆదుకోవటం తమ బాధ్యత అన్నారు. వారి కన్నీరు తుడిచేందుకు ఎంత దూరమైనా వెళతామన్నారు. నిజం గెలవాలి కార్యక్రమంలో భాగంగా గురువారం కడప, డోన్, పాణ్యం నియోజకవర్గాల్లో భువనేశ్వరి పర్యటించారు. స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో చంద్రబాబు అక్రమ అరెస్ట్ సమయంలో మనస్తాపానికి గురై గుండెపోటుతో మృతి చెందిన పార్టీ కార్యకర్తల కుటుంబాలను పరామర్శించి, ఆర్థికసాయం పత్రాలు అందచేసేందుకు నిజం గెలవాలి పేరుతో భువనేశ్వరి రాష్ట్ర వ్యాప్తంగా పర్యటిస్తున్న విషయం తెలిసిందే. కడప,డోన్,పాణ్యం నియోజకవర్గాల్లో ఐదుగురు కార్యకర్తల కుటుంబ సభ్యులను భువనేశ్వరి పరామర్శించారు. మృతి చెందిన కార్యకర్తల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. తనను చూసి భావోద్వేగానికి గురైన కుటుంబ సభ్యులను ఓదార్చి పార్టీ అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు. పర్యటన కోసం కడప విమానాశ్రయానికి చేరుకున్న భువనేశ్వరికి పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. అక్కడినుండి బయలుదేరిన భువనేశ్వరి కడప పట్టణం 44వ వార్డులో వరద చెంద్రాయుడు, ప్రొద్దుటూరు నియోజకవర్గం, ప్రొద్దుటూరు మండలం, పెదశెట్టిపల్లి గ్రామంలో గత ఏడాది సెప్టెంబర్ 13న మృతిచెందిన కూరపాటి రాధ (39), డోన్ నియోజకవర్గం, బేతంచర్ల మండలం, హెచ్.కొట్టాల గ్రామంలో గత ఏడాది అక్టోబర్ 15న మృతి చెందిన పువ్వాడి నాగేశ్వరరావు (60), అదే మండలం గొరుమానుకొండ గ్రామంలో గత ఏడాది సెప్టెంబర్ 12న మృతి చెందిన తుపాకుల బాలవెంకటేశ్వర్లు (52), పాణ్యం నియోజకవర్గం, పాణ్యం మండలం, భూపనపాడు గ్రామంలో గత ఏడాది అక్టోబర్ 24న మృతి చెందిన బొనిగేని శివరాముడు (56) కుటుంబాలను భువనేశ్వరి పరామర్శించారు.









## నేనూ సీమ కోడలినే

*- పాణ్యం నియోజకవర్గంలో భువనమ్మ*

పాణ్యం(చైతన్యరథం): రాయలసీమ పౌరుషాల గడ్డ... నేను కూడా రాయలసీమ కోడలినే అని టీడీపీ అధినేత చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి అన్నారు. నంద్యాల జిల్లా పాణ్యం మండలం,భూపనపాడు గ్రామంలో కార్యకర్త బొనిగేని శివరాముడు కుటుంబాన్ని పరామర్శించిన అనంతరం కార్యకర్తలను ఉద్దేశించి నారా భువనేశ్వరి మాట్లాడుతూ తెలుగుదేశంపార్టీ కార్యకర్తలను గత ఐదేళ్లుగా అక్రమ కేసులు, దాడులు, హత్యలతో వైసీపీ ప్రభు త్వం ఇబ్బందులకు గురిచేస్తూనే ఉందని మండిపడ్డారు. వైసీపీ ఎన్ని ఇబ్బందులు పెట్టినా, చివరకు జైళ్లకు పంపినా ఎక్కడా వెనక్కి తగ్గకుండా తెలుగుదేశంపార్టీ కార్యకర్తలు వెన్నుచూపని వీరుల్లా పోరాడుతున్నారు. పార్టీ కార్యకర్తల రుణాన్ని మా కుటుంబం ఎప్పటికీ తీర్చుకోలేదన్నారు. రానున్న ఎన్నికల యుద్ధంలో టీడీపీ కార్యకర్తలు, రాష్ట్ర ప్రజలు దుర్మార్గపు ప్రభుత్వంతో సై అంటే సై అన్నట్లు పోరాడాలని పిలుపు ఇచ్చారు.



## నిజం గెలవాలి నేటి షెడ్యూల్..

ఉదయం 10:00 - నంద్యాల్ ఎస్.ఎన్. ఫంక్షన్ హాల్ నుండి పర్యటన ప్రారంభం.

10:25-నంద్యాల నియోజకవర్గం, నంద్యాల పట్టణం 34వ వార్డు వెంకటాచలం కాలనీలో కార్యకర్త కుటుంబానికి పరామర్శ.

11:00- నంద్యాల నియోజకవర్గం, నంద్యాల పట్టణం 13వ వార్డులో కార్యకర్త కుటుంబానికి పరామర్శ.

11:45-శ్రీశైలం నియోజకవర్గం, మహా నంది మండలం, బుక్కాపురం గ్రామంలో కార్యకర్త కుటుంబానికి పరామర్శ.

మధ్యాహ్నం 12:20-మహానంది దేవాలయంలో ప్రత్యేక పూజలు.

2:25-శ్రీశైలం నియోజకవర్గం,బండిఆత్మకూరు మండలం, నారాయణపురం గ్రామంలో కార్యకర్త కుటుంబానికి పరామర్శ.

2:50-శ్రీశైలం నియోజకవర్గం, బండి ఆత్మకూరు మండలం, నారాయణపురం గ్రామంలో కార్యకర్త కుటుంబానికి పరామర్శ.

3:45 - నంద్యాల పట్టణం ఎస్.ఎన్.ఫంక్షన్ హాల్‌లో బస.

# సోషల్ మీడియాలో వైసీపీ తప్పుడు పోస్టులు

- పేదల వ్యతిరేకులంటూ మోదీ, చంద్రబాబు, పవన్‌పై దుష్ప్రచారం
- బాధ్యులపై చర్యలు తీసుకోవాలి
- సీఈఓకు వర్ల రామయ్య ఫిర్యాదు



అమరావతి(చైతన్యరథం): ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తూ సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తున్న వైసీపీ నేతలపై చర్యలు తీసుకోవాలని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి (సీఈఓ) ముకేష్ కుమార్ మీనాను కలిసి వినతి పత్రం అందజేశారు. అనంతరం వర్ల రామయ్య విలేకరులతో మాట్లాడుతూ... వైసీపీ నేతలు సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తూ దొడ్డిదారిన అధికారంలోకి వచ్చేందుకు ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. ప్రధాని మోదీ, చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ ఫొటోలు వేసి వాళ్లు పేదల వ్యతిరేకులు అన్నట్టుగా తప్పుడు ప్రచారం చేస్తున్నారు. వైసీపీ నేతలు సిగ్గు, బుద్ధి లేకుండా వ్యవహరిస్తున్నారు. దేశంలోకెల్లా అత్యంత ధనవంతుడైన ముఖ్యమంత్రి జగన్ రెడ్డి. 2004లో జగన్ రూ. 2 లక్షల ఆస్తి ఉంటే.. నేడు ఇన్ని వేల కోట్లు ఎలా సంపాదించారు? ఇంత తక్కువ కాలంలో ఇన్ని వేల కోట్లు సంపాదించిన వారు జగన్ కాకుండా దేశంలో మరెవరైనా ఉన్నారా? దొడ్డిదారిన అక్రమంగా, అవినీతితో వేల కోట్లు కూడబెట్టారు. రాష్ట్ర ప్రజల కళ్లు కప్పి కోట్లు ఎలా కూడబెట్టాడో జగన్ ముందు చెప్పాలి. అంతే తప్ప తప్పుడు ప్రచారం చేస్తే సహించేది లేదు. టీడీపీ ఎప్పుడూ పేదల పక్షమే. పేదల ఆకలి తీర్చడానికి రూ. 2 కే కిలో బియ్యం పథకం ప్రవేశపెట్టిన పార్టీ టీడీపీ. పేదలకు పక్కా ఇళ్లు కట్టించిన, పేద పిల్లల్ని విదేశాల్లో చదివించిన ఘనత టీడీపీదే. కానీ మోదీ, చంద్రబాబు, పవన్ ఫొటోలు వేసి వీళ్లు పేదల వ్యతిరేకులు అంటూ సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తున్నారు. నైతిక విలువలు ఉన్నవారెవరూ ఇలా వ్యవహరించరు. వచ్చే ఎన్నికల్లో వైసీపీని విసిరికొట్టడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారు. అందుకే దొడ్డిదారిన అధికారంలోకి రావాలని ప్రయత్నిస్తున్నారు. సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం ద్వారా అధికారంలోకి రావాలనే తప్పుడు ప్రయత్నాలు మానుకోవాలి. పింఛన్లు ఇవ్వటం చేతకాక శవ రాజకీయాలు చేస్తున్నారు. మంత్రి జోగి రమేష్ చనిపోయిన శవం దగ్గరకెళ్లి దాన్ని లేపి తీసుకెళ్లి శవరాజకీయం చేయాలని చూశారు. మృతుని బంధువులు చివాట్లు పెట్టడంతో పలాయనం చిత్తగించాడు. పేర్ని నాని తెగిన గాలిపటంలా ఏది పడితే అది మాట్లాడుతున్నారు. కొడాలి నాని ఎన్నికల ముందు దళిత వాడల్లోకి వెళ్లి వాళ్ల సమస్యలు పరిష్కరిస్తున్నట్టు డ్రామాలు మొదలెట్టాడు. వారి నాటకాలు నమ్మేందుకు ప్రజలు సిద్ధంగా లేరు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా వైసీపీ నేతల్ని జుట్టు పట్టుకుని విసిరి కొట్టేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారు. సోషల్ మీడియాలో తప్పుడు పోస్టులు పెట్టినవారిపై, దీనికి కారణమైన సీఎం జగన్ పైన కూడా పోలీసులు కేసు నమోదు చేయాలని వర్ల రామయ్య డిమాండ్ చేశారు. ఈసీని కలిసినవారిలో టీడీపీ నేతలు బుచ్చి రాంప్రసాద్, బందారు వంశీ, కోడూరి అఖిల్, తదితరులు ఉన్నారు.

### వెబ్‌సైట్‌లో తప్పుడు ప్రచారం

వైసీపీ వారు www.tdpagainstpoor.com అనే పేరుతో వెబ్‌సైట్ క్రియేట్ చేసి టీడీపీ నేతల పరువుకు నష్టం కలిగించే విధంగా తప్పుడు, ప్రచారం వ్యాప్తి చేస్తున్నారని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి (సీఈఓ)కు వర్ల రామయ్య ఫిర్యాదు చేశారు. ఎన్నికల నియమావళికి విరుద్ధంగా సామాజిక మాధ్యమాల్లో పోస్టింగులు పెడుతున్నారు. భారత ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం వాక్, భావవ్యక్తీకరణ స్వేచ్ఛకు పరిమితులున్నాయి. నైతిక హద్దులను దాటరాదని, వక్రీకరణల ఆధారంగా ఇతర పార్టీలు, కార్యకర్తలపై విమర్శలు చేయరాదని ఎన్నికల సంఘం నిబంధనలు స్పష్టంగా చెబుతున్నాయి. దురుద్దేశంతో ఎన్నికల నియమావళిని ఉల్లంఘిస్తూ వైసీపీ పోస్ట్ చేసిన వీడియోను లేఖకు జత చేసి, దీనిపై తగు చర్యలు తీసుకోవాలని వర్ల రామయ్య అభ్యర్థించారు.

### శవంతో ప్రచారానికి జోగి యత్నం

కృష్ణా జిల్లా పెనమలూరులో వైసీపీ అభ్యర్థి జోగి రమేష్ వృద్ధురాలి శవాన్ని అడ్డుపెట్టుకుని టీడీపీ అధినేత చంద్రబాబును నిందిస్తూ ఎన్నికల ప్రచారం చేసుకునేందుకు ప్రయత్నించారని, ఆయనపై చర్యలు తీసుకోవాలని సీఈఓకు వర్ల రామయ్య ఫిర్యాదు చేశారు. పెనమలూరులో 80 ఏళ్ల వృద్ధురాలు వజ్రమ్మ మరణంపై మంత్రి జోగి రమేష్ దుష్ప్రచారం చేస్తున్నారని వర్ల లేఖ రాశారు. వృద్ధురాలి శవం దగ్గర వాలిపోయిన జోగి.. చంద్రబాబు నాయుడుకు వ్యతిరేకంగా నినాదాలు చేయాలని ఆమె బంధువులను కోరడం దుర్మార్గం. మృతదేహాన్ని చంద్రబాబు నాయుడి ఇంటికి తీసుకెళ్లేలా బంధువులను ప్రభావితం చేసేందుకు ప్రయత్నించాడు. ఎన్నికల సమయంలో రాజకీయ ఉద్దేశ్యంతో శవాన్ని ప్రచారానికి వినియోగించుకోవాలని చూశాడు. వృద్ధురాలి బంధువులు ఆగ్రహం వ్యక్తం చేయడంతో వెనక్కుతగ్గాడు. మరణించిన వారిని కూడా వదలకుండా రాజకీయ ప్రచారానికి వాడుకోవాలని చూడటం నీచం. ఎన్నికల నియమావళికి విరుద్ధం. జోగి రమేష్‌పై తగు చర్యలు తీసుకోవాలని సీఈఓను వర్ల రామయ్య కోరారు.

### కోడ్ ఉల్లంఘిస్తున్న కొడాలి

గుడివాడ అసెంబ్లీ నియోజకవర్గ వైసీపీ అభ్యర్థి కొడాలి నాని యథేచ్ఛగా ఎన్నికల నిబంధనలను ఉల్లంఘిస్తున్నారని సీఈఓకు వర్ల రామయ్య ఫిర్యాదు చేశారు. గుడివాడలోని గుడ్‌మెన్‌పేట ఎన్నికల ప్రచారంలో నానిని ఇళ్ల పట్టాల విషయంలో ప్రజలు ప్రశ్నించారు. దీంతో నాని అర్హులైన వారికి వెంటనే పాత తేదీలతో ఇళ్లపట్టాలు మంజూరు చేయాలంటూ ఆర్‌డీఓ పద్మావతికి ఫోన్ చేసారు. ఆర్.డీ.ఓ పద్మావతి నాని ఆదేశాలను తిరస్కరించి ఫోన్ పెట్టేశారు. రాజకీయ లబ్ధి కోసం పాత తేదీలతో ఇళ్ల పట్టాలు ఇవ్వాలనడం దుర్మార్గం. ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించడమే. కొడాలి నానిపై తగు చర్యలు తీసుకోవాలని సీఈఓను వర్ల రామయ్య కోరారు.

# రాజకీయ లబ్ధికోసం అవ్వాతాతలను రోడ్డుకీడ్చిన జగన్

- ఎన్నికల కోడ్ ఉల్లంఘించిన సజ్జలపై క్రిమినల్ కేసు పెట్టాలి
- పింఛన్ దారుల మరణాలకు సీఎస్, అధికారులు జవాబు చెప్పాలి
- వృద్ధులతో పరిహాసాలు క్రూరత్వం
- మాజీమంత్రి దేవినేని ఫైర్

అమరావతి(చైతన్యరథం): రాజకీయ లబ్ధికోసం అవ్వాతాతలను జగన్ రోడ్డుకీడ్చారని టీడీపీ సీనియర్ నాయకుడు మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వర రావు మండిపడ్డారు. మంగళగిరిలోని తెలుగుదేశంపార్టీ జాతీయ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల కోడ్ ఉల్లంఘించిన ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డిపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. కోట్ల రూపాయల ప్రభుత్వ సొమ్ము జీతంగా దిగమింగుతూ.. సజ్జల శవరాజకీయాలకు పాల్పడుతున్నాడు. ప్రభుత్వ పదవిలో ఉండి ఏమాత్రం సిగ్గులేకుండా వైసీపీకి వత్తాసు పలుకుతున్నాడు. ప్రభుత్వ సలహాదారునిగా ఉన్న సజ్జలకు ఎన్నికల కోడ్ వర్తించదా? సజ్జల బ్రోకర్ పనులు మానుకోవాలి. గతంలో చంద్రబాబు ముందు జాగ్రత్తతో నిధులు అందుబాటులో ఉంచి పింఛన్‌లను అందించేవారు. అసలు పింఛన్ల ప్రవేశపెట్టిన చరిత్ర తెలుగుదేశానిదే. పింఛన్లు ఇవ్వడానికి బ్యాంకుల్లో డబ్బులు ఉంచాలని వైసీపీ ప్రభుత్వానికి తెలియదా? మార్చి 30, 31 తేదీల్లో రూ.14 వేల కోట్లు అస్మదీయులకు, సొంత కాంట్రాక్టర్ల కోసం డ్రా చేశారు. దీంతో పింఛన్లకు సరిపడా నిధులు లేకపోవటంతో పంపిణీలో జాప్యం జరుగుతోంది. ఎండల్లో పలుమార్లు తిరగలేక వృద్ధులు ప్రాణాలు కోల్పోతున్నారు. ఈ పింఛన్ మరణాలకు కారణం... ఫైనాన్స్ సెక్రటరీ రావత్, సీఎం పేషీ అధికారి ధనుంజయ్‌రెడ్డి, సెర్ప్ సీఈవో మురళీధర్‌రెడ్డి, పంచాయతీరాజ్ సెక్రటరీ శశిభూషణ్, చీఫ్ సెక్రటరీలే. పింఛన్లు ఇంటికి వెళ్లి ఇచ్చే యంత్రాంగం ఉన్నా జగన్ కనుసన్నల్లో పని చేస్తున్న చీఫ్ సెక్రటరీ,అధికారులు కూడబలుక్కుని సచివాలయాల వద్దనే పింఛన్ పంపిణీ చేయాలనే నిర్ణయం తీసుకుని వృద్ధులమరణాలకు కారణమయ్యారు. పండుటాకులపై పగబట్టారు. మీరు ఐఏఎస్ ఉద్యోగాలు వెలగబెడుతున్నది ఈ నీచరాజకీయాల కోసమా? జగన్ రెడ్డికి తాబేదారులుగా పనిచేసిన తొమ్మిది మంది అధికారులపై ఈసీ వేటు వేసినా మిగిలిన వారిలో మార్పు రావటం లేదు. పోయిన వృద్ధుల ప్రాణాలు అధికారులు వెనక్కి తీసుకు వస్తారా? ఆ కుటుంబాలకు మీరు ఏం సమాధానం చెబుతారు? పెనమలూరు నియోజకవర్గంలో వృద్ధురాలు చనిపోయి ఆకుటుంబం బాధలో ఉంటే మంత్రి జోగి రమేష్ అక్కడకువెళ్లి శవరాజకీయం చేయబోయాడు. ఊరేగింపులు చేస్తామంటూ బుద్ధి లేకుండా మాట్లాడాడు. ఓట్లే కావాలంటే శవాన్ని తీసుకెళ్లమని జోగిరమేష్‌కు మృతురాలి బంధువులు గడ్డిపెట్టింది జగన్‌కు కనిపించడంలేదా? ఇంతకంటే ఏం చెప్పాలి



జగన్.. శవాలు తీసుకుని పార్టీ కార్యాలయాలకు వస్తారా? బుద్ధిజ్ఞానం ఉందా...ఈ పాపం మీకు తప్పకుండా తగులుతుంది. పింఛన్లపై అవ్వా తాతలతో జగన్ పరిహాసాలాడుతున్నాడు. ఓట్ల కోసం ఇంత నీచ రాజకీయాలు అవసరమా? మానాయకుడు చంద్రబాబుపై జోగి మాట్లాడిన మాటలు గర్హనీయం. వాటిని తీవ్రంగా ఖండిస్తున్నాం... ఎలక్షన్ కమిషన్‌కు ఫిర్యాదు చేస్తాం. ప్రధాని పాల్గొన్న సభ విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులకు ఏ పరిస్థితి వచ్చిందో.. ఇప్పుడు ఈ పింఛన్ మరణాలకు కారకులైన ఈ అధికారులకు కూడా అదే పరిస్థితివస్తుందని దేవినేని హెచ్చరించారు.

### నీలి మీడియాలో అసత్య ప్రచారాలు

వాలంటీర్ల భవిష్యత్ కోసం చంద్రబాబు ఆలోచిస్తుంటే... వాలంటీర్ వ్యవస్థను ప్రతిపక్షాలు ఏదో చేశాయని వైసీపీ నేతలు అభాండాలు వేస్తున్నారు. 2019 ఎన్నికల్లో కూడా ఒక్క ఛాన్స్ పేరుతో ప్రాథేయపడి, కోడికత్తి డ్రామా,బాబాయి హత్యను అడ్డుపెట్టుకు అధికారంలోకి వచ్చారు.ఇవాళ పింఛన్ల కోసం మంచాలమీద వృద్ధులను తీసుకొచ్చి శవరాజకీయాలకు జగన్‌తెరలేపారు. ఈదుర్మార్గాలను రాష్ట్రప్రజలు అర్థం చేసుకుంటున్నారు. కనీసం సచివాలయాల వద్ద తాగునీరు కూడా ఏర్పాటు చేయకుండా పింఛన్ దారులను ఇబ్బంది పెడుతున్నారు. సకాలంలో డబ్బులువచ్చి ఉంటే ఈపింఛన్ మరణాలు సంభవించేవా? దీనికి ఈ జగన్‌రెడ్డి సమాధానం చెప్పాలి, ఈ విషయంపై చీఫ్ సెక్రటరీ మాట్లాడాలి. వైసీపీ తప్పుడు విధానాలతో పింఛన్ దారులను మండుటెండలో తీవ్ర ఇబ్బంది పెట్టి నీలి మీడియాలో అసత్య ప్రచారాలు చేయిస్తున్నారని దేవినేని మండిపడ్డారు.

### సజ్జల రాజీనామా చేయాలి

వివేకా హత్యపై సజ్జల చిలక పలుకులు పలుకుతున్నాడు. అసలు సజ్జల వెంటనే ప్రభుత్వ సలహాదారు పదవికి రాజీనామా చేయాలి. ఇద్దరు చెల్లెళ్లు అడుగుతున్న ప్రశ్నలకు జగన్ సమాధానం చెప్పాలి...బాబాయ్ హత్య కేసులో ముద్దాయిలను పక్కన పెట్టుకుని జగన్ తిరుగుతుంటే.. సజ్జల ఇంకా సన్నాయి నొక్కులు నొక్కుతున్నాడని దేవినేని ధ్వజమెత్తారు.

## విద్యార్థుల సంఖ్య తగ్గితే

# విద్యాకానుక ఖర్చు ఎందుకు పెరిగింది?

- **పాఠశాల విద్యాశాఖలో చిత్రవిచిత్రాలతో ప్రయోగాలు**
- **గత 5 ఏళ్లల్లో ప్రభుత్వ పాఠశాలలు వీడిన 5.70 లక్షల విద్యార్థులు**
- **వైసీపీ కార్యకర్తలా మారిన విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ**
- **టీడీపీ నేత నీలాయపాలెం విజయ్‌కుమార్ విమర్శలు**

అమరావతి (చైతన్యరథం): గత ఐదేళ్ల నుంచి పాఠశాల విద్యాశాఖలో జరిగిన చిత్రవిచిత్రాలు ఏ శాఖలోను జరగలేదు, అవినీతి, అస్తవ్యస్థ విధానాలతో చిన్నపిల్లలపై రకరకాల ప్రయోగాలు చేశారని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి నీలాయపాలెం విజయ్ కుమార్ విమర్శించారు. విద్యార్థులు హోంవర్కు చేశారా లేదా తెలుసుకునేందుకు వారి ఇళ్లకు వెళ్లి చూడాలని చెప్పే ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రవీణ్ ప్రకాష్.. ఆ శాఖలో జరుగుతున్న అవినీతిని పట్టించుకోరా అని ప్రశ్నించారు. ఆయన పక్కా వైసీపీ కార్యకర్తలా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. మంగళగిరిలోని టీడీపీ జాతీయ కార్యాలయంలో గురువారం జరిగిన విలేకరుల సమావేశంలో విజయ్‌కుమార్ మాట్లాడుతూ విద్యాశాఖలో బహు విచిత్రాలు జరుగుతున్నాయన్నారు. ఎక్కడైనా విద్యార్థుల సంఖ్య తగ్గితే ఖర్చు తగ్గుతుంది.. కానీ ఆంధ్రప్రదేశ్‌లో విద్యాశాఖలో మాత్రం విద్యార్థులు తక్కువయ్యే కొద్ది విద్యా కానుక ఖర్చు పెరిగిపోతోందన్నారు. ఢిల్లీలో 30 మంది సిబ్బంది కూడా లేని ఇంగ్లీష్ ఎడ్జ్ ప్రైవేట్ లిమిటెడ్ అనే సంస్థకు టోఫెల్ శిక్షణ కాంట్రాక్ట్ ఇచ్చేశారు. తమిళనాడు న్యూస్‌ప్రింట్ లిమిటెడ్ అనే తమిళనాడు ప్రభుత్వ సంస్థకు రూ.200 కోట్లు బాకీ పడి, తెలుగు గంగ ద్వారా నీళ్లు ఇస్తున్నారు కాబట్టి ఆబాకీ కింద ఈ డబ్బులు చెల్లేసు కోమంటున్నారు. విద్యాకానుకలో రూ.1,000కోట్ల టెండర్లు పాత కాంట్రాక్టర్లకు ఇచ్చేశారు. రూ.1,000 కోట్ల టెండర్ వేసినప్పుడు న్యాయ సమీక్షకు ఎందుకు పోలేదని ప్రశ్నిస్తే రూ.1000 కోట్లు టెండర్‌ను విడగొట్టి 19 మంది కాంట్రాక్టర్లకు రూ.100 కోట్లకు దాటకుండా ఇచ్చేశారు. విద్యార్థుల నమోదులో నూరు శాతం గ్రాస్ రేషియో నిష్పత్తి తగ్గకుండా చూస్తానని ప్రవీణ్ ప్రకాష్ రాజకీయ నాయకుడి మాదిరి శపథాలు చేశారు. గత 5 ఏళ్లల్లో 5.70 లక్షల మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల నుంచి ప్రైవేటు పాఠశాలలకు తరలిపోవడం మాత్రం ఆయనకు కనపడలేదు. స్కూళ్లకు రంగులు కొట్టి రూ.1,800 కోట్లు కొట్టేశారు. సీబీఎస్ఈ అని కొంతకాలం ఊగారు. మళ్లీ ఇప్పుడు ఐబీ అంటున్నారు. వరల్డ్ బ్యాంక్ సాల్ట్ ఒప్పందం పేరతో 4,700 పాఠశాలలు మూసివేశారు. బైజూస్ పేరుతో ట్యాబ్‌ల కుంభకోణం చేశారని మళ్లీ ఐబీ అంటున్నారని విజయ్ కుమార్ విమర్శించారు.



### టోఫెల్‌పై మోసం

విద్యా కానుకకు 2021-22లో 45 లక్షల మంది విద్యార్థులకు రూ.789 కోట్లు ఖర్చు చూపించిన ప్రభుత్వం 2023-24లో 39 లక్షల మంది విద్యార్థులకు రూ.1,042 కోట్లు ఖర్చు చూపిస్తున్నారు. విద్యార్థుల సంఖ్య తగ్గినప్పుడు ఖర్చు తగ్గాల్సింది పోయి ఎందుకు పెరిగింది? అంటే రూ.270 కోట్లు అడ్డంగా దోచేశారు. రూ.1,042 కోట్ల టెండర్ పాత కాంట్రాక్టర్లకే ఇచ్చేశారు. ఈ అవినీతి ప్రవీణ్ ప్రకాష్‌కి కనిపించడం లేదా? ఒక ప్రిన్సిపల్ సెక్రటరీకి తెలియకుండా ఇంత పెద్ద కాంట్రాక్ట్ అప్పగిస్తారా? టోఫెల్ కి విద్యార్థులందినీ సన్నద్ధం చేస్తున్నామని సీఎం జగన్ రెడ్డి అనేక సార్లు చెప్పారు. లిక్విడ్ ఇంగ్లీష్ ఎడ్జ్ ప్రైవేటు లిమిటెడ్ అనే సంస్థ ఢిల్లీలో ఉంది. ఈ సంస్థకు 34 మంది ఉద్యోగులే ఉన్నారు. టోఫెల్‌పై శిక్షణ కాంట్రాక్ట్‌ను కంపెనీకి అప్పగించారు. ఎంపిక చేసిన టీచర్లకు ఇప్పటికే టోఫెల్ ట్రైనింగ్ ఇచ్చేశారని, విద్యార్థులందరూ టోఫెల్‌కి సిద్ధంగా ఉన్నారని ముఖ్యమంత్రి, అధికారులు చెబుతున్నారు. లిక్విడ్ ఇంగ్లీష్ ఎడ్జ్ ప్రైవేటు లిమిటెడ్ సంస్థ వెబ్ సైట్ ని చూస్తే బండారం మొత్తం బయటపడుతుంది. నలుగురికి శిక్షణ ఇచ్చేసి అందరికీ ఇచ్చేశామంటూ పిల్లల తల్లితండ్రులను మోసం చేస్తున్నారు. దేశ విదేశాల్లో నేడు ఏపీ విద్యార్థులు ప్రతిభ చూపిస్తున్నారంటే అందుకు గతంలో తెలుగుదేశం పార్టీ వేసిన పునాదే కారణం. టీడీపీ ఎప్పుడు అధికారంలో ఉన్నా విద్యార్థులకు పెద్ద పీట వేస్తుందని విజయ్ కుమార్ స్పష్టం చేశారు.

---

## వర్ల ఫిర్యాదులకు

# ఈసీ స్పందన

**- అప్పిరెడ్డికి, జోగి రమేష్‌కు నోటీసులు**

అమరావతి(చైతన్యరథం): టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య ఫిర్యాదులపై స్పందించిన రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి(సీఈఓ) ముఖేష్ కుమార్ మీనా వైసీపీ ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డికి, పెనమలూరు వైసీపీ అభ్యర్థి జోగి రమేష్‌కు నోటీసులు జారీ చేశారు. పేదలకు అందుతున్న మంచిని నిలిపేశారని, వాలంటీర్ల సేవల నిలిపివేతతో పేదోడి నోటి కూడు లాగేశారని టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడిపై దుష్ప్రచారం చేస్తూ వైసీపీ అధికారిక ట్విట్టర్‌లో చేసిన పోస్ట్ పై సీఈఓకు ఈ నెల 1న వర్ల రామయ్య ఫిర్యాదు చేశారు. వైసీపీ అధికారిక ట్విట్టర్‌లో చంద్రబాబుపై చేసిన పోస్ట్ దురుద్దేశంతో కూడుకున్నదని, ఎన్నికల నియమావళికి విరుద్ధ మని ఎన్నికల సంఘం ధృవీకరించింది. దీనిపై అప్పిరెడ్డికి నోటీసులు జారీ చేసింది. నోటీసు అందిన 48 గంటల్లో వివరణ ఇవ్వాలని ఈసీ పేర్కొంది.

చంద్రబాబు నాయుడే కోర్టులో పిటిషన్ వేసి పింఛన్లు ఆపారంటూ ఎన్నికల ప్రచారంలో జోగి రమేష్.. అసత్య, తప్పుడు ప్రచారం చేస్తున్నాడని వర్ల రామయ్య సీఈఓకు ఫిర్యాదు చేశారు. చంద్రబాబు నాయుడు వల్లే పింఛన్లు ఆగాయంటూ ప్రచారం చేయాలని వాలంటీర్లకు జోగి రమేష్ చెబుతున్న వీడియోను ఎన్నికల సంఘానికి అందజేశారు. వీడియోను ఆధారంగా చేసుకుని జోగి రమేష్‌కు సీఈఓ నోటీసులు జారీ చేశారు. నోటీసు అందిన 48 గంటల్లో జోగి రమేష్ వివరణ ఇవ్వాలని నోటీసులో పేర్కొన్నారు.

## లాభాల్లో ముగిసిన మార్కెట్లు

***351 పాయింట్లు లాభపడ్డ సెన్సెక్స్***

***80 పాయింట్లు పెరిగిన నిఫ్టీ***

ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్లు గురువారం లాభాల్లో ముగిశాయి. ఉదయం లాభాల్లో ప్రారంభమైన మార్కెట్లు వెంటనే నష్టాల్లోకి జారుకున్నాయి. ఆ తర్వాత కొనుగోళ్ల మద్దతుతో మళ్లీ లాభాల్లోకి మళ్లాయి. ట్రేడింగ్ ముగిసే సమయానికి సెన్సెక్స్ 351 పాయింట్ల లాభంతో 74,228కి చేరుకుంది. నిఫ్టీ 80 పాయింట్లు పెరిగి 22,515 వద్ద స్థిరపడింది.

---

## పండుటాకుల పింఛన్లపైనా

# జగన్‌రెడ్డి శవ రాజకీయాలు

**-అవ్వాతాతల ఇబ్బందులకు ముఖ్యమంత్రే బాధ్యుడు**

**-అబద్ధాల మంత్రి జోగి రమేష్‌పై ఈసీ చర్యలు తీసుకోవాలి**

**- ధ్వజమెత్తిన టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి మాణిక్యరావు**



అమరావతి(చైతన్యరథం): 2019లో సొంత బాబాయిని హత్య చేయించి దానిని చంద్రబాబుపైకి నెట్టిన జగన్ రెడ్డి నేడు అవ్వాతాతల్ని చంపి ఆ నెపాన్ని కూడా చంద్రబాబుపైకి నెట్టి శవ రాజకీయం చేస్తున్నాడని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి పిల్లి మాణిక్యరావు విమర్శించారు. తండ్రి శవాన్ని పక్కన పెట్టుకుని సంతకాలు సేకరించిన జగన్ రెడ్డికి శవ రాజకీయాలు అలవాటుగా మారాయని ధ్వజమెత్తారు. మంగళగిరిలోని టీడీపీ జాతీయ కార్యాలయంలో గురువారం మాణిక్యరావు విలేకరులతో మాట్లాడుతూ ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నా జగన్ రెడ్డి నేర బృందం ఎన్నికల కమిషన్ ఆదేశాలు తుంగలో తొక్కి ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. రాజకీయ లబ్ధి కోసం పింఛన్ల పంపిణీ ఆలస్యం చేసి ఆ నెపాన్ని టీడీపీపైన నెట్టే కుట్ర చేయడం జగన్‌రెడ్డి రాజకీయ దిగజారుడు తనానికి నిదర్శనం. వాలంటీర్లను ఎన్నికల విధులకు దూరంగా ఉండాలని ఈసీ తీసుకున్న నిర్ణయం అమలు చేయాల్సిన బాధ్యత అధికారులపై లేదా? వాలంటీర్లు వైసీపీ కార్యకర్తల్లా పనిచేయడం వల్లే ఈసీ వారిని దూరం పెట్టింది వాస్తవం కాదా? 1.35 లక్షలమంది సచివాలయ సిబ్బంది, గ్రామ కార్యదర్శులు, ఇతర ప్రభుత్వ ఉద్యోగుల ద్వారా పింఛన్లను లబ్ధిదారుల ఇంటి వద్దకు పంపేందుకు జగన్ రెడ్డి ప్రభుత్వం చర్యలు తీసుకోకపోవడం దుర్మార్గం. ప్రభుత్వ ఉద్యోగుల ద్వారా 64 లక్షల మందికి పింఛను ఇప్పించడం పెద్దకష్టమేమీ కాదు. ఒక్కో ఉద్యోగి కేవలం గంటా, రెండు గంటల్లో 44 మందికి పెన్షన్ ఇవ్వొచ్చు. కానీ పెన్షన్ పంపిణీలో ఎన్నికల కమిషన్ ఆదేశాలు పట్టించుకోకుండా జగన్‌రెడ్డి శవ రాజకీయాలు చేస్తున్నాడు. వృద్ధులు, వికలాంగులు, వితంతువులను ఎండలో సచివాలయాలకు తరలించి రాక్షస క్రీడ ఆడుతున్నాడని మాణిక్యరావు మండిపడ్డారు.

### ఈసీ చర్యలు తీసుకోవాలి

పెనమలూరు నియోజకవర్గంలో వజ్రమ్మ అనే 80 ఏళ్ల వృద్ధురాలు పింఛన్ కోసం వెళ్లి ఎండ దెబ్బకు చనిపోయింది. జగన్‌రెడ్డి ఆదేశాలతో మంత్రి జోగి రమేష్ చనిపోయిన వృద్ధురాలి శవంతో రాజకీయం చేయడం సిగ్గుచేటు. శవాన్ని చంద్రబాబు ఇంటి వద్దకు తీసుకెళ్లి ఆందోళన చేద్దామని నీచంగా మాట్లాడిన జోగి రమేష్‌కు మృతురాలి బంధువులు, స్థానికులు తగిన బుద్ధి చెప్పారు. జోగి రమేష్ కు ఓటమి అంతిమ యాత్రను పెనమలూరు ప్రజలు సిద్ధం చేశారు. చంద్రబాబు కోర్టుకు వెళ్లడం వల్లే పెన్షన్ రాలేదని జోగి రమేష్ పచ్చి అబద్ధాలు మాట్లాడటం దుర్మార్గం. దీనిపై ఎలక్షన్ కమిషన్ దృష్టి పెట్టాలి. ఈసీ నిర్ణయాలు మారు మాట్లాడకుండా అమలు చేయాలని జగన్‌రెడ్డి, జోగి రమేష్‌కు తెలీదా? గతంలోనూ వైసీపీ రౌడీ మూకలతో చంద్రబాబు ఇంటిపైకి జోగి రమేష్ వెళ్లి నానా యాగీ చేశాడు. జోగి రమేష్‌పై ఈసీ చర్యలు తీసుకోవాలి. వాలంటీర్లను ఎన్నికల విధులకు ఈసీ దూరం పెడితే మరొకరికి ఆ విధులు అప్పగించడం ప్రభుత్వ బాధ్యత కాదా? జగన్‌రెడ్డి చెప్పినట్లు నడుచుకున్న కొందరు కలెక్టర్లు, ఎస్పీలపై ఈసీ ఇప్పటికే వేటు వేసింది. అధికార పార్టీ తాబేదార్లుగా పనిచేసే అధికారులు ఇకనైనా జాగ్రత్తగా వ్యవహరించాలని మాణిక్యరావు హితవు పలికారు.

### ప్రజలు అర్థం చేసుకున్నారు

ఐదేళ్ల జగన్‌రెడ్డి పాలనలో ఏ ఒక్కరైనా సంతోషంగా ఉన్నారా? జగన్‌రెడ్డి అరాచకపాలనలో తల్లి, చెల్లి అందరూ బాధితులే. మద్యపాన నిషేధం పేరుతో మహిళల మాంగల్యాలు తెంచేశాడు. ఇసుక కుంభకోణాలు చేసి భవన నిర్మాణ కార్మికులను రోడ్డున పడేశాడు. అమరావతి,పోలవరం నిలిపేసి రాష్ట్రభవిష్యత్‌ను నాశనంచేశాడు. ఉద్యోగులను, నిరుద్యోగులను నిండాముంచాడు. అంగన్వాడీ,ఆశా వర్కర్లను ఆదాయ పరిమితి నిబంధన పేరుతో సంక్షేమానికి దూరం చేశాడు.నా ఎస్సీ, ఎస్టీ, నా బీసీ అని పైకి మాట్లాడుతూ ఆచరణలో వారిని కోలుకోలేని దెబ్బ కొడుతున్నాడు. వాలంటీర్లు జగన్‌రెడ్డి కుట్రకు బలి కావద్దు. పండు ముసలివాళ్లను మండు టెండలో తీసుకొస్తుంటే బాధకలుగుతోంది. శవరాజకీయాలు చేస్తూ, శవాలపై పేలాలు ఏరుకుంటూ మరోసారి ముఖ్యమంత్రి కావాలని జగన్‌రెడ్డి పన్నాగాలు పన్నుతున్నాడు. జగన్‌రెడ్డి దుర్మార్గపాలన, కుటిల రాజకీయాలను ప్రజలు అర్థంచేసుకున్నారు. రూ.200 పింఛన్ రూ.2000చేసిన చంద్రబాబుకే ఓటేయాలని ప్రజలు నిర్ణయం తీసేసుకున్నారు. చంద్రబాబు సీఎం కాగానే పింఛన్‌ను ఒకే సారి రూ.4,000కు పెంచి ప్రతినెలా ఒకటో తేదీనే ఇంటి వద్దకే తెచ్చి అందిస్తారని మాణిక్యరావు స్పష్టం చేశారు.

## టూకీగా..

### వైసీపీకి మాజీ ఎమ్మెల్యే ఆమంచి రాజీనామా

చీరాల: ఉమ్మడి ప్రకాశం జిల్లాలో కీలక నేతగా ఉన్న చీరాల మాజీ ఎమ్మెల్యే ఆమంచి కృష్ణమోహన్ గురువారం వైసీపీకి రాజీనామా చేశారు. పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్టు ఓ ప్రకటనలో తెలిపారు. ఈ ఎన్నికల్లో చీరాల నుంచి పోటీచేయాలని ఆయనభావించారు. కానీ చీరాల టికెట్‌ను వైసీపీ అధిష్ఠానం సిట్టింగ్ ఎమ్మెల్యే కరణం బలరాం తనయుడు కరణం వెంకటేష్‌కు కేటాయించింది. అటు, ఆయన గతంలో ఇన్చార్జిగా వ్యవహరించిన పర్చూరు నియోజకవర్గం లోనూ చుక్కెదురైంది. పర్చూరు వైసీపీ టికెట్‌ను యెడం బాలాజీకి ఇచ్చారు. ఈ పరిణామాలతో తీవ్ర నిరుత్సాహానికి గురైన ఆమంచి కృష్ణమోహన్ మద్దతుదారులతో చర్చించి వైసీపీకి గుడ్ బై చెప్పాలని నిర్ణయం తీసుకున్నారు. ఈ నెల 9న ప్రజల సమక్షంలో తదుపరి కార్యాచరణ ప్రకటిస్తానని ఆమంచి వెల్లడించారు. కాగా,ఆమంచి కాంగ్రెస్ పార్టీలో చేరి చీరాల నుంచి పోటీ చేస్తారని ప్రచారం జరుగుతోంది.

### కన్నబాబుకు నిరసన సెగ

**ప్రచారాన్ని అడ్డుకున్న మత్స్యకారులు**

కాకినాడ: కాకినాడ రూరల్ వైసీపీ ఎమ్మెల్యే కురసాల కన్నబాబుకు ఎన్నికల ప్రచారంలో నిరసన సెగ తగిలింది. నేమం గ్రామంలో ప్రచారానికి వెళ్లిన కన్నబాబును మత్స్యకారులు అడ్డుకున్నారు. గ్రామంలో ప్రచారం చేయవద్దని పట్టుబట్టారు. గ్రామ జాలర్ల చేపల చెరువులు ఇతరులకు ఇవ్వడంపై నిరసన వ్యక్తం చేశారు. ఎంత నచ్చచెప్పినా మత్స్యకారులు వినిపించుకోలేదు. చేసేది లేక కన్నబాబు ప్రచారం చేయకుండానే వెనుతిరిగారు.

**కొడాలి నాని అనుచరుడి ఇంట్లో**

### భారీగా చీరలు స్వాధీనం

గుడివాడ: కృష్ణాజిల్లా గుడివాడ వైసీపీ ఎమ్మెల్యే కొడాలి నాని ముఖ్య అనుచరుడి ఇంట్లో టన్నుల కొద్దీ చీరలు లభ్యమయ్యాయి. ముందస్తు సమాచారం మేరకు గుడివాడలోని ఒక ఇంట్లో ఎన్నికల్లో పంపిణీకి సిద్ధంగా ఉంచిన 46 చీరల కట్టలను పోలీసులు గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. విజయవాడకు బుకింగ్ ద్వారా చీరలను గుట్టుగా గుడివాడ తరిలించి, ఒక ఇంట్లో ఉంచారని సమాచారం రావడంతో బుధవారం రాత్రి 11.30 గంటలకు ఘటనాస్థలికి వెళ్లి వాటిని స్వాధీనం చేసుకున్నామని డీఎస్పీ శ్రీకాంత్ తెలిపారు. స్వాధీనం చేసుకున్న చీరల విలువ రూ.30 లక్షల వరకు ఉంటుందన్నారు.

### వేలానికి బుట్టా రేణుక ఆస్తులు

**ఎల్ఐసీ హౌసింగ్‌కు రూ. 340 కోట్ల బకాయిలు**

బుట్టా రేణుక.. కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు వైసీపీ అభ్యర్థి. ఇటీవల ఎమ్మిగనూరులో జరిగిన సభలో ఈమె గురించే ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి .. బుట్టక్క ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రం.. అంటూ చెప్పుకొచ్చారు. అంతంత మాత్రం ఆర్థిక పరిస్థితి ఉన్న బుట్టా రేణుక కంపెనీలు ఏకంగా రూ. 340 కోట్ల మేర బకాయిలు పడటంతో ఆమె ఆస్తులను వేలం వేస్తున్నట్లు ఎల్ఐసీ హౌసింగ్ సంస్థ ప్రకటించింది. రేణుకకు చెందిన 15 ఆస్తులు వేలానికి పెట్టింది. ఆస్తుల రిజర్వు ధర రూ.360 కోట్లుగా నిర్ధారించింది. వచ్చే నెల 6న వేలం జరుగుతుంది. బకాయి పడిన కంపెనీల్లో మెరీడియన్ ఎడ్యుటెక్ సంస్థ, బుట్టా కన్వెన్షన్ సర్వీసెస్, బుట్టా ఇన్‌ఫ్రా సంస్థ ఉన్నాయి.

# బొజ్జల సుధీర్‌రెడ్డిపై హత్యాయత్నం

- తృటిలో తప్పికుంచుకున్న టీడీపీ యువనేత
- దాడికి పాల్పడిన వ్యక్తి వైసీపీ కార్యకర్త మహేష్‌గా గుర్తింపు
- పోలీసులకు అప్పగింత... ప్రాణహాని ఉందని ఆందోళన వ్యక్తం చేసిన సుధీర్‌రెడ్డి



శ్రీకాళహస్తి (చైతన్యరథం): శ్రీకాళహస్తి నియోజక వర్గ టీడీపీ అభ్యర్థి బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డిపై హత్యాయత్నం జరిగింది. గురువారం మున్సిపాలిటీ పరిధిలోని ఐదో వార్డులో సుధీర్‌రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహిస్తుండగా మహేష్‌కుమార్ అనే వైసీపీ కార్యకర్త సుధీర్ రెడ్డిపై కత్తితో దాడి చేసేందుకు ప్రయత్నించాడు. అప్రమత్తమైన టీడీపీ కార్యకర్తలు నిందితుడిని పట్టుకుని చితకబాదారు. అనంతరం పోలీసులకు అప్పగించారు. ఘటనపై సుధీర్‌రెడ్డి స్పందిస్తూ... మహేష్‌కుమార్ అనే వ్యక్తి సెల్ఫీ తీసుకోవడానికి సుధీర్ దగ్గరకు వచ్చిన వెంటనే తనతో తెచ్చుకున్న కత్తితో దాడికి యత్నించాడని, దాడి ఘటనను నుంచి తృటిలో తప్పించుకున్నానని అన్నారు. ఈ ఘటనలో అప్రమత్తమైన టీడీపీ కార్యకర్తలు, నాయకులు అతన్ని పట్టుకొని పక్కకు నెట్టేశారని, అనంతరం టూటౌన్ పోలీసులకు అప్పగించారని అన్నారు. తనపై వైసీపీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూధన్ రెడ్డి హత్య ప్రయత్నం చేయించారని బొజ్జల సుధీర్‌రెడ్డి ఆరోపించారు. తనతో సెల్ఫీ తీసుకోవడా నికి నలుగురు వచ్చారని వారిని కూడా విచారించాలన్నారు. ఈకుట్ర కోణంపై పోలీసులు విచారణ చేయాలని, మహేష్ కుమార్ చంద్రగిరికి చెందిన వ్యక్తి అని తేలిందన్నారు. తిరుమల ఆర్టీసీ డిపోలో మెకానిక్‌గా పనిచేస్తున్నాడని, మద్యానికి అలవాటుపడి కుటుంబాన్ని కూడా పట్టించుకోకపోవడంతో భార్య శ్రీకాళహస్తిలోని పుట్టింటికి వచ్చిందన్నారు. దీంతో మహేష్‌కుమార్ సైతం అత్తగారింటికి చేరి... జులాయిగా తిరుగుతున్నాడని, చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డికి ముఖ్య అనుచరుడిగా మహేష్‌కుమార్ ఉన్నారని సుధీర్‌రెడ్డి తెలిపారు.

## అవనిగడ్డ జనసేన అభ్యర్థిగా బుద్ధప్రసాద్

- రాజంపేటకు అరవ శ్రీధర్
- ముఖ్య నేతలతో చర్చల అనంతరం ప్రకటించిన పవన్



అమరావతి(చైతన్యరథం): కృష్ణాజిల్లా అవనిగడ్డ శాసనసభ స్థానం నుంచి జనసేన అభ్యర్థిగా మండలి బుద్ధప్రసాద్ పేరును ఆ పార్టీ అధినేత పవన్ కల్యాణ్ ప్రకటించారు. అదే విధంగా అన్నమయ్య జిల్లా రైల్వేకోడూరు జనసేన అభ్యర్థిని మార్చారు. ఈ స్థానాలపై పార్టీ ముఖ్యనేతలతో గురువారం పవన్ చర్చించారు. చర్చల అనంతరం అవనిగడ్డలో బుద్ధప్రసాద్ అభ్యర్థిత్వానికి ఆమోదం తెలిపారు. రైల్వేకోడూరు అభ్యర్థిగా యనమల భాస్కరరావు పేరును తొలుత పవన్ ప్రకటించారు. అయితే, ఆయన అభ్యర్థిత్వంపై సర్వేల్లో సానుకూలత వ్యక్తం కాలేదు. మిత్రపక్షమైన టీడీపీ నుంచి కూడా సానుకూలత రాలేదు. ఈ నేపథ్యంలో నియోజకవర్గ జనసేన, టీడీపీ వర్గాలతో చర్చించిన పవన్... రైల్వే కోడూరు అభ్యర్థిని మార్చాలని నిర్ణయం తీసుకున్నారు. ఈ క్రమంలో అరవ శ్రీధర్ ను రైల్వే కోడూరు అసెంబ్లీ నియోజకవర్గ జనసేన అభ్యర్థిగా ప్రకటించారు. అరవ శ్రీధర్ మూడ్రోజుల కిందటే తన అనుచరులతో సహా జనసేనలో చేరారు. అరవ శ్రీధర్ రైల్వే కోడూరు నియోజకవర్గంలోని ముక్కావారిపల్లె గ్రామ సర్పంచ్‌గా ఉన్నారు. పాలకొండ అసెంబ్లీ స్థానానికి సంబంధించిన అభ్యర్థి పేరుపై రెండు రోజుల్లో నిర్ణయాన్ని ప్రకటిస్తారని జనసేన నేతలు తెలిపారు. అభ్యర్థిగా ఎవరు ఉండాలనే అంశంపై పవన్ కల్యాణ్ పార్టీ నాయకులతో చర్చిస్తూ, అభిప్రాయ సేకరణ చేస్తున్నారని చెప్పారు.

## అవినాష్ బెయిల్ రద్దు చేయాలంటూ దస్తగిరి పిటిషన్

*విచారణ చేపట్టిన తెలంగాణ హైకోర్టు*

*తదుపరి విచారణ ఏప్రిల్ 15కి వాయిదా*

హైదరాబాద్: మాజీమంత్రి వివేకా హత్య కేసు నిందితుడు ఎంపీ అవినాష్‌రెడ్డి బెయిల్ రద్దు చేయాలంటూ ఈ కేసులో అప్రూవర్‌గా మారిన నిందితుడు దస్తగిరి దాఖలు చేసిన పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టు గురువారం విచారణ చేపట్టింది. అవినాష్ రెడ్డి కోర్టు షరతులు ఉల్లంఘించాడంటూ దస్తగిరి తన పిటిషన్‌లో పేర్కొన్నాడు. అంతేకాకుండా, తన కుటుంబ సభ్యులను అవినాష్‌రెడ్డి వేధిస్తున్నాడని ఆరోపించాడు. తనకు రూ.20 కోట్లు ఆఫర్ చేసి ప్రలోభాలకు గురిచేసే ప్రయత్నం చేస్తున్నారని దస్తగిరి వివరించాడు. విచారణ సందర్భంగా దస్తగిరి వాదనలను సమర్థిస్తున్నారా.. వ్యతిరేకిస్తున్నారా అంటూ సీబీఐని తెలంగాణ హైకోర్టు ప్రశ్నించింది. అందుకు సీబీఐ స్పందిస్తూ, దస్తగిరి వాదనను సమర్థిస్తున్నామని బదులిచ్చింది. మరి అవినాష్‌రెడ్డి బెయిల్ రద్దుకు సుప్రీంకోర్టును ఎందుకు ఆశ్రయించలేదని సీబీఐని హైకోర్టు ధర్మాసనం ప్రశ్నించింది. అయితే, తమ కంటే ముందే సునీతారెడ్డి సుప్రీంకోర్టుకు వెళ్లారని సీబీఐ సమాధానమిచ్చింది. సుప్రీంలో ఆమె పిటిషన్ పై విచారణ సందర్భంగా తమ వాదనలు వినిపిస్తామని సీబీఐ వివరణ ఇచ్చింది. దస్తగిరి ఫిర్యాదుపై చట్టపరంగా విచారణ జరుపుతున్నామని వెల్లడించింది. వాదనల అనంతరం తెలంగాణ హైకోర్టు దస్తగిరి పిటిషన్ పై తదుపరి విచారణను ఏప్రిల్ 15కి వాయిదా వేసింది.

**వేటు పడిన అధికారుల స్థానంలో**

### కొత్త కలెక్టర్లు, ఎస్పీలను నియమించిన ఈసీ

*- గుంటూరు ఐజీగా సర్వశ్రేష్ఠ త్రిపాఠి*

అమరావతి: మూడు జిల్లాలకు జిల్లా ఎన్నికల అధికారులు (డీఈఓ)గా వ్యవహరించే కలెక్టర్లు, ఐదు జిల్లాలకు ఎస్పీలను కేంద్ర ఎన్నికల కమిషన్ గురువారం నాడు నియమించింది. అలాగే గుంటూరు రేంజ్ ఐజీగా సర్వశ్రేష్ఠ త్రిపాఠిని నియమించింది. కృష్ణా జిల్లా కలెక్టర్‌గా కే.బాలాజీ, అనంతపురం కలెక్టర్‌గా వినోద్‌కుమార్, తిరుపతి కలెక్టర్‌గా ప్రవీణ్ కుమార్‌లను ఈసీ నియమించింది. ప్రకాశం ఎస్పీగా సుమిత్ సునీల్, పల్నాడు ఎస్పీగా గరికపాటి బిందుమాధవ్, చిత్తూరు ఎస్పీగా మణికంఠ చందోలు, అనంతరపురం ఎస్పీగా అమిత్ బర్దార్, నెల్లూరు ఎస్పీగా అరీఫ్ హఫీజ్‌లను ఈసీ నియమించింది. ఈ మేరకు కేంద్ర ఎన్నికల కమిషన్ ఉత్తర్వులు జారీ చేసింది. గురువారం రాత్రి ఎనిమిది గంటల్లోపు ఈ అధికారులు బాధ్యతలు చేపట్టాలని ఈసీ ఆదేశించింది. వైసీపీ నేతలతో అంటకాగి, చట్ట నిబంధనలను నిలువునా పాతరేసి ఇష్టారాజ్యంగా వ్యవహరించారనే ఆరోపణలపై తిరుపతి కలెక్టర్ లక్ష్మీషా, అనంతపురం కలెక్టర్ గౌతమి, కృష్ణా జిల్లా కలెక్టర్ రాజబాబులను ఇటీవలే ఈసీ బదిలీ చేసింది. ఇదే ఆరోపణలపై గుంటూరు రేంజి ఐజీ పాలరాజు, పల్నాడు ఎస్పీ రవిశంకర్ రెడ్డి, అనంతపురం ఎస్పీ అన్బురాజన్, చిత్తూరు ఎస్పీ జాషువా, ప్రకాశం జిల్లా ఎస్పీ పరమేశ్వర్ రెడ్డి, నెల్లూరు ఎస్పీ తిరుమలేశ్వర్ రెడ్డిలను కూడా బదిలీ చేసింది. కొన్ని వారాల్లో ఎన్నికలు జరగనుండగా, వీరిని బదిలీ చేయడం అధికార వర్గాల్లో కలకలం రేపింది. బదిలీ చేసిన వారి స్థానాల్లో కొత్త అధికారులను ఈసీ నియమించింది.

# వృద్ధుల జీవితాలతో జగన్ చెలగాటం

- పింఛన్లపై కుట్ర రాజకీయం
- టీడీపీ అధికార ప్రతినిధి పాతర్ల ధ్వజం

అమరావతి: పింఛన్లపై రాజకీయం చేస్తూ వృద్ధుల జీవితాలతో సీఎం జగన్ రెడ్డి చెలగాటమాడుతున్నారని ఆడుతున్నారని టీడీపీ రాష్ట్ర అధికారి ప్రతినిధి పాతర్ల రమేష్ విమర్శించారు. శవ రాజకీయాలు చేయడం జగన్‌కు అలవాటుగా మారిందన్నారు. పింఛన్లపై వైసీపీ కుట్ర రాజకీయాలు చేస్తోందన్నారు. అమరావతిలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పేదలకు పింఛన్ల విషయంలో వైసీపీ చేస్తున్న కుట్రలను అడ్డుకుంటామన్నారు. వాలంటీర్లను పింఛన్ పంపిణీలో జోక్యం చేసుకోవద్దని మాత్రమే ఈసీ చెప్పిందని, ప్రభుత్వ యంత్రాంగం ద్వారా ఇళ్లవద్ద పింఛన్ చేయవద్దని చెప్పలేదన్నారు. ఈసీ ఆదేశాలను సాకుగా చూపిస్తూ, జగన్ ప్రభుత్వం వృద్ధులను ఇబ్బంది పెడుతోందని రమేష్ విమర్శించారు. ప్రజలను మోసం చేయడం జగన్‌కు అలవాటుగా మారిందని ఆయన విమర్శించారు. జగన్ దగాకోరు రాజకీయాల్ని ప్రజలు అర్థం



చేసుకున్నారన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి రాగానే చంద్రబాబు పింఛన్ రూ. 4 వేలు చేస్తారన్నారు. ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి ఘన విజయం సాధించి చంద్రబాబు ముఖ్యమంత్రి కావడం ఖాయమన్నారు. ఇళ్లవద్ద పింఛన్ ఇవ్వకుండా వృద్ధుల ఉసురు పోసుకుంటున్న ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్‌రెడ్డిని వెంటనే విధుల నుంచి తొలగించాలన్నారు.

# జగన్నాటకం - వాస్తవాలు

## సంక్షేమం పేరుతో బోగస్ ప్రచారం

*ఐదేళ్లుగా సంక్షేమం పేరుతో ప్రజల్ని నిట్టనిలువునా ముంచేసిన కోతల రాయుడు జగన్‌రెడ్డి. అన్నిరకాలుగా పేదల్ని వంచించి, రాష్ట్రాన్ని అప్పులపాలుచేసి, తన ఖజానా నింపుకుంటున్నాడు. టీడీపీ ప్రభుత్వం మొత్తం 7లక్షల కోట్ల బడ్జెట్లో 19 శాతం నిధులు సంక్షేమానికి ఖర్చు పెడితే, 9.40 లక్షల బడ్జెట్లో ఐదేళ్లలో 15శాతం నిధులు కూడా జగన్‌రెడ్డి సంక్షేమానికి ఖర్చుపెట్టలేదు. జగన్‌రెడ్డి మోసపు రత్నాలతో రాష్ట్రంతో పాటు ప్రజలంతా అథ:పాతాళానికి వెళ్లిపోయారు. కేంద్ర ప్రాయోజిత పథకాలకు జగన్ తనపేరు పెట్టుకోవడంతో పాటు తాను ఇస్తున్న సంక్షేమంతో పేదల్ని లక్షాధికారుల్ని చేశానని ఊకదంపుడు ఉపన్యాసాలిస్తున్నాడు. జగన్‌రెడ్డి మాటలకు, వైసీపీ ప్రభుత్వ పనితీరుకి క్షేత్రస్థాయిలో జరుగుతున్న దానికి ఎక్కడా పొంతనలేదు. ఈ ప్రభుత్వం అమలుచేస్తున్న పథకాల తీరుని, 2014 - 19మధ్య టీడీపీ ప్రభుత్వం అమలుచేసిన వాటిని సరిపోల్చి, ఆధారాలతో సహా జగన్‌రెడ్డి మోసకారీ సంక్షేమాన్ని నిరూపించడానికి టీడీపీ సిద్ధం.*



### 1. రూ.2.70 లక్షల కోట్ల డీబీటీలో సగానికి పైగా కేంద్ర ప్రభుత్వ నిధులే.

◆ సంక్షేమ పథకాలకు జగన్‌రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన నిధులలో అధిక భాగం కేంద్ర ప్రభుత్వం ఇచ్చినవే.

ఉదా:- 89 లక్షల రేషన్ కార్డులకు సరుకులు కేంద్రం ఇస్తుండగా, రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్నది 63 లక్షల కార్డులకు మాత్రమే. కరోనా సమయంలో పేదలకివ్వమని కేంద్రం పంపిన 5.65 లక్షల మెట్రిక్ టన్నుల రేషన్ బియ్యం పేదలకు ఇవ్వకుండా జగన్ రెడ్డి బియ్యం మాఫియా తినేసింది.

◆ చంద్రబాబు ప్రభుత్వం రేషన్ షాపుల ద్వారా 8 రకాల సరుకులు సరఫరా చేయగా జగన్‌రెడ్డి బియ్యానికి పరిమితం చేసి పేదల్ని మోసం చేశారు. అన్న క్యాంటీన్లు రద్దు చేశారు. రైతు భరోసాలో రాష్ట్ర వాటా రూ.7,500 మాత్రమే. కేంద్రం రూ.6వేలు ఇస్తున్నది. కాని రూ.13,500 తానే ఇస్తున్నట్టు జగన్‌రెడ్డి అబద్ధాలు చెబుతున్నాడు. ఎవరికో పుట్టిన బిడ్డను నా బిడ్డని చెప్పుకొంటూ మోసం చేస్తున్నాడు.

◆ కేంద్ర పథకమైన జల్ జీవన్ మిషన్ ద్వారా నాటి పంచాయితీ రాజ్ శాఖ మంత్రిగా నారా లోకేష్ నిధులు తెచ్చి వందల కొలది ట్రాక్టర్ల ద్వారా త్రాగు నీటి సమస్య లేకుండా చేశారు. జగన్ రెడ్డి రాష్ట్ర వాటా నిధులివ్వని కారణంగా జల్ జీవన్ మిషన్ నిధులు విడుదల కాక నేడు రాష్ట్రంలో తాగు నీటి సమస్య తీవ్రమైంది.

◆ డీబీటీకి జగన్ ఇస్తున్న నిధుల్లో సగానికిపైగా కేంద్రం ఇస్తున్నవే. అంటే జగన్ రెడ్డి బటన్ నొక్కి ఇచ్చానంటున్న రూ.2.70 లక్షల కోట్లల్లో రాష్ట్ర నిధులు సుమారు 1.35 లక్షల కోట్లు మాత్రమే. రూ.12 లక్షల కోట్ల అప్పుల్లో రూ.1.35 లక్షల కోట్లు పోగా మిగిలిన రూ.10 లక్షల కోట్లు ఎటుపోయాయి? జగన్ రెడ్డి గ్యాంగ్ లూటీ చేసి పేదల కడుపు కొట్టింది.

### 2. కేంద్ర పథకాలు 94 ఉండగా అందులో జగన్‌రెడ్డి 70 పథకాలకు రాష్ట్ర వాటా నిధులు ఇవ్వనందున అవి నిరుపయోగమయ్యాయి.

ఉదా:- కేంద్ర పథకమైన ఎన్ఎస్ఎఫ్‌డీసీ (NSFDC) లాంటి కేంద్ర పథకాలకు చంద్రబాబు ప్రభుత్వం రాష్ట్ర వాటా నిధులు ఇవ్వడం వల్ల కేంద్ర ప్రభుత్వ నిధులు రాబట్టి ఎస్సీ, ఎస్టీలకు ఇన్నోవా కార్లు ఇచ్చాం.

◆ NBCFDC, NHDB, NFDB కేంద్ర పథకాల ద్వారా బీసీలకు చంద్రబాబు ప్రభుత్వం స్వయం ఉపాధి కల్పించింది. కానీ, జగన్‌రెడ్డి ఈ పథకాలకు మ్యాచింగ్ గ్రాంట్స్ ఇవ్వనందున రూ.40 వేల కోట్ల కేంద్ర నిధులు రాకుండా పోయాయి. ఎస్సీ ఎస్టీ బీసీలకు స్వయం ఉపాధి దూరమైంది.

◆ రైల్వే నిర్మాణాలకు రాష్ట్రం భూములు ఇవ్వనందున అభివృద్ధి కుంటుపడింది. విశాఖ రైల్వే జోన్ ఏర్పాటుకు 52 ఎకరాలు ఇవ్వనందున అది కార్యరూపం దాల్చలేదని కేంద్రమే పార్లమెంటులో సమాధానం చెప్పింది. 31 మంది ఎంపీలు ఉన్నా ప్రత్యేకహోదా అడగలేదు. తన అవినీతి కేసుల వల్ల, అవినాష్‌రెడ్డితో చేయించిన వివేకా హత్య వల్ల, కేంద్రం నుండి ఏమీ అడగలేని స్థితి ఏర్పడింది. అభివృద్ధి చేసి సంపద సృష్టించే విధానం కాకుండా.. మితిమీరిన అప్పులు చేసి రాష్ట్రాన్ని దివాళా తీయించారు.

### 3. జగన్ కన్నా చంద్రబాబు ప్రభుత్వమే ఎక్కువ సంక్షేమం అందించింది.

◆ సంక్షేమ పథకాలకు రాష్ట్ర మొత్తం బడ్జెట్‌లో చంద్రబాబు 19 శాతం ఖర్చు చేయగా దానికి జగన్‌రెడ్డి ఖర్చు చేసింది కేవలం 15 శాతం మాత్రమే. ఫీజు రీయింబర్స్ మెంట్ చంద్రబాబు 16 లక్షల మందికి ఇవ్వగా జగన్ దాన్ని 9 లక్షల మందికి కుదించారు.

◆ సున్నా వడ్డీ క్రింద డ్వాక్రా మహిళలకు చంద్రబాబు రూ.5 లక్షల వరకు రుణం అందిస్తే జగన్ దాన్ని రూ.3 లక్షలకు కుదించారు. ఆ రూ.3 లక్షల వరకు వడ్డీ రాయితీ కేంద్రమే భరిస్తోంది. అన్న క్యాంటీన్లు, రైతు రుణమాఫీ, అన్నదాత సుఖీభవ, నిరుద్యోగ భృతి, చంద్రన్న బీమా, పండుగ కానుకలు, విదేశీ విద్య లాంటి 100కి పైగా చంద్రన్న సంక్షేమ పథకాలు జగన్ రద్దు చేశారు.

◆ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సబ్ ప్లాన్ నిధులు రూ.లక్ష కోట్లు దారి మళ్లించారు. దాదాపు 14 లక్షల ఎకరాల అసైన్ మెంట్ భూములు కబ్జా చేశారు. ధరలు, పన్నులు, ఛార్జీలు, అప్పుల బాదుడుతో ఒక్కో కుటుంబంపై రూ.8 లక్షల అధనపు భారం మోపారు.

◆ నవరత్నాల్ని నవ మోసాలు చేసిన పేదల ద్రోహి జగన్. ఈ ద్రోహాన్ని కప్పి పెట్టుకోవడానికి పేదలు.. పెత్తందార్లు అంటూ జగన్నాటకం ఆడుతున్నాడు. క్రూరమైన పెత్తందారుడు జగనే.

### 4. కావాలనే పింఛన్ల పంపిణీ జాప్యం - శవరాజకీయాలకు దిగజారిన జగన్

◆ పింఛన్లకు నిధులు అట్టిపెట్టకుండా మార్చి 16-30 మధ్య రూ.13వేల కోట్ల నిధులు తన సొంత కాంట్రాక్టర్లకు దోచిపెట్టాడు. పింఛన్లకు నిధుల కొరత పెట్టాడు. అవ్వాతాతల్ని ఎండల్లో తిప్పి అందులో ఎవరైనా చనిపోతే దాన్ని విపక్షాలకు అంటకట్టి శవ రాజకీయం చేసి, ఎన్నికల్లో లబ్ధిపొందాలని జగన్ కుట్ర చేశారు.

◆ నాడు ఎన్నికల్లో లబ్ధికి బాబాయి వివేకాను చంపించి శవరాజకీయం చేశారు. కోడి కత్తి డ్రామాలాడి ఎన్నికల లబ్ధి పొంది రాష్ట్రాన్ని దోచుకున్నారు. నేడు జగన్ ధరల బాదుడు, ప్రభుత్వ నిధుల లూటీ, వివేకా హత్యలో తాడేపల్లి కుట్రల నుండి ప్రజల దృష్టిని మళ్లించడానికే పింఛన్ల పంపిణీపై కుట్ర చేశారు. సచివాలయం సిబ్బందిని ఉపయోగించుకొని ఒక్కరోజులోనే పింఛన్ల పంపిణీ చేసి ఉండవచ్చు. ఖజానాలో నిధులుంటే ఏప్రిల్ 1వ తేదీనే పింఛన్లు ఇచ్చివుండొచ్చు. తన కాంట్రాక్టర్లకు రూ.13 వేల కోట్లు దోచిపెట్టడం వల్లే ఏప్రిల్ 1న పింఛన్లు ఇవ్వలేకపోయాడనేది నిజం. ప్రతిపక్షాలు నిలదీసిన తర్వాత.. పింఛన్ల పంపిణీ ప్రారంభమైంది.

### 5. మద్యంలో లక్ష కోట్లు.. ఇసుకలో రూ.50 వేల కోట్లు లూటీ చేసిన జగన్

◆ విషపూరిత మద్యం పోసి 35 లక్షల మంది ఆరోగ్యాలు చెడగొట్టాడు. అందులో 30 వేల మంది ప్రాణాలు పోయి వారి భార్యల మాంగల్యాలు మంటకలిపారు. ఇసుక మాఫియా వల్ల, భారతీ సిమెంట్ ధరలు పెంచడంవల్ల భవన నిర్మాణ రంగం దెబ్బతింది. దీనివల్ల 125 వృత్తులు, వ్యాపారాలు దెబ్బతిన్నాయి. 40 లక్షల మంది భవన నిర్మాణ కార్మికులు ఉపాధి కోల్పోయారు. 63 మంది ఆత్మహత్యలకు పాల్పడ్డారు. లాండ్, శాండ్, వైన్, మైన్, ఎర్రచందనం, గంజాయి, డ్రగ్స్ మాఫియాల ద్వారా జగన్ కుటుంబం రూ.8 లక్షల కోట్లు లూటీ చేసింది.

జగన్ కుటుంబ దోపిడీ వల్ల, మితిమీరిన అప్పుల వల్ల రాష్ట్రం దివాళా తీసింది. రాష్ట్రాన్ని కాపాడుకోవాల్సిన చారిత్రాత్మక ఆవశ్యకత ఏర్పడింది. సంపద సృష్టించి అభివృద్ధి, సంక్షేమం పెంచాలంటే జగన్ దుష్ప్రచారాల్ని, కుట్రల్ని తిప్పి కొట్టాలి. వైసీపీ ఉచ్చులో చిక్కుకోరాదు. చిన్న చిన్న త్యాగాలు చేయాలి. జగన్ దోపిడీ డబ్బుతో, విషపూరిత మద్యంతో, రౌడీ మూకలతో, నీలి మీడియా దుష్ప్రచారంతో వస్తున్నాడు. వీటికి తోడు వివేకా హత్య, కోడికత్తి కుట్ర లాంటి డ్రామాలకు తెర తీస్తాడు. ఈ కుట్రల్ని ఓడించి రాష్ట్రాన్ని కాపాడుకుందాం. మెగా డీఎస్సీపై చంద్రన్న తొలి సంతకం పొందుదాం. కేంద్ర పథకాల ద్వారా నిధులు పంచడానికి, పెట్టుబడులు రాష్ట్రానికి రావడానికి కేంద్ర ప్రభుత్వ తోడ్పాటు అవసరం. మోదీజీ, చంద్రబాబు, పవన్ కల్యాణ్ చెప్పినట్లు జగన్ అవినీతి ప్రభుత్వానికి వ్యతిరేకంగా డబుల్ ఇంజిన్ సర్కార్ ఏర్పాటు చారిత్రక అవసరం.

పుణ్యభూమి నా దేశం నమో నమామి

## సంపాదకీయం

### జగన్ సెల్ఫ్‌గోల్!

[illegible]

## మాటకు మాట



**ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌రెడ్డిని ప్రజలు దేవుడిలా చూస్తున్నారు: మంత్రి రోజా**



[illegible]

# జగన్‌వి అప్పుడూ ఇప్పుడూ..

# శవరాజకీయాలే..!!

[illegible]

-[illegible] ప్రసాద్

[illegible]

# ఆత్మకూరు అభివృద్ధి టీడీపీతోనే సాధ్యం: వేమిరెడ్డి



నెల్లూరు చైతన్యరథం: ఆత్మకూరు నియోజకవర్గం అభివృద్ధి తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని నెల్లూరు ఎన్‌డీఏ ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. ఆత్మకూరులో టీడీపీ, బీజేపీ నాయకులతో నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో ఆత్మకూరు ఎమ్మెల్యే అభ్యర్థి ఆనం రామనారాయణరెడ్డి కలిసి పాల్గొన్నారు. ముందుగా ఆత్మకూరుకు చేరుకున్న వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డికి నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వేమిరెడ్డి మాట్లాడుతూ.. ఆనం ఆధ్వర్యంలోనే అనేక అభివృద్ధి కార్యక్రమాలు ఈ ఆత్మకూరులో జరిగాయన్నారు. ఒక

- ఆత్మకూరుకు పరిశ్రమలు తెచ్చే బాధ్యత నాది
- అనుభవజ్ఞుడైన నాయకుడు ఆనం రామనారాయణరెడ్డి
- చంద్రబాబు నాయుడు సీఎం అయితేనే రాష్ట్రానికి మేలు

అనుభవజ్ఞుడైన నాయకుడు ఆనం రామనారాయణరెడ్డి అని, అలాంటి వ్యక్తి ఆత్మకూరు ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్నారని, తప్పకుండా గెలిపించుకోవాలని కోరారు.

**పరిశ్రమలు తెచ్చే బాధ్యత నాది..**

ఈ ఆత్మకూరు నియోజకవర్గంలో యువత ఉపాధి లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, తప్పకుండా తాను ఎంపీ అయిన వెంటనే ఆత్మకూరుకు కంపెనీలు తెచ్చే బాధ్యత తాను తీసుకుంటానన్నారు. ఇక్కడి యువతకు ఉపాధి కల్పనే లక్ష్యంగా పనిచేస్తామని స్పష్టం చేశారు. అనేక మంది యువత ఇతర ప్రాంతాలకు వలస వెళుతున్నారని, ఆ వలసలను కూటమి ప్రభుత్వం కట్టడి చేస్తుందని వివరించారు. చంద్రబాబు అంటే ఒక బ్రాండ్ అని, ఆ బ్రాండ్ పేరు వింటేనే రాష్ట్రానికి పరిశ్రమలు క్యూ కడతాయన్నారు. అలాంటి వ్యక్తి సీఎం అయితే రాష్ట్రం బాగుపడుతుందని వివరించారు. కాబట్టి ప్రతి ఒక్కరూ ఈ ఎన్నికల్లో కష్టపడి పనిచేసి ఎమ్మెల్యేగా ఆనంని, ఎంపీగా తనను గెలిపించాలని కోరారు.



**పార్టీలో చేరిన 200 మంది నాయకులు..**

అనంతసాగరం గ్రామానికి చెందిన నాయకులు సుబ్బారావు ఆధ్వర్యంలో దాదాపు 200 మంది నాయకులు, కార్యకర్తలు వైసీపీ నుంచి తెలుగుదేశం పార్టీలో చేరారు. వారికి వేమిరెడ్డి, ఆనం పార్టీ కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు వంశీధర్‌రెడ్డి, కర్నాడి అంజనేయరెడ్డి, టీడీపీ నాయకులు కాటంరెడ్డి రవీంద్రరెడ్డి, యానాదయ్య, కిర్రాక్ ఆర్పీ, ఇతర ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సైకోను రాష్ట్రం నుంచి తరిమికొట్టాలి

- వచ్చే ఎన్నికల్లో టీడీపీ కూటమికి పట్టం కట్టండి
- బోడె ప్రసాద్ ఆధ్వర్యంలో పార్టీలోకి చేరికలు



పెనమలూరు (చైతన్యరథం): సైకో పాలన నుంచి రాష్ట్రానికి విముక్తి కలగాలంటే వచ్చే ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వాన్ని తరిమికొట్టాలని నియోజకవర్గ టీడీపీ కూటమి అభ్యర్థి బోడె ప్రసాద్ పిలుపునిచ్చారు. రాష్ట్ర భవిష్యత్తు, యువత భవిత టీడీపీతోనే సాధ్యమన్నారు. జగన్ పాలనలో సామాన్యులు విసిగిపోయారని, ప్రజలు మార్పు కోరుకుంటున్నారని... కాబట్టే టీడీపీ కూటమికి రోజు రోజుకు మద్దతు పెరుగుతోందన్నారు. గురువారం తాడిగడప మున్సిపాలిటీలో పరిధిలోని యనమలకుదురు గ్రామానికి చెందిన పలువురు వైసీపీ కార్యకర్తలు బోడే ప్రసాద్ ఆధ్వర్యంలో టీడీపీలో చేరారు. వారికి ఆయన పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఐదేళ్ల జగన్ పాలనలో రాష్ట్రం సర్వనాశనం అయిందని దోచుకోవడం దాచుకోవడం తప్ప సాధించింది శూన్యమన్నారు. నియంతలా రాష్ట్రంలో ఆటవిక పరిపాలన సాగిస్తున్న జగన్ పాలనకు కాలం చెల్లె రోజు దగ్గరలోనే ఉందని, వచ్చే ఎన్నికల్లో టీడీపీ కూటమి అభ్యర్థులను గెలిపించాలని బోడె ప్రసాద్ కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కార్యకర్తల అభిమానం మరువలేనిది

- టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి షాజహాన్ బాషా



మదనపల్లె చైతన్యరథం: కార్యకర్తల అభిమానం మరువలేనిదంటూ కూటమి ఉమ్మడి అభ్యర్థి షాజహాన్ బాషా పేర్కొన్నారు. ఎన్నికల నేపథ్యంలో మదనపల్లె మండలం కొత్తపల్లె ఎంపీటీసీ సభ్యుడు దేవేంద్ర, ప్రభాకర్ సారథ్యంలో యువత షాజహాన్ బాషాపై ఓ పాటను తయారు చేశారు. ఈనేపథ్యంలో సొంత ఖర్చులతో హైదరాబాద్‌కు వెళ్లి రికార్డింగ్ సెంటర్‌లో గాయకుల చేత పాటను పాడించి రికార్డ్ చేయించారు. ఇందులోభాగంగా గురువారం షాజహాన్ బాషా నివాసం వద్ద ఆయన చేతుల మీదుగా పాటను ఆవిష్కరించారు. అనంతరం పాటను పార్టీ శ్రేణులకు వినిపించారు. ఈ సందర్భంగా షాజహాన్ మాట్లాడుతూ కార్యకర్తల అభిమానం ఎప్పటికీ మరువలేనిదన్నారు. సొంత ఖర్చులతో పాటను తయారు చేయించి ప్రజలకు వినిపించడం ఆనందంగా ఉందన్నారు. ఇలాంటి అభిమానానికి జీవితాంతం రుణపడి ఉంటానని స్పష్టం చేశారు. అయితే నాయకులు, కార్యకర్తలు సైనికుల్లా పనిచేస్తూ..పార్టీని బలోపేతం చేయాలన్నారు. అలాగే 2024 ఎన్నికల్లో తనను ఎమ్మెల్యేగా అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. రాత్రింబవళ్లు పార్టీ కోసం పనిచేస్తూ షాజహాన్ బాషాను ఎమ్మెల్యేగా గెలిపించుకుంటామని కార్యకర్తలు స్పష్టం చేశారు.

## ప్రజాదరణ చూసి ఓర్వలేకే నాపై హత్యా ప్రయత్నం

- వైసీపీ నేతలనుంచి ప్రాణహాని ఉంది
- టీడీపీ నేత బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డి



శ్రీకాళహస్తి (చైతన్యరథం): తనకు వస్తున్న ప్రజాదరణ చూసి ఓర్వలేకనే తనపై హత్యాయత్నం జరిగిందని టీడీపీ నేత బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డి వ్యాఖ్యానించారు. వైసీపీకి చెందిన మహేష్ అనే వ్యక్తి తనతో సెల్ఫీ తీసుకుంటానని దగ్గరకు వచ్చి అతనివద్ద ఉన్న కత్తితో నాపై దాడికి యత్నించాడని, వెంటనే అప్రమత్తమైన తాను అక్కడి నుంచి తప్పించుకోవడం జరిగిందని అన్నారు. అనూహ్యమైన ఘటనతో ఒక్కసారి అందరూ ఉలిక్కిపడ్డారని, దాడికి యత్నించిన వ్యక్తిని టీడీపీ కార్యకర్తలు పట్టుకుని స్థానిక పోలీసులకు అప్పగించారని అన్నారు. వైసీపీ నేతల నుంచి ప్రాణహాని ఉందని వెంటనే రక్షణ కల్పించాలని కోరారు. ఈ ఘటన వెనుక వైసీపీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి హస్తం ఉందని, దీనిపై విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. వైసీపీ ప్రభుత్వ అరాచకాలను ప్రజల్లో ఎండగడుతున్న తనను అంతమొందించాలని చూస్తున్నారని పేదలకు న్యాయం చేయడమే తన లక్ష్యమన్నారు. పెన్షన్ల విషయంలో ప్రభుత్వం శవరాజకీయాలకు పాల్పడుతోందని, రాష్ట్ర ఖజానాలో ఉన్న నిధులను సొంత కాంట్రాక్టర్లకు కట్టబెట్టిన జగన్... సకాలంలో పెన్షన్ల పంపిణీకి నిధులు లేకుండా చేశాడని అన్నారు. నిధులు లేని కారణంగానే పింఛన్ల పంపిణీ ఆగిపోయిందని, అంతేకానీ టీడీపీ వల్లకాదన్నారు. జగన్ రెడ్డికి చిత్తశుద్ధి ఉంటే రాష్ట్రంలోని 1.30 లక్షల మంది సచివాలయ ఉద్యోగులతో వెంటనే ఇంటింటికి పింఛన్ల పంపిణీ కార్యక్రమం చేపట్టాలని బొజ్జల సుధీర్‌రెడ్డి డిమాండ్ చేశారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే రూ.4 వేలు పింఛన్ ఇంటింటికి అందిస్తామన్నారు. నియోజకవర్గంలో ఎక్కడ అభివృద్ధి లేదని, దోచుకోవడం దాచుకోవడమే లక్ష్యంగా సాగుతున్న వైసీపీ పాలనకు చరమగీతం పాడాలన్నారు. వైసీపీ పాలన పోతేనే రాష్ట్రానికి మంచి రోజులు వస్తాయని, టీడీపీతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని బొజ్జల సుధీర్ రెడ్డి వ్యాఖ్యానించారు.

## మైనారిటీ ద్రోహి జగన్మోహన్ రెడ్డి

**అల్లా దయతో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలి - ఇఫ్తార్ విందులో పాల్గొన్న టీడీపీ సీనియర్ నేత ధూళిపాళ్ళ నరేంద్రకుమార్**



పొన్నూరు (చైతన్యరథం): అల్లా దయతో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని వచ్చే ఎన్నికల్లో టీడీపీ కూటమి భారీ మెజారిటీతో విజయం సాధించి అధికారం చేపట్టాలని ఆ భగవంతుడ్ని ప్రార్థించినట్లు టీడీపీ సీనియర్ నేత ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ తెలిపారు. గురువారం నియోజకవర్గంలోని పెదకాకాని మండలం నంబూరు గ్రామంలో టీడీపీ నాయకుడు మెకానిక్ షేఖ ఆసిఫ్ ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ఆయన పాల్గొన్నారు. మొదటిగా ఉపవాస దీక్షా ప్రార్థనలో పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం ఇఫ్తార్ విందులో పాల్గొన్న వారికి స్వయంగా విందు వడ్డించారు. వైసీపీ పాలనలో మైనారిటీలు దగాకు గురైయారని, రంజాన్ తోఫా, దుల్హన్ పథకాలను రద్దు చేయడంతోపాటు మైనారిటీ కార్పొరేషన్ నిధులు దారి మళ్లించి దోచుకున్నారని అన్నారు. వక్ఫ్ బోర్డు భూములను సైతం వైసీపీ నేతలు దోచుకుంటున్నారని మండిపడ్డారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో ప్రజలు అనేక కష్టాలు, ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వచ్చే ఎన్నికల్లో సైకో పాలన పోయి సైకిల్ పాలన రావాలని అల్లాను ప్రార్థించానని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వాలంటీర్ ముసుగులో రాజకీయాలు చేయడం దుర్మార్గం

**టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఇంటింటికి రూ.4 వేల పెన్షన్ - బండారు సత్యనందరావు వెల్లడి**



కొత్తపేట (చైతన్యరథం): వాలంటీర్ ముసుగులో వైసీపీ రాజకీయాలకు పాల్పడుతోందని టీడీపీ నేత బండారు సత్యనందరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. వాలంటీర్లు సంక్షేమ కార్యక్రమాల పంపిణీలో పాల్గొనరాదని ఎన్నికల కమిషన్ చెప్పడంతో వైసీపీ నాయకుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయని, కాబట్టే నీచ రాజకీయాలకు పాల్పడుతోందన్నారు. రాష్ట్రంలోని పింఛనదారులను జగన్ ప్రభుత్వం అనేక ఇబ్బందులకు గురిచేస్తుందని, తక్షణమే సచివాలయ ఉద్యోగులతో పింఛన్ల పంపిణీని పూర్తి చేయాలన్నారు. కొన్నిచోట్ల వృద్ధులు ప్రాణాలు పొగొట్టుకోవడం బాధాకరమని, పింఛన్ల కోసం సచివాలయాల చుట్టూ తిరిగి వృద్ధులు చనిపోతున్నారని అన్నారు. పింఛన్ మరణాలన్నీ ప్రభుత్వ హత్యలేనని, సకాలంలో పింఛన్ల పంపిణీ చేయకుండా వైసీపీ ప్రభుత్వమే అడ్డుకుంటుందన్నారు. రాష్ట్ర ఖజానాలో సరిపడా నిధులు లేవని, ఎన్నికల కోడ్ ను పక్కన పెట్టి మరి తన అనుయాయులకు రూ.13 వేల కోట్లు దోచిపెట్టిన జగన్... పండుటాకులకు ఇచ్చే పింఛన్ డబ్బును తరలించారని అన్నారు. ఈ నెపాన్ని టీడీపీపై నెట్టి రాజకీయ లబ్ధి పొందాలని చూస్తున్నారని, వైసీపీ వికృత క్రీడను ప్రజలు గమనించాలని కోరారు. రూ. 200గా ఉన్న పింఛన్ ను రూ.2,000కి పెంచిన ఘనత చంద్రబాబుదేనని, మరోసారి టీడీపీ అధికారంలోకి వస్తే రూ.3 వేలుగా ఉన్న పింఛన్ ను రూ.4000 పెంచి పేదలను ఆదుకుంటామని అన్నారు.




# కేతి రెడ్డి అవినీతిపైనే మా పోరాటం

**- ఎమ్మెల్యే అవినీతి కోటలు కూల్చడానికే సత్యకుమార్ వచ్చారు**

**- ఆయన్ని గెలిపించడమే నా బాధ్యత.. పరిటాల శ్రీరామ్**

**- ధర్మవరంలో పర్యటించిన ఎన్డీయే కూటమి అభ్యర్థి సత్యకుమార్**

ధర్మవరం (చైతన్యరథం): ఎమ్మెల్యే కేతిరెడ్డి అవినీతి కోటలు కూల్చడానికే సత్యకుమార్ ధర్మవరం వచ్చారని.. టీడీపీ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ పరిటాల శ్రీరామ్ అన్నారు. ఎన్డీయే కూటమి అభ్యర్థి సత్యకుమార్ తొలిసారి ధర్మవరం నియోజకవర్గంలోకి పర్యటించారు. పరిటాల శ్రీరామ్ ఆధ్వర్యంలో ధర్మవరం నియోజకవర్గంలో వందలాది వాహనాలతో భారీ ప్రదర్శన నిర్వహించారు. జిల్లా సరిహద్దు అయిన బత్తలపల్లి మండలం యర్రాయపల్లి గ్రామం వద్ద సత్యకుమార్ కు పరిటాల శ్రీరామ్ తో పాటు టీడీపీ, బీజేపీ నాయకులు ఘన స్వాగతం పలికారు. భారీ గజమాలను సత్యకుమార్‌కు వేసి ఆహ్వానించారు. అక్కడి నుంచి వందలాది వాహనాలతో ప్రదర్శన ప్రారంభమైంది. ఉదయం 10 గంటలకు ప్రారంభమైన ఈ ప్రదర్శన ధర్మవరం చేరుకునేందుకు సాయంత్రం 4గంటలైంది. దారి పొడువునా పూల వర్షం కురిపిస్తూ.. వందలాది మంది బీజేపీ, టీడీపీ కార్యకర్తలు ఈ ప్రదర్శనలో పాల్గొన్నారు. ధర్మవరంలోని ఎన్టీఆర్ సర్కిల్ వద్ద నాయకులు మాట్లాడారు. ముందుగా పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ ధర్మవరం నియోజకవర్గంలో ఎలాంటి పరిస్థితులు ఉన్నాయో సత్యకుమార్ కు బాగా తెలుసన్నారు. అన్ని అంశాలపై అవగాహన చేసుకున్న తర్వాతనే ఆయన నియోజకవర్గానికి వచ్చారన్నారు. ఇక్కడ చేనేతలు, రైతులు, కూలీలు పడుతున్న ఇబ్బందులకు పరిష్కారం దొరకాలంటే.. సత్యకుమార్ ఎమ్మెల్యే కావాల్సిన అవసరం ఉందన్నారు. ఇప్పటికే ఢిల్లీలో ధర్మవరం పేరు వినిపించిందని.. సత్యకుమార్ గెలుపు తర్వాత హస్తినలో ఈ పేరు నిత్యం వినిపిస్తూనే ఉండాలన్నారు. చేనేతల ఇబ్బందుల పరిష్కారం కోసం సత్యకుమార్ కచ్చితంగా చొరవ చూపుతారని అన్నారు. అధికార పార్టీ ఎమ్మెల్యే అరాచకాలకు ఇక తెర పడే సమయం ఆసన్నమైందన్నారు. ఆయన అవినీతి కోటలు రెండు నెలల తర్వాత కూలుతాయన్నారు. ఇక్కడ వ్యాపారంలోకి రాజకీయాలు తీసుకొచ్చి హింసించే వైఖరి ఇక ఉండబోదన్నారు. సత్యకుమార్‌ని గెలిపించాల్సిన బాధ్యత ప్రతి టీడీపీ కార్యకర్త తీసుకోవాలని శ్రీరామ్ పిలుపునిచ్చారు.

### ధర్మవరంలో అన్నీ సెట్ చేస్తా : సత్యకుమార్

ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన ధర్మవరాన్ని ఎమ్మెల్యే కేటురెడ్డి నాశనం చేశారని.. ఇక్కడ లెక్కలన్నీ సెట్ చేస్తానని సత్యకుమార్ అన్నారు. ధర్మవరంలో తొలిరోజే తనకు ఇంతటి స్పందన రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. మీ అభిమానాన్ని గుండెల్లో ఉంచుకుంటానన్నారు. ఇక్కడ బీజేపీ, టీడీపీ, జనసేన కలిసి పని చేస్తాయని.. అందరి సహకారంతో విజయం సాధిస్తానని ధీమా వ్యక్తం చేశారు. ధర్మవరాన్ని అభివృద్ధి చేయడమే తన లక్ష్యమని.. ఇందుకోసం పరిశ్రమలు తీసుకొచ్చే విధంగా చొరవ తీసుకుంటానన్నారు. ముందుగా ఇక్కడ వాతావరణం మారాలని.. దాని కోసం కృషి చేస్తానన్నారు. నేను రాయలసీమ బిడ్డనేనని ఎందులోనూ వెనక్కు తగ్గే ప్రసక్తే లేదని సత్యకుమార్ తేల్చి చెప్పారు.

# వచ్చే ఎన్నికల్లో జగన్‌కు బుద్ధి చెప్పేందుకు క్రైస్తవులు సిద్ధం

**- సూపర్ సిక్స్ పథకాల పోస్టర్‌ను ఆవిష్కరించిన భూపేష్ రెడ్డి**



జమ్మలమడుగు (చైతన్యరథం): క్రైస్తవులకు ప్రత్యేకంగా రూపొందించిన సూపర్ సిక్స్ పథకాల పోస్టర్‌ను కడప పార్లమెంట్ అభ్యర్థి భూ పేష్ రెడ్డి ఆవిష్కరించారు. టీడీపీ క్రిస్టియన్ సెల్ రాష్ట్ర అధ్యక్షులు ఈటె స్వామిదాసు, వైస్ ప్రెసిడెంట్ రమేష్‌రెడ్డి మాట్లాడుతూ... చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు 277 చర్చిలకు రూ.45 కోట్లు ఇచ్చారన్నారు. విదేశవిద్య కింద క్రైస్తవ పిల్లలకు 68 మందికి ఒక్కొక్కరికి 15లక్షలు ఇవ్వడం జరిగిందన్నారు. జెరూసలేమియాత్రకు 2500 మందిని పంపించారని, క్రిస్మస్‌కు క్రిస్మస్ కానుక ఇచ్చేవారని తెలిపారు. మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ చేయడంతో పాటు.. సబ్సిడీ లోన్లు ఇచ్చారని, 4,300 మందికి ఉపాధి పథకాల ద్వారా వారి జీవితంలో వెలుగు నింపారని తెలిపారు. జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత క్రైస్తవులకు అన్ని రంగాలలో తీరని అన్యాయం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వచ్చే ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డికి క్రైస్తవులే బుద్ధి చెబుతారని క్రిస్టియన్స్ రాష్ట్ర అధ్యక్షుడు స్వామి దాసు వ్యాఖ్యానించారు. గతంలో బిజెపితో పొత్తు ఉన్న చంద్రబాబునాయుడు 11సంక్షేమ పథకాలు ఇచ్చాడని, ఇప్పుడు క్రైస్తవులకు సూపర్ సిక్స్ సంక్షేమ పథకాలను కూడా ఇచ్చారని ఈ 17 సంక్షేమ పథకాలను ప్రతి క్రిస్టియన్ గడప గడపకు తీసుకెళ్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు పాల్గొన్నారు.



బనగానపల్లె నియోజకవర్గంలోని చిన్నరాజుపాలెం, జోలపురం గ్రామాలకు చెందిన పలువురు వైసీపీ కార్యకర్తలు టీడీపీ నేత బీసీ జనార్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో టీడీపీలో చేరారు. వారికి ఆయన పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. నియోజకవర్గ అభివృద్ధి టీడీపీతోనే సాధ్యమని వచ్చే ఎన్నికల్లో పార్టీ విజయం సాధించేలా ప్రతిఒక్కరూ కృషి చేయాలని జనార్ధన్ రెడ్డి కోరారు.

# చెవిరెడ్డి అరాచక, కుటుంబ పాలన అంతమే లక్ష్యం!!

**- వైసీపీని వీడి టీడీపీలో చేరిన వైస్ ఎంపీపీ, 100 కుటుంబాలు !!**

**- రూ. 5 వేల కోట్లు దోచిన ఎమ్మెల్యే ఓటమి భయంతో మకాం మార్చారు**

**- గంజాయి బ్యాచ్‌ను అడ్డుకున్న హెడ్ కానిస్టేబుల్ సస్పెన్షన్ దుర్మార్గం**

**- టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని**



చంద్రగిరి (చైతన్యరథం): ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి అరాచక, కుటుంబ పాలన అంతమే లక్ష్యంగా పని చేయాలని చంద్రగిరి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని అన్నారు. గురువారం చిన్నగొట్టిగల్లు మండలం, భాకరాపేటలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన వైస్ ఎంపీపీ సునీతా దామోదరం, 100 వైసీపీ కుటుంబాలు ఆ పార్టీని వీడి తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా పులివర్తి నాని ఆధ్వర్యంలో ఊర్జ రిసార్ట్స్ నుంచి భాకరాపేట గాంధీ విగ్రహం వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. యువత బాణాసంచా, డప్పుల మోతలతో హోరెత్తించారు. భాకరాపేట పురవీధులు పసుపు జెండాలతో రెపరెపలాడింది. అనంతరం జరిగిన బహిరంగ సభలో పులివర్తి నాని మాట్లాడుతూ నాపై నమ్మకంతో పార్టీలో చేరిన వైస్ ఎంపీపీ వారి అనుచరులు, వైసీపీ కుటుంబాలకు ధన్యవాదాలు తెలిపారు. ప్రజా సమస్యలపై వైస్ ఎంపీపీ సునీత దామోదరం ప్రభుత్వ కార్యాలయాలు చుట్టూ తిరిగినా ఏ ఒక్క సమస్యను పరిష్కరించలేదన్నారు. ప్రజలకు సేవ చేయలేనప్పుడు పార్టీలో ఉండి కూడా ఉపయోగం లేదనుకుని వారు వైసీపీని వీడారన్నరు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే స్థానిక నాయకులు ద్వారా చిన్నగొట్టిగల్లు మండలంలోని 13 పంచాయితీల్లో సమస్యలు పరిష్కరిస్తానన్నారు. ఫించన్లు పంపిణీ చేయకపోవడంతో ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి విఫలమయ్యారని విమర్శించారు. ఒక్కో సచివాలయంలో 10 నుంచి 15 మంది సిబ్బంది ఉన్నారు. వారి చేత ఎందుకు ఫించన్లు పంపిణీ చేయించలేదని ప్రశ్నించారు. ప్రజల అవసరాలు, సమస్యలు చూసి అధికారులు పరిష్కారించాలని కోరారు. గతంలో వాలంటీర్ వ్యవస్థ లేకున్న తెలుగుదేశం పార్టీ సకాలంలో ఫించన్లు అందజేసిన విషయాన్ని గుర్తు చేశారు. రెండు సార్లు దామలచెరువు మార్గం ద్వారా యాత్ర చేపట్టిన సిఎం జగన్ మోహన్ రెడ్డి ఇచ్చిన ఏ ఒక్క హామీ నెరవేర్చలేదని ఆరోపించారు. మైనారిటీలు ఎక్కువగా ఉన్న దామలచెరువులో సర్పంచ్ పదవి ఆ సామాజిక వర్గానికి కేటాయిస్తానని, కోల్డ్ స్టోరేజ్, మార్కెట్ నిర్మిస్తానని చెప్పి విస్మరించారన్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఎమ్మెల్యే, ఆయన కుటుంబ సభ్యులు ఎదిగారే తప్ప జెండా మోసిన కార్యకర్తలు అలాగే ఉండిపోయారని అన్నారు. 5 వేల కోట్లు అక్రమ ఆస్తులు కూడగట్టుకున్న ఎమ్మెల్యే చెవిరెడ్డి ఓటమి భయంతో రెండు జిల్లాలు దాటి వెళ్లారని దుయ్యబట్టారు. చంద్రగిరిలో గంజాయి బ్యాచ్ పోలీసులపై దాడికి పాల్పడితే తిరిగి హెడ్ కానిస్టేబుల్ ను సస్పెండ్ చేయించడం దుర్మార్గపు చర్యగా అభివర్ణించారు. ఆ గంజాయి బ్యాచ్ చరిత్ర చూస్తే ఎస్పీకి కూడా పరిస్థితి అర్థమవుతుందని అన్నారు. ఏ అధికారి కూడా ఎమ్మెల్యే ఒత్తిళ్లకు తలొగ్గ కుండా తమ విధులను సక్రమంగా నిర్వర్తించాలని సూచించారు. వైసీపీ ప్రభుత్వంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్న అధికారులకు, నాయకులకు, కార్యకర్తలకు తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని పులివర్తి నాని స్పష్టం చేశారు.

# నంద్యాల అభివృద్ధిపై చర్చకు సిద్ధమా

**- శిల్పాకు సవాలు విసిరిన టీడీపీ నేత ఫిరోజ్**



నంద్యాల (చైతన్యరథం): నంద్యాల అభివృద్ధిపై చర్చకు సిద్ధమా? అని నియోజకవర్గ ఎమ్మెల్యే శిల్పా రవిరెడ్డికి టీడీపీ జిల్లా కార్యదర్శి ఎన్.ఎండి ఫిరోజ్ సవాలు విసిరారు. నంద్యాలలో టీడీపీ హయాంలో చేపట్టిన అభివృద్ధే తప్ప వైసీపీ ఐదేళ్ల పాలనలో చేసింది శూన్యమన్నారు. టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు సతీమణి నిజం గెలవాలని కార్యక్రమంలో భాగంగా నేడు నియోజకవర్గంలో పర్యటిస్తున్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో అందుకు సంబంధించిన ఏర్పాట్లపై గురువారం స్థానిక టీడీపీ కార్యాలయంలో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్.ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ... చంద్రబాబు అక్రమ అరెస్టు నేపథ్యంలో చనిపోయిన కార్యకర్తల కుటుంబాలను ఆదుకునేందుకు నారా భువనేశ్వరి నేడు నంద్యాలలో పర్యటించనున్నారని పట్టణంలోని 13వ వార్డు, 34వార్డులను సందర్శించి బాధిత కుటుంబాలను ఓదార్చనున్నారని తెలిపారు.

### దోపిడే లక్ష్యంగా వైసీపీ పాలన

గత ఐదేళ్లుగా నియోజకవర్గ ప్రజల్ని గాలికొదిలేసిన వైసీపీ నేతలు... ఎన్నికల సమయంలో ప్రజల్లోకి వచ్చి రాజకీయ లబ్ధి పొందేందుకు ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. అధికారాన్ని అడ్డుపెట్టుకుని దోచుకోవడమే లక్ష్యంగా గత ఐదేళ్లుగా నియోజకవర్గాన్ని వైసీపీ నేతలు దోచుకున్నారని మండిపడ్డారు. నాడు టీడీపీ హయాంలో నియోజకవర్గంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని, రోడ్లు, వాటర్ ట్యాంకుల నిర్మాణంతో పాటు అనేక మౌలిక వసతులు కల్పించడం జరిగిందన్నారు. గడిచిన ఐదేళ్ల వైసీపీ పాలనలో కనీసం ఒక్క తట్టమట్టి కూడా వేయలేదన్నారు. అభివృద్ధిపై వైసీపీ నేతలు తమతో చర్చకు రావాలని సవాల్ చేశారు.

# శ్రీశైలంలో వైసీపీకి మరో భారీ షాక్

*టీడీపీలో చేరిన వైసీపీ కార్యకర్తల కుటుంబాలు*

శ్రీశైలం (చైతన్యరథం): అధికార వైసీపీకి మరో భారీషాక్ తగిలింది. గురువారం బండి ఆత్మకూరు మండలం ఈర్నపాడు గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు సిద్దం శివారెడ్డి, శివశంకర్ రెడ్డి, సి. శ్రీనివాసరెడ్డి, ప్రతాప్ రెడ్డి, రామకృష్ణ రెడ్డి, సోమల వీర నారాయణరెడ్డిల ఆధ్వర్యంలో 120 మంది వైసీపీ కార్యకర్తలు వారి కటుంబాలతో సహా టీడీపీలో చేరారు. వారికి శ్రీశైలం అసెంబ్లీ టీడీపీ అభ్యర్థి బుడ్డా రాజశేఖరరెడ్డి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించడంతో పాటు నియోజకవర్గాన్ని పెద్దఎత్తున అభివృద్ధి చేస్తామన్నారు. నియోజకవర్గంలోని రైతులకు సాగునీరు ఇస్తానని అన్నారు. నియోజకవర్గ వైసీపీ ఎమ్మెల్యేలు అనేక హామీలు ఇచ్చి ఐదేళ్లుగా ప్రజలను మోసం చేశారని అన్నారు. రైతుల కోసం అహర్నిశలు శ్రమించే బుడ్డా రాజన్నను అఖండ మెజారిటీతో గెలిపించుకుంటామని పార్టీలో చేరిన పలువురు తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు,కార్యకర్తలు పాల్గొన్నారు.



# శవ రాజకీయాలను వైసీపీ పేటెంట్ హక్కుగా భావిస్తుంది

**- మండిపడ్డ మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు**

మైలవరం (చైతన్యరథం): ఫించన్ మరణాలకు కారణం ముమ్మాటికీ జగన్మోహన్ రెడ్డే కారణమని మాజీమంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ శవ రాజకీయాలకు సీఎస్ జవహర్ రెడ్డి, సెర్ప్ సీఈవో, ధనుంజయ్ రెడ్డి, శశిభూషణ్లు సహకారం అందించారని మండిపడ్డారు. ఐఏఎస్ చదువులు చదివింది పండుటాకులపై పగబట్టి వారి చావులు చూసేందుకేనా అని ధ్వజమెత్తారు. ప్రజల సొమ్మును జీతంగా తీసుకుంటున్న సజ్జల రాజకీయాలు ఎలా మాట్లాడతారని ప్రశ్నించారు. వైసీపీ శవ రాజకీయాలకు



పేటెంట్ హక్కుగా పొందిందని దుయ్యబట్టారు. ఫించన్ డబ్బును అస్మదీయులైన కాంట్రాక్టర్లకు కట్టబెట్టారని ఆరోపించారు. ఎన్నికల నోటిఫికేషన్ వచ్చినా ఇప్పటికీ ఇంకా వైసీపీ నేతగా మాట్లాడుతున్నారని విమర్శించారు. ఈ ఐదు సంవత్సరాల్లో సలహాదారు పేరుతో కోట్లు తిన్నారని, సజ్జల ప్రభుత్వ సొమ్ము తింటూ వైసీపీ ప్రభుత్వంతో అంటకాగుతున్నాడని విమర్శించారు. సలహాదారుగా పని చేసే సజ్జలకు రాజకీయాలు మాట్లాడే అర్హత లేదన్నారు. వైసీపీ తరఫున మాట్లాడాలంటే సలహాదారు పదవికి రాజీనామా చేసి మాట్లాడాలని డిమాండ్ చేశారు. లక్షల మంది ప్రభుత్వ ఉద్యోగులు ఉన్నా, సీఎస్, సెర్ప్ సీఈవో, ధనుంజయ్ రెడ్డి, శశిభూషణ్లు పింఛన్ పంపిణీ విషయంలో వైసీపీ కోసం పని చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# వృద్ధులను చంపి ఆ నేరం తెలుగుదేశంపై మోపాలని జగన్ కుట్ర

**- టీడీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కోడూరి అఖిల్**

అమరావతి (చైతన్యరథం): రాబోయే ఎన్నికల్లో జగన్ రెడ్డి ఓడిపోతాడని తెలుసుకుని ఫించన్ల వ్యవహారాన్ని రాజకీయంగా వాడుకుంటూ.. వృద్ధులను చంపి ఆ నేరాన్ని తెలుగుదేశం పార్టీపై వేయాలని జగన్ రెడ్డి కుట్రపన్నాడని తెదేపా ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోడూరి అఖిల్ వైసీపీ ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శించారు. పెన్షన్ డబ్బులు లబ్ధిదారుల ఇంటి వద్దకే తీసుకెళ్లి ఇవ్వాలని ఏప్రిల్ 2, 2024 న ప్రభుత్వం విడుదల చేసిన ఆదేశాలకు పూర్తి విరుద్ధంగా పెన్షనర్లు సచివాలయాలకే వచ్చి తీసుకోవాలని తిరిగి ఆదేశాలు జారీ చేయడం వెనుక భారీ కుట్ర దాగివుందన్నారు. ఇంటింటికి పెన్షన్లు తెలుగుదేశం పార్టీవారే ఆపారని లబ్ధిదారులను నమ్మించేందుకు పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖా ఆదేశాలు జారీచేసిందన్నారు. 'పింఛన్ల పంపిణీ పేరుతో జగన్ రెడ్డి మరో కొత్త నాటకానికి తెరలేపి రాజకీయంగా లబ్ధిపొందేందుకు వృద్ధులను ఇబ్బంది పెడుతున్నారు. సచివాలయ సిబ్బంది చేతికి పింఛన్ నిధులు ఇవ్వకుండా వృద్ధులను 9గంటలకే సచివాలయాలకి రావాలని చెప్పడం వారి ప్రాణాలతో చెలగాటమాడటం కాదా? వైసీపీ కార్యకర్తలు వృద్ధులు రావడానికి ఇష్టం లేకపోయినా వారిని మంచంలోనే ఉంచి ఎర్రటెండల్లో వారిని తీసుకురావడం రాజకీయలబ్ధి కోసం కాదా? వైసీపీ వారి మాటలు విని సచివాలయాలకు వచ్చిన వృద్ధులను గంటల తరబడి వేచియుండేలా చేసి వారికి కనీసం నీడ గానీ, కూర్చునే ఏర్పాట్లు గానీ, త్రాగేందుకు నీరు గానీ ఏర్పాటు చేయలేదు. బాబాయిని హత్య చేయించి ఆ సానుభూతితో అధికార పీఠం ఎక్కిన జగన్ రెడ్డికి వృద్ధుల ప్రాణాలంటే లెక్కలేదు. పంచాయతీలకు వచ్చిన 14, 15 వ ఆర్థిక సంఘం నిధులను జగన్ రెడ్డి దిగమింగి పంచాయతీ నిధుల నుంచి



సదుపాయాలు కల్పించాలనడం హాస్యాస్పదం. మే-13 న జగన్ రెడ్డి పాపాలు పండే రోజని.. ఆ రోజుతో ఆ రాష్ట్రానికి పట్టిన పీడ వదిలిపోతుందన్నారు. చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చినట్లు వృద్ధులు బయపడాల్సిన అవసరం లేదని రాబోయే కూటమి ప్రభుత్వంలో రూ.4 వేల ఫించన్ ఇంటి వద్దకే అందిస్తామని భరోసా ఇచ్చారు.

# ముసునూరు 14వ వార్డులో జోరుగా టీడీపీ ఎన్నికల ప్రచారం..!

**- కావ్య కృష్ణరెడ్డికి ఘన స్వాగతం పలికిన వార్డు ప్రజలు..!**



కావలి చైతన్యరథం : కావలి ముసునూరులోనే నివాసం ఉన్న వ్యక్తి పదేళ్లుగా ఎమ్మెల్యేగా ఉన్నప్పటికీ ముసునూరు ప్రాంతం సమస్యల సాగరంలోనే కొట్టుమిట్టాడుతోందని టీడీపీ అభ్యర్థి కావ్యా కృష్ణారెడ్డి విమర్శించారు. బుధవారం ముసునూరు 14వ వార్డులో జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ అలహరి సుధాకర్, అలా శ్రీనాధ్, భాజపా నేతలు మందా కిరణ్, టీడీపీ క్లస్టర్ ఇన్‌ఛార్జ్ జ్యోతి బాబురావు, సీనియర్ నాయకులు శ్రీహరి నాయుడు, ఉప్పు.వెంకటస్వామి, లింగం. మాల్యాద్రి, రావినూతల.వెంకటేశ్వర్లు తదితరులతో కలిసి ప్రచార కార్యక్రమం నిర్వహించారు. స్వచ్ఛందంగా తరలి వచ్చిన ప్రజలు పూల వర్షం నడుమ బాణాసంచాలు, సంగీత వాయిద్యాలతో కావ్యాను స్వాగతించారు. సమస్యలపై స్థానికులను అడిగారు. వారు చెప్పినవి ఆలకించారు. ఈ సందర్భంగా కావ్యా మాట్లాడుతూ తాను ఎమ్మెల్యేగా గెలిచిన వెంటనే ముసునూరు మొత్తంగా ఇంటింటికీ మంచినీటి కుళాయి వేపిస్తానన్నారు. సి.సి రోడ్లు, డ్రైన్లు నిర్మించి స్వచ్ఛకు నిలయం చేస్తానన్నారు. స్థలం ఉన్న అర్హులకు పక్కా ఇళ్ళు, అవసరమైన వారికి స్థలం తోపాటు ఇళ్ళు నిర్మించి ఇస్తామని వివరించారు. తెలుగుదేశం ప్రభుత్వం వస్తే అమలు కానున్న సూపర్ సిక్స్ పథకాలు వివరించారు. 18 ఏళ్ళు నిండిన ప్రతి ఆడబిడ్డకూ నెల నెల 1500 వందలు, 3 ఉచిత వంట గ్యాస్ సిలిండర్లు, ఉచితంగా రాష్ట్రమంతా ఆర్టీసీలో ప్రయాణం వంటి పథకాలు మహిళల కోసం అమలౌతాయన్నారు. నిరుద్యోగులకు 3వేల భృతి, ప్రభుత్వ, ప్రైవేట్ రంగాలలో ఉపాధి అవకాశాలు కల్పిస్తూ యు వగళం ఆమలౌతుందన్నారు. రైతులకు 20 వేల పెట్టుబడి సాయం, విద్యార్థులు ఎంతమంది చదువుతుంటే అందరికి తల్లికి వందనం కింద 15వేలు అందజేయడం జరుగుతుందన్నారు. సైకిల్ గుర్తుకు ఓటేసి తనను ఎమ్మెల్యే గా, వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని ఎంపీ గా గెలిపించాలని పిలుపునిచ్చారు.

# సామాజిక పింఛన్లు రూ.4 వేలు అందజేస్తాం

**- టీడీపీ నేత నూకసాని బాలాజీ**

ఒంగోలు (చైతన్యరథం): వాలంటీర్ వ్యవస్థకు టీడీపీ వ్యతిరేకం కాదని, అధికార పార్టీకి కొమ్ముకాస్తున్న వాలంటీర్లకు టీడీపీ వ్యతిరేకమని జిల్లా టీడీపీ అధ్యక్షులు నూకసాని బాలాజీ వ్యాఖ్యానించారు. సామాజిక పింఛన్లను రూ.3 వేల నుంచి రూ.4 వేలు ఇంటింటికి వెళ్లి అందజేస్తామని తెలిపారు. గురువారం ఒంగోలులోని తన కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ... వాలంటీర్లకు రాబోయే ఎన్డీయే ప్రభుత్వం న్యాయం చేస్తుందన్నారు. వాలంటీర్లను రెచ్చగొట్టి వైసీపీ రాజకీయ లబ్ధి పొందాలనే ప్రయత్నం చేస్తోందన్నారు. ప్రభుత్వ ఉద్యోగులే పింఛన్లు పంపిణీ చేయాలని, పూర్తిస్థాయి



ఉద్యోగులు కాని వాలంటీర్లను కాదని ఎన్నికల సంఘం స్పష్టం చేసిందన్నారు. గ్రామ, వార్డు సచివాలయాల్లో 1.26 లక్షల మంది సిబ్బంది ఉన్నారని, ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే అందుబాటులో ఉన్న సచివాలయ ఉద్యోగులతో ఒక్కరోజుల్లోనే ఇంటింటికి వెళ్లి పింఛన్లు అందించే అవకాశం ఉందన్నారు. కానీ ప్రభుత్వం మాత్రం అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తూ... ఇప్పటి వరకు నిధులు విడుదల చేయలేదన్నారు. వాస్తవానికి ప్రభుత్వ ఖజానాలో నిధులు లేవని, గత నెల మార్చి 15 నుంచి 30వ తేదీల్లో ఎన్నికల కోడ్ ను భేఖాతర్ చేస్తూ సొంత కాంట్రాక్టర్లకు రూ.13 వేల కోట్లు జగన్మోహన్ రెడ్డి దోచిపెట్టారని కాబట్టే నేడు నిధులు లేక పింఛన్ల పంపిణీ ముందుకు సాగడం లేదన్నారు. రాష్ట్రంలో వైసీపీ శవరాజకీయాలకు పెట్టింది పేరు అని సహజమరణాలన్ని కూడా రాజకీయం కోసం వాడుకోవడం దుర్మార్గమన్నారు.

# అల్లా దయతో ప్రజలందరూ సుఖశాంతులతో క్షేమంగా ఉండాలి

**- ఇఫ్తార్ విందులో పాల్గొన్న మాజీ మంత్రి కన్నా**



సత్తెనపల్లి (చైతన్యరథం): అల్లా దయతో ప్రజలందరూ సుఖశాంతులతో క్షేమంగా ఉండాలని ఆ అల్లాను ప్రార్థించినట్లు మాజీమంత్రి కన్నా లక్ష్మీనారాయణ తెలిపారు. గురువారం సత్తెనపల్లి పట్టణంలోని 1వ వార్డుకు చెందిన రంగా కాలనీ ముస్లిం నాయకుల ఆహ్వానం మేరకు ఇఫ్తారు విందులో పాల్గొన్న ఆయన... మొదటిగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. రాష్ట్రానికి మంచి రోజులు రావాలని, దుర్మార్గమైన వైసీపీ పోవాలని అల్లాను కోరుకున్నట్లు తెలిపారు. అనంతరం ఇఫ్తార్ విందును స్వయంగా వడ్డిస్తూ ప్రతిఒక్కరని ఆప్యాయంగా పలకరిస్తూ రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. వచ్చే ఎన్నికల్లో టీడీపీ కూటమి గెలవడం ఖాయమని కన్నా లక్ష్మీనారాయణ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అర్హులందరికీ ఇళ్ల వద్దే పెన్షన్ ఇవ్వాలి

**- పేదల శవాలతో రజకీయం చేయడానికి జగన్ సిగ్గుపడాలి**

**- పెంఛనుదారుల విషయంలో ఉదారంగా ఉండాలని ఎండీవోకు వీరంకి వెంకట గురుమూర్తి వినతి**



పామర్రు (చైతన్యరథం): తోట్లవల్లూరు మండలంలోని ప్రతి పెన్షన్ దారుడికి కూడా తక్షణమే ఇళ్ల వద్ద పెన్షన్ అందించాలని తెలుగుదేశం పార్టీ బీసీ సాధికార సమితి ప్రధాన కార్యదర్శి వీరంకి వెంకట గురుమూర్తి కోరారు. ఈ మేరకు తొట్లవల్లూరు ఎండిఓ ను కలసి వివరించడం జరిగింది.ఇళ్ల వద్దే పెన్షన్లు ఇచ్చేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించినా, కొంత మంది జగన్ రెడ్డి తొత్తులుగా మారి వ్యవహరిస్తున్నారు. ఇళ్ళ వద్ద కాకుండా సచివాలయాలకు రప్పించి వార ఉసురు తీస్తున్నారని మండిపడ్డారు. సచివాయలాలకు డబ్బు చేర్చకుండా వృద్ధుల్ని, దివ్యాంగుల్ని ఎండలో తిప్పి వారి ప్రాణాలు తీశారు. ఇప్పుడు వారి శవాలను పట్టుకుని కూడా వైసీపీ నేతలు రాజకీయం చేయడం సిగ్గుచేటు అన్నారు. లంక గ్రామాల్లోని లబ్ధిదారులకు కూడా ఇళ్ల వద్దకే వెళ్లి పెన్షణ్ అందించాలన్నారు. మరోవైపు డ్వాక్రా మహిళలకు అందించే అభయహస్తం పెన్షన్లకు ఈరోజుకు నిధులు రాకపోవడం దారుణమని అన్నారు. అభయహస్తం పెన్షన్ ఈ నెల ఇంకా ఇవ్వకపోవడంపై ప్రత్యేక దృష్టి పెట్టి ప్రతి మహిళకూ అందేలా చూడాలన్నారు. ఠంచనుగా అందించాల్సిన పెన్షణ్ కూడా తన రాజకీయానికి వాడుకోవడానికి జగన్ రెడ్డి సిగ్గుపడాలని వీరంకి వెంకట గురుమూర్తి హితవు పలికారు. ఈ కార్యక్రమంలో గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గోరిపర్తి గోపయ్య ప్రధాన కార్యదర్శి వల్లూరు రాంబాబు దౌల నక్కలపూడి మురళి గోలి చిన్ని వీరంకి నాగార్జున వీరంకి కృష్ణ గొరిపర్తి వెంకటేశ్వరరావు ఇదుపుగంటి చిన్నారి ఆకునూరు శివ తదితరులు పాల్గొన్నారు.



కర్నూలు నగరంలోని గడ్డా వీధిలో జనసేన పార్టీ నాయకుడు అర్షద్ ఏర్పాటు చేసిన ఇఫ్తార్ కార్యక్రమంలో కర్నూలు అసెంబ్లీ అభ్యర్థి టీ.జి భారత్‌తో కలిసి కర్నూలు పార్లమెంట్ ఎం.పి అభ్యర్థి బస్తిపాటి నాగరాజు పాల్గొన్నారు. ముందుగా ఉపవాస ప్రార్థనలో పాల్గొన్న వారు అనంతరం ఇఫ్తార్ విందు స్వీకరించారు.

# టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే రూ.4 వేలు పెన్షన్

- వెల్లడించిన టీడీపీ నేత కేశినేని శివనాథ్ (చిన్ని)



విజయవాడ (చైతన్యరథం): వచ్చే ఎన్నికల్లో టీడీపీ కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే సామాజిక పింఛన్లు రూ.4,000లకు పెంచుతామని విజయవాడ ఎంపీ అభ్యర్థి కేశినేని శివనాథ్ (చిన్ని) వెల్లడించారు. గురువారం విజయవాడ నగరంలోని 64వ డివిజన్ పరిధిలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో టీడీపీ నేత బొండా ఉమామహేశ్వరరావుతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేశినేని చిన్ని ఇంటింటికి వెళ్లి టీడీపీ మినీ మేనిఫెస్టోలోని సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కేశినేని చిన్ని మాట్లాడుతూ... టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే రూ.3 వేలుగా ఉన్న పింఛన్లను రూ.4 వేలకు పెంచుతామన్నారు. పింఛన్ల పంపిణీ విషయంలో వైసీపీ ప్రభుత్వం విపక్షాలపై బురదచల్లే ప్రయత్నం చేస్తుందన్నారు. వాలంటీర్లను సంక్షేమ పథకాల బాధ్యతల నుంచి ఎన్నికల సంఘం తప్పిస్తే... టీడీపీ వల్లనే పేదలకు పింఛన్ల పంపిణీ కావడం లేదనే విషప్రచారానికి తెరతీసిందన్నారు. వాస్తవానికి ప్రభుత్వ ఖజానాలో నిధులు లేని కారణంగానే సామాజిక పింఛన్ల కార్యక్రమం నిలిచిపోయిందని, ప్రభుత్వానికి పింఛన్ల పంపిణీలో చిత్తశుద్ధి ఉంటే రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సచివాలయ ఉద్యోగులకు ఆ బాధ్యత అప్పగిస్తే ఒక్కరోజులోనే ఇంటింటికి పింఛన్ల పంపిణీ కార్యక్రమం పూర్తి చేయొచ్చునన్నారు. అలాకాకుండా వృద్ధులు, వికలాంగులను ఎండలో సచివాలయాల వద్దకు రప్పించి వారిని ఇబ్బందులకు గురిచేస్తున్నారని అన్నారు. సహజ మరణాలను సైతం పింఛన్ల పంపిణీ ఆలస్యం వల్లే మరణాలు చోటుచేసుకున్నాయంటూ శవరాజకీయాలు చేయడం దుర్మార్గమన్నారు. ప్రభుత్వ దుష్ప్రచారాన్ని ప్రజలంతా గమనిస్తున్నారని, వచ్చే ఎన్నికల్లో వారిని ఈ రాష్ట్రం నుంచి తరిమికొట్టడం ఖాయమన్నారు. రాష్ట్రాభివృద్ధి ఒక్క టీడీపీతోనే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పింఛన్ల జాప్యంతో శవరాజకీయాలకు పాల్పడుతున్న జగన్

- వాలంటీర్ వ్యవస్థకు టీడీపీ వ్యతిరేకం కాదు: గళ్ళా మాధవి



గుంటూరు (చైతన్యరథం): రాష్ట్ర ఖజానాను తన సొంత కాంట్రాక్టర్లకు దోచిపెట్టి... అవ్వాతాతలకు పింఛన్లు ఇవ్వకుండా పండుటాకులను వేధిస్తున్న జగన్మోహన్‌రెడ్డికి వారి ఉసురు ఖచ్చితంగా తగులుతుందని టీడీపీ పశ్చిమ నియోజకవర్గ టీడీపీ కూటమి అభ్యర్థి గళ్ళా మాధవి వ్యాఖ్యానించారు. గురువారం గుంటూరులో ఆమె మీడియాతో మాట్లాడుతూ... పింఛన్లకు నిధులు అట్టిపెట్టకుండా మార్చి 16 -30 మధ్య రూ.13వేల కోట్ల నిధులను తన సొంత కాంట్రాక్టర్లకు దోచిపెట్టడం దుర్మార్గమన్నారు. అవ్వాతాతల్ని ఎండలో తిప్పి అందులో ఎవరైనా చనిపోతే దాన్ని విపక్షాలపై నెట్టి శవరాజకీయం చేసి, ఎన్నికల్లో లబ్ధిపొందాలని జగన్ కుట్ర చేస్తున్నారని అన్నారు. నాడు ఎన్నికల్లో లబ్ధికి బాబాయి వివేకాను చంపించి శవరాజకీయం చేశారని, కోడికత్తి డ్రామాలాడి ఎన్నికల లబ్ధి పొంది రాష్ట్రాన్ని దోచుకున్నారని అన్నారు. నేడు జగన్ ధరల బాదుడు, ప్రభుత్వ నిధుల లూటీ, వివేకా హత్యలో తాడేపల్లి కుట్రల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకు పింఛన్ల పంపిణీపై కుట్రకు తెర తీశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఉన్న 1.30 లక్షల మంది సచివాలయ ఉద్యోగులతో ఒక్కరోజులోనే రాష్ట్ర వ్యాప్తంగా పింఛన్ల పంపిణీ కార్యక్రమం చేపట్టవచ్చునని, కానీ ఖజానాలో నిధులు లేకపోవడంతోనే పింఛన్లు ఇవ్వడం లేదని బహిరంగ సత్యమన్నారు. టీడీపీ వాలంటీర్ వ్యవస్థకు వ్యతిరేకం కాదని, వాలంటీర్లను అడ్డుపెట్టుకొని వైసీపీ ఎన్నికల్లో లబ్ధి పొందాలని చూడటం దుర్మార్గమన్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే రూ.3 వేలుగా ఉన్న పింఛన్లను రూ.4 వేలకు పెంచి ఇస్తామని మాధవి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నాయుడు ఓంకార్, బొబ్బిలి రామారావు, రావిపాటి సాయికృష్ణ, వాసిరెడ్డి ప్రసన్న రాధిక, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

# వాలంటీర్ వ్యవస్థకు టీడీపీ వ్యతిరేకం కాదు

- మాజీ మంత్రి నెట్టెం రఘురామ్



జగ్గయ్యపేట (చైతన్యరథం): వాలంటీర్ వ్యవస్థకు టీడీపీ వ్యతిరేకం కాదని, వైసీపీ నాయకులు మాత్రం పనిగట్టుకుని మరీ టీడీపీపై విష ప్రచారానికి పాల్పడుతున్నారని మాజీమంత్రి నెట్టెం రఘురామ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశంలోనే మొదటిసారిగా సామాజిక పింఛన్ల కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందే తెలుగుదేశమని అన్నారు. అనాడు ఎన్టీఆర్ సామాజిక పింఛన్ రూ.75లు అందజేశారని, దాన్ని చంద్రబాబు రూ.200కు పెంచారని, 2014 అనంతరం మళ్లీ చంద్రబాబే రూ.200 ఉన్న పింఛన్‌ను రూ.2000 చేసిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. ప్రజల వద్దకే పాలన... అనే కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందే టీడీపీ అని, సంక్షేమం, అభివృద్ధిని ప్రజలకు అందించడంలో టీడీపీ ఎప్పుడూ ముందు వరసలోనే ఉంటుందని రఘురామ్ వ్యాఖ్యానించారు. గురువారం జగ్గయ్యపేటలో నిర్వహించిన మీడి యా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... అనా రోగ్యంతో ఉన్నవారు, వికలాంగులకు ఇళ్ల వద్దే పెన్షన్ ఇవ్వాలన్న ఎన్నికల సంఘం, సీఎస్ ఆదేశాలు ఎక్కడా అమలు కాని పరిస్థితి రాష్ట్రంలో ఉందన్నారు. వృద్ధులు మండుటెండల్లో పింఛన్ల కోసం పడిగాపులు కాచేలా చూడాల్సి రావడం బాధాకరమని, ఈ నెపాన్ని విపక్షాలపై నెట్టేసేందుకు అధికారపార్టీ కుట్ర పన్నిందన్నారు. ఇంటి వద్దకే పింఛన్లు అందించేందుకు తగినంత సిబ్బంది ఉన్నప్పటికి ప్రభుత్వం మాత్రం ఆదిశగా చర్యలు తీసుకోకపోవడం దుర్మార్గమన్నారు. సచివాలయాల ఉద్యోగులు, ఆశా వర్కర్లతో ఒక్కరోజులోనే ఇంటి వద్దకు వెళ్లి పింఛన్లు పంపిణీ చేపట్టవచ్చునని... అలాకాకుండా వృద్ధుల్ని సచివాలయాలకు పిలిపించడం మంచాలపై వైసీపీ కార్యకర్తలు తరలించి ఇబ్బందులకు గురిచేస్తున్నారని అన్నారు. పింఛనదారుల్ని కష్టాలకు గురిచేసి ఆ నెపాన్ని టీడీపీపై నెట్టి రాజకీయ లబ్ధి పొందాలని చూస్తున్నారని అన్నారు. సినిమా థియేటర్లు, మద్యం దుకాణాల వద్ద ప్రభుత్వ ఉపాధ్యాయులకు డ్యూటీలు వేసిన ఘనత వైసీపీ ప్రభుత్వానిదన్నారు. వాస్తవానికి ప్రభుత్వ ఖజానాలో నిధులు లేని కారణంగానే పింఛన్ల పంపిణీ ఆలస్యమౌతుందనే విషయాన్ని కప్పిపెట్టుందుకు విపక్షాలపై ఆరోపణ లు చేస్తూ వైసీపీ ప్రభుత్వం రాజకీయ లబ్ధి పొందు తుందన్నారు. వచ్చే ఎన్నికల్లో టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే అర్హులైన ప్రతి ఒక్కరికి రూ.4000 పింఛన్లు అందజేస్తామన్నారు. వచ్చే ఎన్నికల్లో టీడీపీ కూటమిని గెలిపించాలని నెట్టెం రఘురామ్ పిలుపునిచ్చారు.

# వచ్చే ఎన్నికల్లో ప్రతి ఓటు కీలకమే

ప్రత్తిపాటి సమక్షంలో తెలుగుదేశంలో చేరిన 35 కుటుంబాలు



చిలకలూరిపేట (చైతన్యరథం): రాష్ట్ర భవిష్యత్ రీత్యా అత్యంత కీలకంగా మారిన ప్రస్తుత ఎన్నికల్లో ప్రతిఒక్క ఓటును పట్టుదలగా తీసుకుంటేనే గెలుపుతీరాలకు చేరగలమని మాజీమంత్రి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. అబద్ధాలు, అభాండాల వ్యాప్తిలో పీహెచ్‌డీ చేస్తోన్న జగన్, వైసీపీ తప్పుడు ప్రచారాల్ని ఎక్కడికక్కడ ఖండించడం, ప్రజలకు వాస్తవాలు వివరించడం కూడా ఆ క్రమంలో ఎంతో కీలకమని ఆయన సూచించారు. గురువారం స్థానికంగా చిలకలూరిపేట 32వ వార్డు ఎరుకల సామాజికవర్గానికి చెందిన 35 కుటుంబాలు వైసీపీ నుంచి తెలుగుదేశం పార్టీలో చేరాయి. అవ్వారు రమేష్, బిట్రా బ్రహ్మం, దానియేలు ఆధ్వర్యంలో తెలుగుదేశంలో చేరారు. చిలకలూరిపేటలోని ప్రత్తిపాటి నివాసం వద్ద జరిగిన కార్యక్రమంలో వారంతా తెలుగుదేశంలో చేరారు. కూటమి అభ్యర్థి ప్రత్తిపాటి వీరికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఆ సందర్భంగా మాట్లాడిన ప్రత్తిపాటి ప్రస్తుతం రాష్ట్రంలో పింఛన్ల పేరిట జగన్ చేస్తోన్న రాజకీయం అతడి ప్రభుత్వానికే కాక మానవత్వానికే మాయనిమచ్చగా పేర్కొన్నారు. ఎన్నికల రోజునాటికి ఇలాంటి మరెన్నో కుతంత్రాలకు తెరలేపుతారని, ఆ క్రమంలో పింఛన్ల విషయం మొదటిమాత్రమే అన్నారు ప్రత్తిపాటి. అందుకే తెలుగుదేశం, జనసేన, భాజపా శ్రేణులు పూర్తి అప్రమత్తంగా ఉండాలని సూచించారు. నిరంతరం ప్రజల్లో ఉంటూ ఇంటింటికీ వెళ్తూ ప్రతి ఒక్కరికీ వాస్తవాలు వివరిస్తూ ఉండాలన్నారు. వైకాపా సోషల్‌మీడియాలో చేస్తున్న తప్పుడు ప్రచారాలను దీటుగా తిప్పికొట్టాలని తెలిపారు.

# పింఛన్ల పేరుతో వైసీపీ శవరాజకీయాలు

మండిపడ్డ కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి



నెల్లూరు (చైతన్యరథం): సంక్షేమం పేరుతో రాష్ట్రాన్ని లూటీ చేస్తున్న జగన్ ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి వ్యాఖ్యానించారు. గురువారం ఎన్నికల ప్రచారంలో భాగంగా కోటంరెట్టి శ్రీధర్ రెడ్డి నియోజకవర్గంలోని నీలిగిరి సంగంలో ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి టీడీపీ సూపర్ సిక్స్ పథకాల గురించి ప్రజలకు వివరించారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి రాష్ట్రంలో నిత్యావసరాల ధరలతో పాటు విద్యుత్ ఛార్జీలు, ఆర్టీసీఛార్జీలు పెంచి సామాన్య, మధ్యతరగతి ప్రజల్ని పీల్చిపిప్పి చేశారని అన్నారు. ఒక చేత్తో పది రూపాయాలు ఇచ్చి మరో చేత్తో వంద రూపాయాలు లాక్కుంటున్నారని అన్నారు. పింఛన్ల నిధులు మొత్తాన్ని తన సొంత కాంట్రాక్టర్లకు దోచిపెట్టిన జగన్... పండుటాకుల్ని ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. పింఛన్ల పంపిణీ విషయంలో వైసీపీ శవరాజకీయాలకు పాల్పడుతోందని, అవ్వాతాతల్ని ఎండల్లో తిప్పి అందులో ఎవరైనా చనిపోతే దాన్ని విపక్షాలకు అంటకట్టి శవ రాజకీయం చేసి ఎన్నికల్లో లబ్ధిపొందాలని జగన్ కుట్ర చేస్తున్నారని మండిపడ్డారు. ఎవరెన్ని డ్రామాలు ఆడినా చంద్రబాబునాయుడును ముఖ్యమంత్రిని చేసేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే సామాజిక పింఛన్లు రూ.4 వేలకు పెంచుతామన్నారు. వచ్చే ఎన్నికల్లో టీడీపీ కూటమిని గెలిపించాలని కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వాలంటీర్లకు టీడీపీ వ్యతిరేకం కాదు

- రాష్ట్ర మహిళా కమిషన్ మాజీ సభ్యురాలు రాజ్యలక్ష్మి శిరిగినీడి



నర్సాపురం (చైతన్యరథం): వాలంటీర్లకు రాబోయే కూటమి ప్రభుత్వంలో న్యాయం చేస్తామని, వాలంటీర్లకు తెలుగుదేశం పార్టీ వ్యతిరేకం కాదని, రాజకీయాలు చేసే వాలంటీర్లకు మాత్రమే టీడీపీ వ్యతిరేకమని రాష్ట్ర మహిళా కమిషన్ మాజీ సభ్యురాలు, తెలుగు మహిళా నేత డా.రాజ్యలక్ష్మి శిరిగినీడి అన్నారు. వాలంటీర్లను రెచ్చగొట్టి జగన్ రెడ్డి రాజకీయంగా లబ్ధి పొందాలని చూస్తున్నారని.. పేదలు, వృద్ధులు, వికలాంగుల పింఛన్లతో జగన్ రెడ్డి కొత్త డ్రామా ఆడుతున్నారన్నారు. ప్రభుత్వ ఉద్యోగులే లబ్ధిదారులకు ఇంటివద్దకే పింఛన్లు పంపిణీ చేయాలని ఎన్నికల సంఘం ఆదేశించినా జగన్ రెడ్డి ఎందుకు భేఖాతరు చేస్తున్నారని ప్రశ్నించారు. జగన్‌రెడ్డి ఉద్దేశపూర్వకంగానే పింఛన్లు ఆపుతున్నారని నర్సాపురంలో రాజ్యలక్ష్మి విలేఖరులతో మాట్లాడారు. 'గ్రామ, వార్డు సచివాలయాల్లో 1.26 లక్షల మంది ప్రభుత్వ సిబ్బంది ఉన్నారు. గ్రామంలో సగటున 45 మంది పింఛన్‌దారులకు.. ఇంటింటికీ వెళ్లి రోజుకు 20 పింఛన్లు ఇచ్చినా రెండు రోజుల్లో మొత్తం పింఛన్లు పంపిణీ పూర్తిచేయొచ్చు. ఎన్టీ రామారావు రూ.35తో పింఛన్ పథకాన్ని ప్రారంభిస్తే.. 2014లో చంద్రబాబు నాయుడు రూ.200 ఉన్న పింఛన్‌ను వెయ్యికి, 2019 రూ.2వేలకు పెంచారు. జగన్ రెడ్డి ఏడాదికి రూ.250 చొప్పున ఐదేళ్లలో కేవలం రూ.వెయ్యి మాత్రమే పెంచారు. రూ.200 పింఛన్‌ను రూ.2000 లుచేసి, అన్న క్యాంటీన్ల ద్వారా పేదల ఆకలి తీర్చిన చంద్రబాబు నాయుడిపై విమర్శలు చేస్తారా అని ఘాటుగా విమర్శించారు. 'పింఛన్ల పంపిణీ వ్యవహారంలో జగన్ ప్రభుత్వం నీచ రాజకీయాలు చేస్తోంది. జగన్ జీవితమంతా బూటకపు రాజకీయాలు, శవ రాజకీయాలు, ప్రచార ఆర్భాటాలు తప్ప పేదలకు మేలు చేసిన దాఖలాలు లేవు. నేటికి నాలుగు రోజులు గడచినా ప్రభుత్వం పింఛన్ నిధులు పూర్తి స్థాయిలో పంచాయతీ కార్యదర్శుల చేతికి ఎందుకు ఇవ్వలేదు?. జగన్ రెడ్డి నేడు పండుటాకులైన వృద్ధులను పొట్టన పెట్టుకుని.. నేరాన్ని ప్రతిపక్షాలపై నెట్టి మరోసారి గెలవాలని చూస్తున్నారని దుయ్యబట్టారు.